జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం


ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 22 జనవరి 2025 | సంపుటి : 17 | సంచిక : 264 | పేజీలు : 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షిణాయణము , హేమంత ఋతువు , సూర్యోదయం : 06:42 AM , సూర్యాస్తమయం : 06:09 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

మహాకుంభమేళాలో
## రష్యన్ బాబా
7 అడుగుల ఎత్తు, కండలు తిరిగిన దేహం
సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్?!

ఆస్పత్రి నుంచి
## సైఫ్ అలీ ఖాన్ డిశ్చార్జ్
వారంపాటు బెడ్ రెస్ట్



## మహాకుంభ్‌కు మోదీ..
- మహాకుంభ్ మేళాకు ప్రముఖుల సందడి
- ప్రధాన నరేంద్ర మోదీ ఫిబ్రవరి 5న తేదీన మహాకుంభమేళాలో పాల్గొంటారని విశ్వసనీయ వర్గాల సమాచారం.
- కేంద్ర హోం మంత్రి అమిత్‌షా జనవరి 27న
- ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఫిబ్రవరి 1న హాజరుకానున్నారు.

# పెట్టుబడుల వేట

- దావోస్ పర్యటనలో తెలంగాణ ప్రభుత్వం తొలి ఒప్పందం
- యూనిలీవర్ వంటి గ్లోబల్ ఎఫ్ఎంసీజీ దిగ్గజ సంస్థ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం, వ్యాపార అవకాశాలపై సీఎం రేవంత్ బృందం చర్చించారు.
- వినియోగ వస్తువుల తయారీలో ప్రపంచంలోనే పేరొందిన బ్రాండ్‌లలో ఒకటైన యూనిలీవర్ తెలంగాణలో పెట్టుబడులకు సంసిద్ధత
- కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు అంగీకారం
- ఈసారి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రణాళికలు



దావోస్

స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూఇఎఫ్) 2025 వార్షిక సదస్సులో తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల వేట ప్రారంభమైంది. ఈ మేరకు దావోస్‌లో తెలంగాణ ప్రభుత్వం తొలి ఒప్పందం కుదుర్చుకుంది. దావోస్‌లో యూనిలీవర్ సీఈఓ హీన్ షూమేకర్, చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉయిజెన్‌తో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి , ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు , అధికారుల బృందం మంగళవారం సమావేశమయ్యారు. యూనిలీవర్ వంటి గ్లోబల్ FMCG దిగ్గజ సంస్థ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం, వ్యాపార అవకాశాలపై సీఎం రేవంత్ బృందం చర్చించారు. ఈ మేరకు దావోస్ పర్యటనలో తొలి ఒప్పందం చేసుకున్నారు. యూనిలివర్ కంపెనీ గ్లోబల్ సీఈవోతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జరిపిన చర్చలు - మిగతా3లో



- ఇకనైనా పెండింగ్ బిల్లులు చెల్లించండి
- కలిసికట్టుగా పనిచేద్దాం అభివృద్ధి చేసుకుందాం
- కొట్లాడుకునే జమానా పోయింది
- గతంలో నన్ను ఏ కార్యక్రమానికీ పిలవలేదు
- బెజ్జంకి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఫంక్షన్ హాలు ప్రారంభోత్సవంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు

బెజ్జంకి

రాష్ట్రంలో మాజీ సర్పంచులంతా పెండింగ్ బిల్లులు రాక అల్లాడుతున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. దయచేసి రాష్ట్ర ప్రభుత్వం వారి ఆవేదనను అర్ధం చేసుకుని వెంటనే ఆ బిల్లులను చెల్లించి వేలాది మంది సర్పంచులను ఆదుకోవాలని కోరారు. జెండాలను, ఎజెండాలను, బేషజాలను పక్కనపెట్టి అభివృద్దే లక్ష్యంగా పనిచేద్దామని సూచించారు. రాష్ట్రాభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం అన్ని - మిగతా3లో



## టర్కీ అగ్నిప్రమాదం
- 66కు పెరిగిన మృతుల సంఖ్య
- క్షతగాత్రుల సంఖ్య 51కి చేరింది
- ప్రమాదం జరిగినప్పుడు 234 మంది గెస్టులు ఉన్నట్లు అంచనా


## గరియాబంద్‌లో భారీ ఎన్‌కౌంటర్
- 20 మంది మావోయిస్టులు మృతి
- ఎన్‌కౌంటర్‌లో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం
- అటవీ ప్రాంతంలో 60 మందికిపైగా మావోయిస్టులు అక్కడ దాక్కున్నట్లు సమాచారం మేరకు బలగాలు ఆపరేషన్
- డబుల్ ఇంజిన్ సర్కారులో 2026 నాటికి ఛత్తీస్‌గఢ్ నక్సలిజం నుంచి విముక్తి

## వచ్చే కేంద్ర బడ్జెట్ 2025తో యువతకు ఉద్యోగాలు




- కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడి
- ముఖ్యంగా సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ మానుఫ్యాక్చరింగ్ ఎకోసిస్టమ్‌పై ప్రత్యేక ఫోకస్
- ప్రపంచ సెమీకండక్టర్ పరిశ్రమలో భారత్ స్థానాన్ని బలోపేతం చేయడంలో గణనీయమైన పురోగతి సాధించింది
- కేంద్ర ప్రభుత్వం 16 సెమీకండక్టర్ డిజైన్ కంపెనీలకు, ఐదు సెమీకండక్టర్ ప్రాజెక్టులను ఆమోదించింది
- సెమీకండక్టర్స్, డిస్‌ప్లే తయారీకి భారత్‌ని గ్లోబల్ హబ్‌గా మార్చడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం

# కాళేశ్వరం టెన్షన్



- కాళేశ్వరం ప్రాజెక్టులో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్‌రావు, ఈటెల రాజేందర్ చుట్టూ ఉచ్చు బిగుస్తున్నట్లు కనిపిస్తోంది
- రేపో మాపో కమిషన్ వీరికి నోటీసులు ఇవ్వాలని ఆలోచన చేస్తోంది
- వారికి వ్యతిరేకంగా బలమైన సాక్షాధారాలను సిద్ధం చేసింది

హైదరాబాద్

బీఆర్ఎస్ కీలక నేతలకు కష్టాలు రెట్టింపు అయ్యాయి. కాళేశ్వరం ప్రాజెక్టులో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్‌రావు, ఈటెల రాజేందర్ చుట్టూ ఉచ్చు బిగుస్తున్నట్లు కనిపిస్తోంది. రేపో మాపో కమిషన్ వీరికి నోటీసులు ఇవ్వాలని ఆలోచన చేస్తోంది. వారికి వ్యతిరేకంగా బలమైన సాక్షాధారాలను సిద్ధం చేసింది. ఇప్పటివరకే సేకరించిన ఆధారాలతో మాజీలను విచారించే పనిలో నిమగ్నమైనట్లు సమాచారంకేవలం పైసలు కోసం నిబంధనలకు తిలోధకాలు ఇచ్చినట్టు అంచనాకు వచ్చింది. ముఖ్యంగా రూల్స్ బ్రేక్ చేసి మరీ, అప్పట్లో అధికారులు ఆనాటి ప్రభుత్వ పెద్దలకు అన్నివిధాలుగా సహకరించినట్టు గుర్తించింది. ఈ ప్రాజెక్టుపై కాగ్ లేవనెత్తిన అంశాలు, విజిలెన్స్ రిపోర్టు, అఫిడవిట్లు వంటి నివేదికలను జ్యుడీషియల్ కమిషన్ పరిగణనలోకి తీసుకున్నట్లు సమాచారం. ఇప్పటివరకు బ్యారేజీలు, పంప్ హౌస్‌ల నిర్మాణం, సివిల్ వర్క్ వరకు పరిమితమైన అవినీతి,చివరకు విదేశాల నుంచి తెచ్చిన మోటార్ల కొనుగోలులో భారీగా - మిగతా3లో



## ఆ రంగంలో కొత్తగా 5 లక్షల ఉద్యోగాలు
- గుడ్ న్యూస్ చెప్పిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- ఈ మేరకు నైపుణ్యాభివృద్ధి, సామర్థ్యం పెంపుదలపై ఆయా రాష్ట్రాలు దృష్టి సారించాలి
- దేశానికి ఏడాదికి 2 బిలియన్ టన్నుల బొగ్గు అవసరం
- 2040 నాటికి డిమాండ్ గరిష్ట స్థాయికి చేరుకుంటుంది

హైదరాబాద్

విద్యుదుత్పత్తిలో బొగ్గు వినియోగం దాదాపుగా తగ్గినా, పునరుత్పాదక ఇంధన వనరుల వైపు మళ్లడం వల్ల బొగ్గు రంగం రాబోయే కొన్నేళ్లలో ఐదు లక్షల కొత్త ఉద్యోగాలను సృష్టిస్తుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు నైపుణ్యాభివృద్ధి, సామర్థ్యం పెంపుదలపై రాష్ట్రాలు - మిగతా3లో

# మాజీ సర్పంచులు అల్లాడుతున్నారు!

-మొదటిపేజీ తరువాయి

విధాలా సహాయ సహకారాలందిస్తోందన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అన్ని పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు అభివృద్దే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేస్తున్నారని వ్యాఖ్యానించారు. సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో 3 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఫంక్షన్ హాలు, షాపింగ్ కాంప్లెక్స్ భవన ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనేమన్నారంటే:

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పార్టీలకు అతీతంగా అందరూ కలిసే ఉంటాం. అభివృద్దే ప్రధాన ఎజెండాగా పనిచేస్తున్నాం. కొట్లాడుకునే జమానా పోయింది. గతంలో నన్ను ఏ అభివృద్ధి కార్యక్రమానికి పిలవకపోయే వారు. ఈసారి పిలిచారు. వచ్చిన. 3 కోట్లతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్, ఫంక్షన్ హాల్ ను ప్రారంభించు కోవడం సంతోషంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది. తెలంగాణలో 30 లక్షల మంది రైతులకు ఏటా 6 వేల చొప్పున కిసాన్ సమ్మాన్ నిధి కింద రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నం. యూరియా కొరత లేకుండా చేస్తున్నాం. అట్లాగే ఎరువుల మీద ఇప్పటి వరకు దాదాపు 30 వేల కోట్ల రూపాయల సబ్సిడీని తెలంగాణ రైతులకు అందించిన ఘనత మోదీగారిదే. ఒక్కో యూరియా బస్తా మీద 2,236 లు సబ్సిడీ ఇస్తున్నాం. రామగుండంలో యూరియా పరిశ్రమ ఏర్పాటు చేసి ఎరువుల కొరత అనేది లేకుండా, చెప్పులు లైన్లో పెట్టి రోజుల తరబడి ఎదురుచూసే పనిలేకుండా చేసిన ఘనత మోదీ ప్రభుత్వానిదే. యూరియా బస్తాలు మోసే పనిలేకుండా నానో యూరియా ప్యాకేట్లను అందిస్తోంది.

అట్లాగే ఈ వేదిక మీద కోరుతున్నా. రాష్ట్రవ్యాప్తంగా 12వేల 769 మంది తాజా మాజీ సర్పంచులున్నరు. వీళ్లందరికీ



దాదాపు 13 వందల కోట్ల రూపాయలు బిల్లులు రావాలి. గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకుగాను ఒక్కో సర్పంచుకు 5 లక్షల నుండి కోటి రూపాయల వరకు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి. ఇయాళ ఏ గ్రామానికి వెళ్లినా పల్లె ప్రగతి, రైతు వేదిక, వైకుంఠ ధామం, డంపింగ్ యార్డ్, పల్లె ప్రకృతి వనం, హరిత వనం, కమ్యూనిటీ హాల్,.హైమాస్ లైట్స్, అంతర్గత సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీలు వంటి అభివృద్ధి కార్యక్రమాలన్నీ కళ్ల ముందే కన్పిస్తున్నాయి. ఇవన్నీ జరిగాయంటే అది తాజా మాజీ సర్పంచులవల్లే. గ్రామ పంచాయతీల్లో ఆయా అభివృద్ధి పనులన్నింటికీ కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం నిధులను విడుదల చేయడంవల్లే ఈ అభివృద్ధి సాధ్యమైంది. కానీ చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులివ్వకుండా మాజీ సర్పంచులను వేధించడం సరికాదు. వాళ్లను బాధను అర్థం చేసుకుని వెంటనే ఆ నిధులను విడుదల చేయాలని కోరుతున్నా. రాష్ట్ర ప్రభుత్వం కూడా సానుకూలంగా ఉందనే భావిస్తున్నా.

మానకొండూరు స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చాలా తెలివైనోడు నవ్వుతూ గతంలో గన్నేరు వరం బేగంపేట రోడ్డు నిర్మించాలని నా వెంట పడ్డారు. అది శాంక్షన్ కాగానే ఇప్పుడు గన్నేరువరం పై బ్రిడ్జి నిర్మించాలని కోరారు. తప్పకుండా ఆ దిశగా చర్యలు తీసుకుంటాం. అందరదూ ఒక విషయం గుర్తుంచుకోవాలి. ఎక్కువగా కొట్లాడితే, ఆవేశ పడితే ఆరోగ్యం ఖరాబైతది. ఎన్నికలప్పుడే రాజకీయాలు. ఎన్నికల తరువాత అభివృద్దే ఎజెండా. నాకైనా ఓట్లేసింది ప్రజలే. కవ్వంపల్లి సత్యనారాయణకైనా, గెలిచిన బీఆర్ఎస్ నేతలకైనా ఓట్లేసింది ప్రజలే. కాబట్టి అందరం కలిసి ప్రజల కోసమే పనిచేసి వారి సమస్యలను పరిష్కరించాలన్నది నా ఉద్దేశం. మేమైతే ఎలాంటి బేషజాలు లేకుండా పనిచేస్తాం. ఎక్కడైనా సర్వసభ్య సమావేశం పెడితే కొట్టుకునే పరిస్థితి వచ్చింది. అది సరికాదు. మన దగ్గర ఇకపై అలాంటి పరిస్థితి రావొద్దు. కలిసి కట్టుగా పనిచేసి ప్రజల కోసం పనిచేద్దాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో ప్రజా సమస్యలను పరిష్కరిద్దాం. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో తేలికగా రుణాలు పొందే వెసులు బాటు ఉంది. దానిని వినియోగించుకోవాలని రైతులను కోరుతున్నా. అట్లాగే లోన్లు తీసుకున్న వారంతా సకాలంలో చెల్లిస్తే.. మిగిలిన వాళ్లకు కూడా ఈజీగా లోన్లు ఇచ్చే అవకాశముంది. తద్వారా ప్రాథమిక సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని కోరుతున్నా. కార్పొరేట్ స్థాయిలో ఫంక్షన్ హాలు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించిన శరత్ రావును అభినందిస్తున్నా.

గతంలో గన్నేరువరం బెజ్జంకి రోడ్డు విషయంలో ఎవరో రాసి ఇచ్చిన దానిని చూడకుండా అప్పటికప్పుడు చదివిన. ఆ తరువాత ఇక్కడోళ్లే నా దిష్టిబొమ్మలు తగలబెట్టారు. కొందరైతే నా చావును కూడా కోరుకున్నారు. ఈసారి అట్లాకాకుండా అన్ని ఆలోచించే హామీలిస్తా మీరు రాసిచ్చిన దానిపై ఆలోచించి నిర్ణయం తీసుకుంటా.

# తెలంగాణ భవన్ కాదు.. తెలంగాణ జనతా గ్యారేజ్

**హైదరాబాద్ :** తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ కార్మిక విభాగం డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు పాల్గొన్నారు. ఇది తెలంగాణ భవన్ కాదు తెలంగాణ జనతా గ్యారేజ్ అని పేర్కొన్నారు. అధికారం కోల్పోయిన కూడా పోరాటపటిమ పోలేదన్న రీతిలో కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై బీఆర్ఎస్ కార్మిక విభాగం పోరాడుతుంది హమాలీల సమస్యలు ఏంటో తెలుసుకోకుండానే చాలామంది ముఖ్యమంత్రులు ఈ రాష్ట్రంలో పనిచేశారు కెసిఆర్ గారు ముఖ్యమంత్రి అయ్యాక మొదటి 15 రోజుల్లోనే హమాలీలను పిలుచుకొని మాట్లాడి వాళ్ళ సమస్యలను పరిష్కరించారు. కేసీఆర్ ముఖ్యమంత్రి కాకముందు ఎనిమిది రూపాయలు ఉన్న హమాలీ కూలీ ఆయ హయాంలోనే 26 రూపాయలకు చేరింది. కరోనా కాలంలో కెసిఆర్ ప్రెస్ మీట్ కి తెలంగాణ తో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రజలు కూడా టీవీల ముందు ఎదురు చూశారు. ఆయన చెప్పే మాట వినాలి అని చూశారు 35 లక్షల మంది వలస కార్మికులు తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు అన్న కేసీఆర్ గారు, మనసున్న ముఖ్యమంత్రిగా, కార్మిక పక్షపాతిగా కరోనా కాలంలో వలస కార్మికులు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు సహాయం చేసి, భోజనం పెట్టి ప్రత్యేకంగా రైళ్ళను ఏర్పాటు చేసి వాళ్ళందర్నీ స్వస్థలాలకు పంపిన ఏకైక ముఖ్యమంత్రి ఈ దేశంలో కేసీఆర్ ఒక్కరే. అది కేసీఆర్ నాయకత్వం. కార్మికుల పట్ల ఉన్న ఆయనకున్న ప్రేమ వలస కార్మికులు తెలంగాణ వాళ్లు కాదని తెలిసినా, వాళ్ళు ఎవరూ తనకు ఓటు వేయరని తెలిసినా కూడా మనసున్న ముఖ్యమంత్రిగా కార్మిక పక్షపాతిగా కెసిఆర్ గారు వాళ్ల కోసం పనిచేశారు. 2004లో కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా బీడీ కార్మికులకు దేశవ్యాప్తంగా వేలాది ఇండ్లను కార్మిక కేసీఆర్ గారు మంజూరు చేశారు అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 2005వ సంవత్సరంలోనే కార్మిక శాఖ మంత్రిగా నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఒప్పించి అర్జున్ సైన్ గుప్తా అనే ఆర్థికవేత్త ఆధ్వర్యంలో కమిటీ వేసి ప్రొఫెసర్ జయశంకర్ సార్ ని అందులో మెంబర్ గా చేసి ఒక నివేదిక తయారుచేయించారు. సఫాయి అన్నా నీకు సలాం అన్న ముఖ్యమంత్రి భారతదేశంలో కేసీఆర్ తప్ప ఇంకెవరూ లేరు. సఫారీ కార్మికుల సంక్షేమం కోసం కేసీఆర్ గారు ఎన్నో పథకాలను అమలు చేశారు. ఒక్క జిహెచ్ఎంసి లోనే సఫాయి కార్మికులకు మూడుసార్లు జీతం పెంచిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కరే ఆనాటి పాలకులు అంగన్వాడీ టీచర్లను గుర్రాలతో తొక్కిస్తే కేసీఆర్ గారు అదే అంగన్వాడీ టీచర్లకు 4500 ఉన్న జీతాన్ని 13,650 కి పెంచారు. మినీ అంగన్వాడి టీచర్లకు 2200గా ఉన్న జీతాన్ని 7800 చేశారు. 2014లో ఆశా వర్కర్లకు 2500 రూపాయల జీతం ఉంటే దాన్ని 9750 కు పెంచారు. ఆర్పి లకు ఆరువేల రూపాయల జీతం ఇచ్చారు. అయితే ఆరు నెలల నుంచి ఆర్పి లకు జీతాలు దిక్కులేవు.

మున్సిపల్ కార్మికులకు నాలుగు నెలల నుంచి జీతాలు లేవు. అయినా ముఖ్యమంత్రి ఫస్ట్ తారీకు జీతాలు ఇస్తుందని అబద్ధాలు చెబుతున్నాడు. 9000 ఉన్న తమ జీతాన్ని 27 వేలకు పెంచి పెంచింది కేసీఆర్ అని ఒక హోంగార్డు కళ్ళలో నీళ్ళు తెచ్చుకొని చెప్పాడు. కెసిఆర్ గారు ఉంటే పోలీస్ వారితో సమానంగా తమకు పేస్కేలు ఉండేదని ఆ హోంగార్డ్ చెప్పాడు కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల కంటే అత్యధిక పే స్కేల్ తెలంగాణ ఉద్యోగులకు ఇస్తానని ఉద్యమ సమయంలోనే కేసీఆర్ గారు చెప్పారు. చెప్పిన మాట ప్రకారం 73% జీతాలను తెలంగాణ ఉద్యోగులకు పెంచారు. భారతదేశంలోనే ప్రభుత్వ ఉద్యోగులకు అత్యధికంగా జీతాలు ఇచ్చే రాష్ట్రం గా తెలంగాణను కేసీఆర్ గారు నిలిపారు మూడున్నర లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులకు దాదాపు 12 లక్షల మంది ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు పిఆర్సిని వర్తింప చేసిన ఒకే ఒక్క ప్రభుత్వం భారత దేశంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మాత్రమే ఇప్పటివరకు దేశంలో



ఏ ముఖ్యమంత్రి కూడా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పిఆర్సి వర్తింప చేయలేదు. ఒక కేసీఆర్ గారు వచ్చినంకనే అది ఆనవాయితీగా మారింది. రేపు కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ఇవ్వక తప్పదు. గుడి పూజారులకు మస్జిద్ల మౌలానా, ఇమామ్లకు గౌరవ వేతనం ఇచ్చిన ఒకే ఒక్క నాయకుడు భారత దేశంలో కేసీఆర్ కమ్యూనిస్టు ప్రభుత్వాలు కూడా భారతదేశంలో బీడీ కార్మికులకు పెన్షన్ ఇవ్వలేదు. నాలుగున్నర లక్షల మంది బీడీ కార్మికుల కు 2016 రూపాయల పెన్షన్ ఇచ్చి వాళ్ళని ఆదుకున్న నాయకుడు కేసీఆర్ ఒక్కడే భవన నిర్మాణ కార్మికులకు బీమాతో ధీమా ఇచ్చిన నాయకుడు కేసీఆర్ క్యాబ్ ఆటో డ్రైవర్లకు 5 లక్షల ప్రమాద బీమా చ్చిన నాయకుడు కేసీఆర్ కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశాడు అన్న కాంగ్రెస్ నాయకుల తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాల్సిన బాధ్యత కార్మిక విభాగం మీద ఉంది. భూముల విలువ పెరిగితే కుటుంబాలకు ఆర్థిక భరోసా ఉంటుంది. భవిష్యత్తుపై ఒక విశ్వాసం ఏర్పడుతుంది కేసీఆర్ గారు అదే చేశారు కాంగ్రెస్ నాయకులు వచ్చి బక్వాస్ బోగస్ మాటలు మాట్లాడుతున్నారు. 2014లో కాంగ్రెస్ వాళు రాష్ట్రాన్ని అప్పచెప్పినప్పుడు మన రాష్ట్రానికి ఉన్న అప్పు 72 వేల కోట్ల రూపాయలు. రాష్ట్ర తలసరి ఆదాయం ఒక లక్ష 14 వేల రూపాయలు, 369 కోట్ల రెవెన్యూ మిగులు ఉండేది. బీఆర్ఎస్ అధికారం నుంచి దిగిపోయే సమయానికి తెలంగాణ తలసరి ఆదాయం మూడు లక్షల 56 వేల రూపాయలు . 5944 కోట్ల రూపాయల రెవిన్యూ సర్ ప్లస్ రాష్ట్రంగా తెలంగాణను కేసీఆర్ గారు మార్చారు. మూడు లక్షల కోట్ల బడ్జెట్ తో కాంగ్రెస్ వాళ్లకు రాష్ట్రాన్ని అప్పగించాం ఒకప్పుడు ఉద్యోగ విరమణ సమయంలో ఇల్లు కావాలనుకునేవారు కానీ ఇప్పుడు ఉద్యోగం లో చేరే సమయానికే ఇల్లు ఉండాలని కోరుకుంటున్నారు. సమాజంలో వచ్చిన మార్పు ఇది 2014 నుంచి 2023 వరకు పాత బకాయిలు కట్టుకుంట, ఇంటింటికి మంచి నీళ్లు ఇచ్చుకుంటూ, కరెంటు సమస్య పరిష్కరించుకొని, రైతుబంధు, రుణమాఫీ రూపంలో రైతుల ఖాతాల్లో లక్ష కోట్లు వేసుకుంటూ, ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టుకుంట, చెరువులను బాగు చేసుకుంట, ఊర్లను బాగు చేసుకుంట, తెలంగాణ ప్రజలను కడుపులో పెట్టుకొని చూసుకుంటూ కేసీఆర్ గారు చేసిన అప్పు నాలుగు లక్షల 17 వేల కోట్లు అంటే సంవత్సరానికి 40 వేల కోట్ల రూపాయలు. ఇది అప్పు కాదు పెట్టుబడి అప్పుచేసి నల్గొండ జిల్లా దామరచర్లలో 4 వేల మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని కట్టాం. దాన్ని అప్పు అంటారా? పెట్టుబడి అంటారా ? అది భవిష్యత్తు మీద పెట్టిన పెట్టుబడి. కరెంటు లేకపోతే పారిశ్రామిక రంగం ఎలా నడుస్తుంది? కార్మికులకు ఉపాధి ఎలా దొరుకుతుంది ?తెలంగాణ భవిష్యత్తుకు అవసరం ఉన్న ఒక్కొక్క దాన్ని కేసీఆర్ గారు నిర్మించారు. కాళేశ్వరం కావచ్చు , పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కావచ్చు, సీతారామ ప్రాజెక్టు కావచ్చు ,దామెర చర్ల విద్యుత్ కేంద్రం కావచ్చు, యాదాద్రి గుడి కావచ్చు, 33 జిల్లాల్లో 33 మెడికల్ కాలేజీలు కావచ్చు ,2600 రైతు వేదికలు కావచ్చు,

లక్ష కోట్ల రూపాయలు రైతులకు ఖాతాల్లో వేయడం తెలంగాణ ప్రజల భవిష్యత్తు కోసం భావితరాల భవిష్యత్తు కోసం కేసీఆర్ గారు పెట్టుబడి పెట్టిండు 50 ఏళ్లు దేశాన్ని నడిపిన కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఆర్థిక పరిస్థితి గురించి మొత్తం తెలుసని ఆనాడు ఒక టీవీ చర్చిలో భట్టి విక్రమార్క చెప్పారు. సంపద సృష్టించడం మాకు తెలుసని కాంగ్రెస్ నాయకులు గప్పాలు కొట్టారు. వంద రోజుల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తీరుతామని ఆనాడు ఎన్నికల ప్రచారంలో ప్రతి కాంగ్రెస్ నాయకుడు ప్రజలకు హామీ ఇచ్చిండు. 8000 మంది రిటైర్డ్ ఉద్యోగులకు ఇప్పటిదాకా రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాలేదు. పెన్షన్లు రావడం లేదు. కోర్టుకు పోతున్నవారికి రిలీఫ్స్ దొరుకుతుంది. ఐదు డిఏలు ఉంటే ఒకటే ఇచ్చిండు పిఆర్సి దిక్కు చూడలేదు. జీతాలు ఇచ్చుడే ఎక్కువ అని మాట్లాడుతున్నారు. ఆనాడు కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చినప్పుడు బడ్జెట్ ఎంత ? ఆనాడు అప్పు ఎంత ? ఆస్తులు ఎన్ని ?సంవత్సరానికి 40 వేల కోట్ల అప్పుచేసి కెసిఆర్ ఎన్నో పనులను పథకాలను ప్రాజెక్టులను చేసిండు ఒక లక్షా నలభై వేల కోట్ల రూపాయల అప్పును ఒక్క సంవత్సరంలోనే చేసిన రేవంత్ రెడ్డి ఎక్కడైనా ఒక కొత్త ఇటికె అన్న పెట్టాడా? కొత్త పైప్ లైన్ వేశాడా ? కొత్త కాలువ తవ్విండా? రైతుబంధు పెంచిండా? ఒక కార్మికుడికైనా లాభం చేసిండా? ఆడబిడ్డలకు 2500 రూపాయలు ఇచ్చిండా? ఆడబిడ్డల లగ్గానికి తులం బంగారం ఇచ్చిండా? చదువుకున్న పిల్లలకు స్కూటీ ఇచ్చిండా?

ఇవన్నీ చేయకుండానే సంవత్సరంలో 1,40,000 కోట్ల రూపాయల అప్పు రేవంత్ రెడ్డి ఎలా చేసిండో తెలంగాణ ప్రజలు నిలదీయాలి. ఆ పైసలన్ని ఎక్కడికిపోయినయో అడగాలిప్రజలకు ఒక్క మేలు కూడా చేయని రేవంత్ రెడ్డి ఢిల్లీకి మాత్రం మూటల్ని మోసే పనిని నిజాయితీగా చేసిండు. తన పదవి కాపాడుకోవడం కోసం వేల కోట్ల రూపాయలను ఢిల్లీకి తరలించుకుపోయిండుగిగ్ వర్కర్ల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తానని రాహుల్ గాంధీతో హామీ ఇప్పించారు కానీ ఇప్పటిదాకా దాని గురించి అతీ గతీ లేదు. ఆటో డ్రైవర్ల కోసం ఆటో సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల ఎక్కువగా నష్టపోతున్నది కార్మికులే 33 జిల్లాలకు బీఆర్ఎస్ కార్మిక విభాగానికి కొత్త కమిటీలను కొత్త నాయకులను ఎన్నుకోండి రేవంత్ రెడ్డికి చుక్కలు చూపించే నాయకులను ఎన్నుకోండి. కేసులకు భయపడొద్దు కాంగ్రెస్ ఇచ్చిన 40 హామీలను ప్రతిక్షణం గుర్తు చేద్దాం వెంబడిపడి ఈ నాలుగేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వానికి చుక్కలు చూపించే బాధ్యతను కార్మిక విభాగం తీసుకోవాలి పార్టీ నాయకత్వం లీగల్ సేల్ కార్మిక విభాగానికి అండగా ఉంటుంది.

## పెట్టుబడుల వేట

-మొదటిపేజీ తరువాయి

విజయవంతమయ్యాయని తెలంగాణ ప్రతినిధుల బృందం తెలిపారు. వినియోగ వస్తువుల తయారీలో ప్రపంచంలోనే పేరొందిన బ్రాండ్‌లలో ఒకటైన యూనిలీవర్ తెలంగాణలో పెట్టుబడులకు సంసిద్ధత వ్యక్తం చేసిందని చెప్పారు. తెలంగాణలో తయారీ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ప్రపంచ దిగ్గజ సంస్థ యూనిలీవర్ ఒప్పందం కుదుర్చుకుందని అన్నారు. కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు అంగీకరించిందని చెప్పారు. తెలంగాణలో బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు కూడా సంసిద్ధత వ్యక్తం చేసిందని సీఎం రేవంత్ బృందం పేర్కొన్నారు. కాగా.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జనవరి 16 నుంచి 19 వరకు సింగపూర్, 20 నుంచి 22 వరకు దావోస్‌లో పర్యటించనున్నారు. ఆయన వెంట మంత్రి శ్రీధర్‌బాబు ఉంటారు. సింగపూర్‌లో స్కిల్ యూనివర్సిటీతో ఒప్పందాలు చేసుకుంటారు. దాంతోపాటు.. పలు సంస్థలతో పెట్టుబడులపై సంప్రదింపులు జరుపుతారు. దావోస్‌లో జరగనున్న డబ్ల్యూఈఎఫ్ సందర్భంగా ప్రవాస భారతీయులతో భేటీకానున్నారు. గత ఏడాదితో పోలిస్తే.. ఈసారి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రణాళికలను రూపొందించినట్లు తెలుస్తోంది.

## ఆ రంగంలో కొత్తగా 5 లక్షల ఉద్యోగాలు




-మొదటిపేజీ తరువాయి

దృష్టి సారించాలని కోరారు. ఒడిశాలోని కోణార్క్‌లో జరిగిన ఓ జాతీయ సదస్సులో కిషన్ రెడ్డి ప్రసంగించారు. దేశానికి ఏడాదికి 2 బిలియన్ టన్నుల బొగ్గు అవసరమని, 2040 నాటికి డిమాండ్ గరిష్ఠ స్థాయికి చేరుకుంటుందని అన్నారు. థర్మల్ పవర్ డిమాండ్‌లో 72 శాతం ఫలించిందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. 2014తో పోలిస్తే బొగ్గు ఉత్పత్తి 76 శాతం పెరిగి 2024 నాటికి 997 మిలియన్ టన్నులకు చేరుకుందన్నారు. '2030 నాటికి 1.5 బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దేశీయ బొగ్గు ఉత్పత్తి విలువ దాదాపు రూ.1.86 లక్షల కోట్లు. కోల్ రంగం 2 శాతం సహకరిస్తుంది' అని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు. 2030 నాటికి 100 మిలియన్ టన్నుల బొగ్గు గ్యాసిఫికేషన్ సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వం రూ.8,500 కోట్లతో కోల్ గ్యాసిఫికేషన్ ప్రాజెక్టును ప్రారంభించిందని కిషన్ రెడ్డి తెలిపారు. నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ ట్రస్ట్ గనుల అన్వేషణను ప్రోత్సహించడానికి ఇప్పటివరకు 329 ప్రాజెక్టులకు నిధులు సమకూర్చిందని పేర్కొన్న కిషన్ రెడ్డి, ఖనిజాల అన్వేషణను ప్రోత్సహించడానికి , ఇలాంటి ట్రస్టులను ఏర్పాటు చేయడానికి నిధులను ఉపయోగించాలని రాష్ట్రాలను కోరారు. అక్రమ మైనింగ్‌ను నిరోధించేందుకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో అక్రమ మైనింగ్‌ను అరికట్టేందుకు కేంద్రం మైనింగ్ నిఘా వ్యవస్థను ప్రారంభించిందని, దీనిని అరికట్టేందుకు రాష్ట్రాల సహకారం తీసుకోవాలని కిషన్‌రెడ్డి కోరారు. గనుల రవాణా బిడ్డింగ్ ద్వారా 2015లో రూ.55,636 కోట్లు రాగా, 2024లో రాయల్టీ రూపంలో రాష్ట్రాలకు రూ.2.69 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని ఆయన పేర్కొన్నారు. కీలకమైన ఖనిజాల అన్వేషణలో దేశం త్వరలో గ్లోబల్ లీడర్‌గా అవతరించనుందని కిషన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు అలాగే ఖనిజాలను పొందడానికి దేశం ప్రపంచ బిడ్‌లలో పాల్గొంటున్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.

## కాళేశ్వరం టెన్షన్



-మొదటిపేజీ తరువాయి

అవకతవకలు జరిగినట్టు గుర్తించింది కమిషన్. కాళేశ్వరంపై విచారణ చేపట్టిన పీసీ ఘోష్ కమిషన్, ఆసక్తికర విషయాలు బయటకు తీసినట్టు సమాచారం.కాళేశ్వరం కమీషన్ల ప్రాజెక్టుగా మారిపోయినట్టు తెలుస్తోంది. కింది నుంచి పైస్థాయి వరకు ఏజెన్సీలు ముడుపులు ముట్ట జెప్పినట్టు ప్రభుత్వ వర్గాల మాట. ఈ క్రమంలో ప్రాజెక్టు అంచనాలను అమాంతంగాపెంచేశారు. ప్రాథమికంగా కొన్ని అంశాలను జ్యుడీషియల్ కమిషన్ నిర్ధారించినట్టు అంతర్గత సమాచారం. 204 పేజీలతో ప్రాథమిక రిపోర్టు ఘోష్ కమిషన్ రెడీ చేసింది. మార్చిలోగా తుది నివేదికను ప్రభుత్వానికి ఇవ్వనుంది. కాళేశ్వరం కమిషన్ మళ్లీ ఓపెన్ కోర్టు నిర్వహించనుంది. అప్పటి ఫైనాన్స్ స్పెషల్ సీఎస్, ఇతర ఆర్థిక శాఖ అధికారులను మళ్లీ ప్రశ్నించనుంది. ఎందుకంటే గతంలో కాళేశ్వరం ప్రాజెక్టుకు రుణాల సమీకరణ కోసం అనుమతుల జారీలో ఆర్థికశాఖ కీలకపాత్ర పోషించింది. కార్పొరేషన్‌కు లేని ఆదాయాన్ని ఉన్నట్లు చూపించి రుణాలు సేకరించినట్టు తెలుస్తోంది.క్రమంలో అధికారులతోపాటు అప్పటి బీఆర్ఎస్ నేత ప్రకాష్ తోపాటు బ్యారేజీల నిర్మాణ సంస్థల ప్రతినిధులను రెండురోజుల్లో విచారించనుంది. మొత్తానికి కాళేశ్వరం ప్రాజెక్టు బీఆర్ఎస్ పార్టీ కొంప కొల్లేరు చేయడం ఖాయమనే వాదన అప్పుడే నేతల్లో బలంగా వినిపిస్తోంది.

## పసుపు బోర్డు క్రెడిట్ వార్

**నిజామాబాద్ :** సంక్రాంతి కానుకగా.. తెలంగాణకు మోడీ సర్కార్ ఇచ్చిన కానుకగా.. పసుపు బోర్డు అంటూ బీజేపీ చేసిన ప్రచారపు ఆనందం కాసేపైనా నిలవలేదు. తాము లేఖ రాయడం వల్లే ఇదంతా జరిగినట్టుగా కాంగ్రెస్ మంత్రి తుమ్మల కామెంట్ చేయడంతో కాక చెలరేగింది. మంత్రి తుమ్మల కామెంట్‌పై ఎంపీ అరవింద్ బదులిస్తూ.. ఎడ్లబండి వెళ్తున్నప్పుడు తుమ్మల అనే ఈగ వాలి తానే చక్రాలను తిప్పుతున్నట్లు భావిస్తుందని ఎద్దేవా చేశారు. దీంతో తుమ్మల తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సైతం ఇదే అంశంపై స్పందించడంతో.. వ్యవహారం మరో మలుపు తీసుకుంది.కవితతో పాటు కేటీఆర్ సైతం సరిగ్గా ఇలాంటి అభిప్రాయమే వ్యక్తం చేయడంతో.. రఘునందన్ మరో కోణంలో ఈ అంశంపై స్పందించారు. ఏకంగా కవిత ఆరోగ్యంపై అనుచిత వ్యాఖ్యలు చేసి అడ్డంగా బుక్ అయ్యారు. పసుపుబోర్డును తాము స్వాగతిస్తున్నామనీ. అయితే ప్రారంభంపైనే తమకు తీవ్ర అభ్యంతరాలున్నాయన్నది కవిత వాదన. ఇదొక పార్టీ కార్యక్రమంలా నడిచిందని.తాము స్థానిక ప్రజా ప్రతినిధులమనీ.. మాకు ఆహ్వానాలు అందలేదనీ.. 2014 నుంచి 18 వరకూ పసుపుబోర్డు కోసం తాను పార్లమెంటు వేదికగా పోరాటం చేశాననీ.. పాలిటిక్స్ కోసం పసుపు బోర్డు ఏర్పాటు కాక పోతే దిగుమతులు ఆపాలి. రూ. 15 వేల మద్దతు ధర పసుపు రైతులకు ఇవ్వాలి. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వెల్పూరులో ఉన్న 40 ఎకరాల స్పైసెస్ బోర్డు స్థలంలో పసుపు ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని అన్నారు ఎమ్మెల్సీ కవిత.జక్రాన్ పల్లి దగ్గర ఎంపీ ధర్మపురి అరవింద్ ఎయిర్ పోర్టు తీసుకురావాలనీ,కంబోడియా మలేసియా లాంటి దేశాల నుంచి తక్కువ క్వాలిటీ పసుపు దిగుమతులు జరుగుతున్నాయనీ, ఇదే అంశంపై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌ను తాను రెండు సార్లు కలిశాననీ, బోర్డుతో పాటు మద్దతు ధర ఉంటే రైతులకు న్యాయం జరిగిందని గతం నుంచీ తాము ఇదే డిమాండ్ చేశామనీ అంటారు ఎమ్మెల్సీ కవిత.పసుపు బోర్డు వచ్చిన ఆనందంకన్నా.. ఈ నేతల పోరే తమను తీవ్రంగా బాధిస్తోందని వాపోతున్నారు పసుపు రైతులు. ఎవరు చేసినా రాష్ట్రాభివృద్ధికే చేయాలి కానీ.. ఈ పేరు కోసం పోరాటాలేంటి? ఆ సమయంలో అధికారంలో ఉన్నవారు.. తమ తమ రాజకీయ అవసరాల కోసం ఆయా.. పనులు చేయడం కూడా ఒక గొప్పేనా?అంటున్నారు.ఈ మాటలను విన్న సామాన్యులు.

# ఆరోగ్యశ్రీ బంద్!

*రాష్ట్ర వ్యాప్తంగా నిలిచిపోయిన సేవలు
* పెండింగ్ బకాయిలు రూ.1000 కోట్లు చెల్లించాలంటూ...
* నెట్వర్క్ హాస్పిటల్ పట్టు!
* గత ప్రభుత్వం పై నెపాన్ని నెట్టివేసిన మంత్రి దామోదర
* పట్టింపు లేదన్న మాజీ మంత్రి హరీష్ రావు
* పాలన గాలికి వదిలేసి సింగపూర్ లో రేవంత్ బోటు షికారులు
* నెట్టింట విమర్శల వెలువ



**ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 21 రిపోర్టర్ ఎలిగేటి వంశీకృష్ణ** ప్రజా పాలనలో రాజు ఆరోగ్యశ్రీని రూ.10 లక్షలకు పెంచామని గొప్పగా చెప్పుకుంటున్న రేవంత్ సర్కార్...ఆచరణలో మాత్రం త్రీవ నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోంది .కాంగ్రెస్ ఆర్ గ్యారంటీలలో ఒక్కటైన ఆరోగ్యశ్రీని అట్టకెక్కించింది. బకాయిలు చెల్లించడంలో ప్రభుత్వ అలసత్వాన్ని నిరసిస్తూ తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్వర్క్ హాస్పిటల్ అసోసియేషన్ తమ సేవలను నిలిపివేస్తున్నట్టు ప్రకటించింది. ఆరోగ్యశ్రీ తో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు అందించే ఎంప్లాయ్ హెల్త్ స్కీం, జర్నలిస్టులకు సంబంధించిన జర్నలిస్టు హెల్త్ స్కీం కూడా అమలుకు నోచుకో వడం లేదు. రేవంత్ సర్కార్ తక్షణం తమ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం నుంచి సేవలను నెట్వర్క్ హాస్పిటల్స్ బంద్ పెట్టాయి. రాష్ట్రంలో ఆరోగ్య సేవలు నిలిచిపోయాయి, గత కొంతకాలంగా పెండింగ్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేయలేకపోవడంతో ఆగ్రహించిన ప్రైవేటు ఆసుపత్రుల యజమాన్యాలు నిరసనకు దిగాయి. సంవత్సర కాలంగా పెండింగ్లో ఉన్న ఆరోగ్యశ్రీ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ రేవంత్ తెలుపుతూ, మొదట జనవరి 10 నుంచి ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేస్తామని ప్రకటించినా... ప్రభుత్వానికి కాస్త సమయం ఇచ్చి తాజాగా సేవలను నిలుపుదల చేశారు. సుమారు రూ. 1000 కోట్ల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా పలు ఆసుపత్రుల వద్ద సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి.

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ అర్బన్ జనవరి 21 ( ప్రజాజ్యోతి ) :** పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలాని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షలపై సమీక్ష సంబంధిత శాఖల అధికారులతో సమావేశం ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించేలా సన్నద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలలో మొత్తం 9127 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నిర్మల్ జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలువడం జరిగిందని, ఈ సంవత్సరం కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు మధ్యంతర సన్నద్ధ పరీక్షలు నిర్వహిస్తూ బోర్డు పరీక్షలకు సిద్ధం చేయాలని సూచించారు. గణితం, ఇంగ్లీష్, సైన్స్, ఫిజిక్స్ సబ్జెక్ట్ లలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించాలని, ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ నిరంతరం ప్రత్యేక తరగతులను నిర్వహించాలని ఆదేశించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయాలని పరీక్షలకు సన్నద్ధ%శీ% చేయాలనీ సూచించారు. ప్రతి పాఠశాలలో ఈ నెల చివరి నాటికీ 10వ తరగతి సిలబస్ ను పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులను మానసికంగా దృఢంగా చేసి పరీక్షలపై భయాన్ని తొలగించాలని, పాఠాలను సులభంగా గుర్తుంచుకునే విధంగా మెలుకువలు నేర్పించాలన్నారు. సబ్జెక్టుల వారిగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులచే వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పరీక్షలు సమీపిస్తున్నందున ప్రతి విద్యార్థి తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు అధికారులు, ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు. పరీక్షల నిర్వహణ, ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు శాతానికి సంబంధించిన వివరాల నివేదికలను ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. అనంతరం పాఠశాలల వారిగా పదవ తరగతి విద్యార్థుల సంఖ్య, ఇప్పటివరకు పూర్తి చేసిన సిలబస్, ప్రత్యేక తరగతుల నిర్వహణ, పరీక్షలకు సన్నద్ధమవ ుతున్న వివరాలను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఈఓ పి. రామారావు, సంక్షేమ శాఖల అధికారులు రాజేశ్వర్ గౌడ్, అంబాజీ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ లు పద్మ, సలోమి కరుణ, ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులు, కేజీబీవి ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందిస్తాం.

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**నిర్మల్ అర్బన్ జనవరి 21 ( ప్రజాజ్యోతి ) :** సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు. మంగళవారం నిర్మల్ పట్టణంలోని నాయిడివాడ, నిర్మల్ గ్రామీణ మండలం న్యూ పోచంపాడ్ గ్రామంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన వార్డు, గ్రామ సభలలో కలెక్టర్ పాల్గొని ప్రజలకు, అధికారులకు పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళు,, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. ముఖ్యంగా సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా నిర్ధారించామని అన్నారు. పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని తెలిపారు. అదేవిధంగా సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఎలాంటి సాగు భూమి లేకుండా, కనీసం 20 రోజులు ఉపాధి హామీ పథకంలో పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని తెలిపారు. ఈ మేరకు వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారితో పాటు, అర్హత కలిగి లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుండి కూడా అర్జీలు స్వీకరించారు. వాటిని సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామ సభలలో దరఖాస్తులు అందజేయవచ్చని, వీలుపడని వారు ఈ నెల 26 తరువాత ఎప్పుడైనా మండల కార్యాలయాలలోని ప్రజా పాలన సేవా కేంద్రాలకు వెళ్లి సంబంధిత పత్రాలను జాతచేస్తూ దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమాలలో ఆర్డీవో రత్నా కళ్యాణి, డిఎస్ఓ కిరణ్ కుమార్, తహసిల్దార్లు రాజు, సంతోష్, ప్రజలు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సాధించాలనే సంకల్పం ఉంటే.. అన్ని సాధ్యమే



-విద్య వల్ల విజ్ఞానం పెంపొందుతుంది
-చదువు వల్ల సమాజానికి సంస్కారవంతమైన ఉత్తమ పౌరులుగా
-సంకల్పం ముందు సవాళ్లు సమస్యలు సాగిలపడతాయి
-విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించాలి
-బాగా చదివితే బంగారు భవిష్యత్తుకు బాటలు
-తెలివికి మార్కులు కొలమానం కావు
-వరాహి హెల్పింగ్ హ్యాండ్ సేవలు బేష్
-అలుపెరుగని పోరాటంతో గెలుపు ముంగిట
-ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

**బోథ్, జనవరి 21 (ప్రజా జ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం వారాహి హెల్పింగ్ హాండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల,కళాశాలల విద్యార్థులకు పరీక్షలు డ్రగ్స్ సైబర్ క్రైమ్ మానసిక ఒత్తిడి ల పైన పలువురు విద్యావేత్తలు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఅదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ ముందుగా తన అనుభవాలను విద్యార్థులతో పంచుకుంటు దృడ సంకల్పం, ఆత్మవిశ్వాసం శ్రమించే తత్వంతో విజయాలను సాధించవచ్చు అని తన జీవితాన్ని ఉదాహరణగా తెలియజేశారు. అలాగే విద్య వల్ల విజ్ఞానం పెంపొందుతుందని, విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించాలని చెప్పారు. తెలివికి మార్కులు కోలమానం కావని, సంకల్పం ముందు సవాళ్లు సమస్యలు సాగిలాపడతాయని తెలిపారు. ముఖ్యంగా సంస్కారవంతమైన చదువు వల్ల ఉత్తమ పౌరులుగా సమాజంలో గుర్తింపబడతారని ప్రతిష్ట శిఖరం వలే పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డి.ఎస్.పి హబీబుల్లా,సర్కిల్ ఇన్స్పెక్టర్ ,విమెన్ పోలీస్ స్టేషన్ శ్రీనివాస్ యాదవ్ మోటివేషన్ స్పీకర్వేణు , రంగినేని పవన్, రిమ్స్ సైకియాట్రిస్ట్ డాక్టర్ ఓం ప్రకాష్, పోటీ పరీక్షల నిపుణులు పురుషోత్తం రెడ్డి, రమణ గౌడ్, వారాహి హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ సభ్యులు శిరీష్ , బండి ప్రవీణ్ , మహేష్, నిఖిల్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన పోలీస్, భరోసా సిబ్బంది.



**నిర్మల్ అర్బన్ జనవరి 21 ( ప్రజాజ్యోతి ) :** మంగళవారం నిర్మల్ బస్టాండ్ లో మతి స్థిమితంలేని ఓ స్త్రీ ఒంటిపై దుస్తులు కూడా లేకుండా తిరుగుతూ ఉన్నారని సమాచారం అందిన వెంటనే అదే పరిసర ప్రాంతాల్లో బాధ్యతలు నిర్వహిస్తున్న జిల్లా భరోసా ఇన్చార్జి మహిళా ఎస్సై సుమంజలి కి సమాచారం ఇవ్వగా వెంటనే భరోసా, షి టీం సిబ్బంది స్పందించి ఆ మహిళని బస్టాండు వద్ద నుండి వెతకగా చైన్ గేట్ వద్ద కలిసి ఆమెకి బట్టలు కొనిచ్చి మానవత్వం చాటుకున్నారు. ఆ తరువాత సఖి సెంటర్ వారికి అప్పగించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ఐపిఎస్ భరోసా టీం ఇన్చార్జి ఎస్ఐ సుమాంజలి, షి టీం రాధిక, రజిత, భరోసా ఏఎన్ఎం స్వప్న, కౌన్సిలర్ జ్యోతి లను అభినందించారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి




**కడెం,జనవరి 21 (ప్రజా జ్యోతి):** ఇటీవల జరిగిన ఓ రోడ్డు ప్ర మాదంలో గాయపడిన వ్యక్తి మృతి చెందినట్లు కడెం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకా రం కడెం మండలంలోని పాండ వపూర్ గ్రామానికి చెందిన మల్లపెల్లి భూమన్న, అనే వ్యక్తి గత 19న ఎక్సల్ వాహనంపై ఉట్నూర్ సాలేవడకు వెళ్తుం డగా మార్గం మధ్యలోని ఉడుం పూర్ వద్దనున్న స్పీడ్ బ్రేక ర్ వద్ద వాహనం అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో తీవ్ర గాయాలైన భూమన్నను, కు టుంబీకులు నిర్మల్ ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందిస్తుం డగా చికిత్స పొందుతూ భూ మన్న మంగళవారం మృతి చెందినట్లు ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు. మృతుని తల్లి రాజవ్వ ఇచ్చిన పిర్యాదు మే రకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# పథకాల జాభితాలో పేర్లు రాని వారు మళ్లీ దరఖాస్తు చేసుకో వచ్చు



**కడెం,జనవరి 21 (ప్రజా జ్యోతి):** ఇందిరమ్మ ఇళ్లు,నూతన రేష న్ కార్డులు, రైతు భరోసా, ఆ త్మీయ భరోసా ప్రభుత్వ పథ కాల ఎంపిక గ్రామసభల ద్వా రానే జరుగుతుందని, డిఆర్డిఓ పిడి విజయలక్ష్మి తెలిపారు. మంగళవారం కడెం మండలం లోని పాండవపూర్ గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల ఆ ర్హుల ఎంపిక గ్రామసభ కార్య క్రమానికి పిడి విజయ లక్ష్మి, హాజరై మాట్లాడారు. గ్రామాల్లో నూతన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రజల వద్దే గ్రామసభల ద్వారే జరుగుతుందన్నారు. ప్రజలు సమన్వయం పాటించి అర్హులుగా ఉండి పథకాలలో పేర్లు రానివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని దాన్ని కూడా ప రిశీలనలోకి తీసుకుంటామ న్నారు. ఈ కార్యక్రమంలో కడెం తహసిల్దార్ సుజాత రెడ్డి, ఎం పీడీవో అరుణ, ఏవో దినేష్, ఏ పిఓ జయదేవ్ మండల పలు శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శ



**నార్నూర్ జనవరి 21(ప్రజా జ్యోతి ):** రెవెన్యూ ఇన్స్పెక్టర్ జాదవ్ ప్రభావతి కుమారుడు ఇటీవల ఆకస్మికంగా మృతి చెందదంతో విషయం తెలుసుకున్న ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ ,పార్లమెంట్ నాయకు రాలు ఆత్రం సుగుణక్క మరియు సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించి ప్రాఘాడ సానుభూతిని తెలియజేశారు. మనోధైర్యంతో ఉండలని అన్నారు. వారి వెంట జేఏసీ మాజీ చైర్మన్ ఉత్తం రాథోడ్, తెలంగాణ చైర్మన్ రాథోడ్ శేసేరావ్, జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్,వైస్ చైర్మన్ మారుతీ,పంచాయతీ రాజ్ %ణజు% ధర్మేందర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేవురావ్ లోఖండే, మాజీ ఎంపీటీసీ పరమేశ్వర్, డైరెక్టర్ కాంతారావు, జాదవ్ శ్రీనివాస్,జాకూరుల్ల ఖాన్, గోవింద్, రాథోడ్ దాత్తరాం, సోషల్ మీడియా కన్వీనర్ రాథోడ్ కార్తీక్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు నసీర్, యువ నాయకుడు మహమ్మద్, ముబషీర్, జకీర్ తదితరులు ఉన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

## జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**అడ్డాకుల, జనవరి 21 (ప్రజా జ్యోతి)**అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళవారం దేవరకద్ర మండలం లక్ష్మీపల్లి, మూసా పేట మండలం చక్రాపూర్ గ్రామసభలలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. ముఖ్యంగా సాగుకు యోగ్యమైన భూములను, సాగు యోగ్యం కాని భూములను గుర్తించినట్లు తెలిపారు. సాగు యోగ్యమైన భూమి ఉన్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున రెండు విడతలుగా విడతకు 6 వేల రూపాయలు చొప్పున పెట్టుబడి సాయాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఇళ్లు, కాలనీలుగా మారిన అన్ని రకాల భూములు, నాలా,లే అవుట్ లు, రొడ్లుగా మారిన భూములు, పరిశ్రమలకు, గోదాం లకు,మైనింగ్ కు వినియోగిస్తున్న భూములు, ప్రభుత్వం సేకరించిన భూములు, రాళ్లు, రప్పలు, గుట్టలతో నుండి సాగుకు అనువుగా లేని భూములను సాగు యోగ్యం కాని భూములుగా గుర్తించినట్లు తెలిపారు. ఈ జాబితాను లక్ష్మీపల్లి గ్రామ సభలో చదివి వినిపించారు. ఇటువంటి జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలుపాలని, అభ్యంతరాలు పరిశీలించడం జరుగుతుందని చెప్పారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు జాబితాలో లేని వారు ఆందోళన చెందవద్దని, గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తులు పరిశీలించి ప్రభుత్వం ఆదేశాల మేరకు అర్హులు అందరికీ పథకాలు వర్తింప చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో సాలీనా 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. మూసా పేట మండలం చక్రాపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని వ్యవసాయ కూలీల జాబితా చదివి వినిపించారు. గ్రామస్తులు కొందరు ఇండ్లు ఉన్న వారి పేర్లు వచ్చాయని తెలుపగా గ్రామ సభలో అభ్యంతరాలు స్వీకరించి పరిశీలించడం జరుగుతుందని అన్నారు. ఎలాంటి సాగు భూమి లేకుండా, 2023, 24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. జాబ్ కార్డ్ లేని ఉపాధి కూలీలు జాబ్ కార్డ్ కు దరఖాస్తు చేసుకుంటే జాబ్ కార్డ్ అంద చేయనున్నట్లు తెలిపారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని తెలిపారు. రేషన్ కార్డు జారీకి ప్రజా పాలనలో చేసుకున్న దరఖాస్తులు, ఆర్థిక, సామాజిక సర్వే ప్రకారం రూపొందించిన జాబితా, మీ సేవలో రేషన్ కార్డులో కుటుంబ సభ్యులు పేర్లు చేరికకు వచ్చిన దరఖాస్తులతో జాబితా రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర తహసిల్దార్ కృష్ణయ్య, మూసా పేట తహసిల్దార్ రాజు, స్థానిక అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చెందాలి

## జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



**గద్వాల జనవరి 21(ప్రజా జ్యోతి ప్రతినిధి):**సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ స్పష్టం చేశారు .ధరూర్ మండల కేంద్రంలోని మన్నాపురం గ్రామంలో,ధరూర్ మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలలో జిల్లా కలెక్టర్ స్థానిక శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఈనెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్లు,ఆహార భద్రత(రేషన్)కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు.ఈ పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించడం జరిగిందని,పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని తెలిపారు.అదే విధంగా సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో సాలీనా 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు.ఇందుకు ఉపాధి హామీ పథకం క్రింద కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు.కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి,ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించడం జరుగుతుందన్నారు.ఈ మేరకు వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించడం జరిగినది.ఆయా పథకాల కింద ఇప్పటి వరకు దరఖాస్తులు చేసుకోని వారితో పాటు,అర్హత కలిగిన లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుండి కూడా అర్జీలు స్వీకరించడం జరుగుతుందన్నారు.రేషన్ కార్డుల జారీ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.వాటిని సమగ్రంగా పరిశీలించి,అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు.ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు,అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు.గ్రామ సభలలో దరఖాస్తులు అందజేయవచ్చని,వీలుపడని వారు ఈ నెల 26 తరువాత ఎప్పుడైనా మండల కార్యాలయాలలోని ప్రజా పాలన సేవా కేంద్రాలకు వెళ్లి సంబంధిత పత్రాలను జాతచేస్తూ దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు.వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి,అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని కలెక్టర్ సంతోష్ ప్రజలకు భరోసా కల్పించారు.గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు,రెండు లక్షల రూపాయల రుణమాఫీతో పాటు రూ.500 లకే గ్యాస్ సిలిండర్ ను అందించడం జరుగుతుందని తెలిపారు.మరో నాలుగు పథకాలైన రేషన్ కార్డులు,రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేయడం కోసం గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అన్ని సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో కృషి చేయడం జరుగుతుందని,ఈ సందర్భంగా జిల్లా అధికారులు మీ గ్రామానికి రావడం జరిగింది.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గ్రామ సభ ఆమోదంతో లబ్ధిదారుల ఎంపిక చేయడం జరుగుతుందని ఇంకా దరఖాస్తు చేసుకొని వారు గ్రామ సభలో ఈరోజు సాయంత్రం వరకు దరఖాస్తు చేసుకుంటే పది రోజులలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులకు లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు.గ్రామ సభలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు,జిల్లా ప్రత్యేక అధికారిని షకీలా భాను,ఎంపీడీవో మంజుల,తహసిల్దార్ వెంకట్రావు,వ్యవసాయ శాఖ అధికారులు,మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు,స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలు నిరంతర ప్రక్రియ







- ఆందోళన వద్దు.. అర్హులందరికీ పథకాలు వర్తిస్తాయి.

-జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే.

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి21:**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 26 నుంచి అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అర్హులందరికీ వర్తిస్తాయని, ఎవరూ ఆందోళన చెందవద్దని, ఇదో నిరంతర ప్రక్రియ అని నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం పర్ణికా రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం నారాయణ పేట జిల్లా కేంద్రంలోని ఏడో వార్డు అశోక్ నగర్ లో ప్రజా ప్రభుత్వ ప్రజాపాలన వార్డు సభను కలెక్టర్, ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మందుగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం కొత్తగా అమలు చేసే నాలుగు పథకాల కోసం తహసిల్దార్, ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయ్యాలలో పేపర్, డెస్క్ వర్క్ పూర్తి చేసి వార్డు, గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2024 సంవత్సరంలో నిర్వహించిన వార్డు / గ్రామ సభలలో ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం ప్రజలు దరఖాస్తు చేసుకున్నారని, ఆయా దరఖాస్తులను క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించడం జరిగిందని ఈ 26 నుంచి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్తగా నాలుగు పథకాలను ప్రారంభిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కొత్త పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని, దరఖాస్తు చేయని వారు మున్సిపల్ వార్డులు/ గ్రామాలలో నాలుగు రోజులపాటు నిర్వహించే వార్డు/ గ్రామ సభలలో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నాలుగు రోజుల తర్వాత కూడా తహసిల్దార్, మున్సిపల్ కార్యాలయాల్లోని ప్రజా పాలన కేంద్రాలలో ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. అర్హత ప్రకారం రేషన్ కార్డులు వస్తాయని, అలాగే సొంత స్థలాలు ఉన్న వారితోపాటు, స్థలాలు లేని వారినీ సర్వే చేసి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా ఫోటోలు తీసుకోవడం జరిగిందని,పరిశీలన కూడా చేశారని, వన్ బై వన్ సెలక్షన్ చేస్తారని ఆమె తెలిపారు. ఇక ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు వర్తిస్తుందని, భూమి లేని నిరుపేదలకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సాయాన్ని భూభారతి రికార్డుల ప్రకారం ఇస్తారన్నారు. సభలలో అభ్యంతరాలు కూడా ఇవ్వవచ్చన్నారు. పాత దరఖాస్తులను కూడా ఎమ్మెల్యే కు అందజేయవచ్చని, ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. జిల్లా కేంద్రంలోని ఏడవ వార్డు నుంచి సభను ప్రారంభించడం, ఈ సభలో ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. వార్డు పరిధిలో పార్కు ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్ కమిషనర్ సునీత ను కలెక్టర్ ఆదేశించారు. అయితే వార్డు కౌన్సిలర్ సలీం కోరినట్టు పార్కులో మహిళలకు సందర్శన వేళలను ప్రత్యేకంగా కేటాయించాలని కలెక్టర్ సూచించారు. సభలో ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి మాట్లాడుతూ.. ఏడో వార్డు అంటే తనకు ప్రేమ ఎక్కువ అని, ఈ వార్డు ప్రజలు కూడా తన పట్ల అంతే ప్రేమ చూపారన్నారు. జాబితాలో పేరు లేకపోయినా కౌంటర్లు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని, ఇదో నిరంతర ప్రక్రియ అన్నారామె. ఐదేళ్లలో అందరికీ న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు వస్తాయన్నారు. కొన్నేళ్ళ నుంచి కుటుంబాల సంఖ్య పెరిగినా.. కొత్త కార్డులు గత ప్రభుత్వాలు ఇవ్వలేదని, అలాంటి వారందరూ ఇప్పుడు దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె సూచించారు.వార్డు సభలంటే సాధారణంగా పట్టణ ప్రాంతాలలో ఎక్కువ జనం రారని, కానీ ఏడో వార్డు ప్రజలు సభకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేసినందుకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. వార్డులో లబ్ధిదారులు చాలా మంది ఉన్నారనీ,ఎక్కువగా రేషన్ కార్డులు, ఇళ్ల కోసమే దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. చివరగా వార్డ్ కౌన్సిలర్ సలీం కాలనీలో గల ఎల్.ఐ.జీ క్వార్టర్లలో ఎన్నో ఏళ్లుగా ఉన్నవాళ్లకు పట్టాలు ఇవ్వాలని, వార్డులో సొంత అంగన్వాడి భవనాన్ని నిర్మించాలని కలెక్టర్, ఎమ్మెల్యే ను కోరారు. అంతకు ముందు ఆ వార్డు కమ్యూనిటీ హాల్ కు అవసమైన ఫర్నిచర్ కోసం ఎమ్మెల్యే తన సొంత నిధులను కేటాయించగా ఆ నిధులతో కొనుగోలు చేసిన ఫర్నిచర్ ను, కమ్యూనిటీ హాల్ ను కౌన్సిలర్ సలీమ్ తో కలిసి వారు పరిశీలించారు. అందరికీ పథకాలు అందుతాయి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి అన్నారు. పట్టణంలోని ఐదో వార్డు కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన వార్డు సభకు హాజరై మాట్లాడారు.వార్డులో ఇండ్లు ,రేషన్ కార్డుల దరఖాస్తులే ఎక్కువ ఉన్నాయని,ఎవరికైనా తమ గ్రామాలలో భూములు ఉంటే రైతు భరోసా కూడా వర్తిస్తుందని చెప్పారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అర్హులందరికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. అయితే జరిగిన వాటికంటే, జరగని వాటి గురించి ఎక్కువగా చెప్తారని,రాష్ట్ర ప్రభుత్వం ఇంతకుముందు అమలు చేసిన ఉచిత కరెంట్, సబ్సిడీ గ్యాస్ పథకాలు అందరికీ వర్తించాయని, కానీ కొంతమందికి అందలేదని,వారు దరఖాస్తు చేసుకునే సమయంలో చేసిన చిన్న చిన్న పొరపాట్ల వల్ల ఆ పథకాలు అందకపోయి ఉండవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. ఎప్పుడో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయంలో జారీ చేసిన రేషన్ కార్డులే తప్పా, మళ్లీ ఏ ప్రభుత్వాలు ఇవ్వలేదని, ప్రస్తుతం తమ కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త కార్డులు ఇస్తుందన్నారు.ఇది ఎప్పటికీ ఉంటుందని, కొత్త రేషన్ కార్డులతో పాటు, పాత కార్డులలో మిగిలిపోయిన కుటుంబ సభ్యుల పేర్లను కూడా నమోదు చేసుకునే అవకాశం ఉందని ఆమె తెలిపారు.ప్రారంభంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తనది ఇదే వార్డు అని, మొన్నటి వరకు తాను పరీక్షలు రాశానని, మళ్ళీ వచ్చే నెల 4 న కూడా మరో పరీక్ష ఉందని,ఆ పరీక్ష రాసిన తర్వాత ఇక్కడే ఉంటానని వార్డు వాసులకు హామీ ఇచ్చారు.తాను పరీక్షలలో పాస్ కావాలని మీరంతా దేవుణ్ణి మొక్కాలని, లేదంటే తాను పరీక్షలు రాయాల్సి వస్తుందని ఎమ్మెల్యే చెప్పడంతో సభలో నవ్వులు విరిశాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె అనసూయ చంద్రకాంత్, మార్కెట్ చైర్మన్ సదాశివరెడ్డి, మున్సిపల్ కమిషనర్ సునీత, ఆయా వార్డుల ఆఫీసర్లు,ఇతర ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి లబ్ధిదారులను ఎంపిక చేయడానికి గ్రామ సభలు..

## వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి.

**వనపర్తి ప్రతినిధిః జనవరి 21 (ప్రజా జ్యోతి ):** జనవరి 26 నుండి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు సంక్షేమ పథకాలు పారదర్శకంగా అర్హులైన ప్రతి లబ్ధిదారులను ఎంపిక చేసి లబ్ధి చేకూర్చేందుకు గ్రామసభలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. సంక్షేమ పథకాల మంజూరు కోరుతూ ప్రజాపాలన సందర్భంగా ప్రజలు దరఖాస్తు చేసుకోగా అట్టి దరఖాస్తులను జనవరి 16 నుండి 20 వరకు అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి అర్హులైన వారి జాబితాను సిద్ధం చేయడం జరిగింది. రూపొందించిన జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉన్నాయా, ఇంకా అర్హత ఉన్న లబ్ధిదారులు ఎవరైనా ఉన్నారా అనే విషయాలను ప్రజల సమక్షంలో తెలుసుకోడానికి జనవరి 21 నుండి 24 వరకు గ్రామ సభలు, వార్డు సభలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా మంగళవారం మొదటి రోజు ఘనపూర్ మండలంలోని ఉప్పరిపల్లి, పెద్దమందడి మండలంలోని చీకర చెట్టు తాండా, ముందరి తాండా గ్రామాల్లో జరిగిన గ్రామ సభలకు జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి తో పాటు స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గ్రామ సభను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకే అందాలనే ఉద్దేశ్యంతో అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగి అర్హులైన వారి జాబితా రూపొందించడం జరిగిందన్నారు. ఈ జాబితాలో ఇంకా ఏమైనా మార్పు చేర్పులు ఉన్నాయా అనేది ప్రజల సమక్షంలో పెట్టి ప్రజల అభిప్రాయాలు, సూచనలు తీసుకురావడం జరుగుతుందన్నారు. ఇందిర మ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి ఈ నాలుగు పథకాలకు సంబంధించి





అధికారులు గ్రామంలో సందర్శించి రూపొందించిన జాబితాలోని పేర్లను గ్రామ సభలో పంచాయతీ సెక్రటరీ చదివి వినిపిస్తారని చెప్పారు. చదివిన జాబితాలో ఎవరైనా అర్హులు కానీ వారు ఉంటే గ్రామసభలో నే అభ్యంతరం చెప్పాలని అలాంటి వారి పేర్లు తొలగించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా అర్హత ఉండి ఇంకా పేర్లు రాని వారు ఎవరైనా ఉంటే మళ్ళీ దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని ఇంకా ఎవరైనా నిజమైన లబ్ధిదారులు ఉంటే గ్రామ సభలో కానీ మండలంలోని ప్రజాపాలన సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను పార్టీలకతీతంగా, అత్యంత పారదర్శకంగా నిజమైన ప్రతి లబ్ధిదారునికి పథకం ఫలాలు అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం, 5 లక్షల ఆరోగ్యశ్రీ నీ 10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. తర్వాత మరో రెండు గ్యారంటీ లు 200 యూనిట్ల వరకు పేదలకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం కొగుతుందని తెలిపారు. మరో గ్యారంటీ అయిన రెండు లక్షల రైతు రుణమాఫీని ఒకేసారి 23 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటిల్లో భాగంగా జనవరి 26న రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా మరో 4 సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, భూమి లేని నిరుపేద కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇచ్చే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, సంవత్సరానికి 10 వేల నుండి 12 వేల రూపాయలకు పెంచిన రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ వంటి సంక్షేమ పథకాలు ప్రారంభించబోతున్నారనీ తెలిపారు. ఈ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకే అందే విధంగా గ్రామ సభలు పెట్టి ప్రజల ఆమోదంతో అర్హులకే లబ్ధి చేకూర్చేందుకు ఈ గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేయడం జరుగుతుందని, జాబితాలో పేర్లు లేవని దిగాలు పడాల్సిన పనిలేదని భరోసా ఇచ్చారు. పేర్లు లేని వారు గ్రామ సభలో కానీ, ప్రజాపాలన సేవా కేంద్రంలో కానీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆసరా పెన్షన్ 2000 నుండి 4000 లకు పెంచడం, పేద మహిళలకు రూ. 2500 ఆర్థిక సహాయం వంటి మరో రెండు హామీలు పెండింగ్ లో ఉన్నాయని, రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు మెరుగుపడిన వెంటనే వాటిని సైతం అమలు చేయడం జరుగుతుందన్నారు.గ్రామాల్లో అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు త్వరలో చేపడతామని హామి ఇచ్చారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ నిజమైన అర్హత కలిగిన లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు అందాలని గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే గ్రామ సభలోనే చెప్పాలని ప్రజలకు సూచించారు.

వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఘనపూర్ మండల ప్రత్యేక అధికారి సుధీర్ రెడ్డి, తహసిల్దార్, ఎంపీడీఓ లు, ఎంపిఒ లు, పంచాయతీ సెక్రటరీ లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరుతుంది:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

## కొత్తపల్లి మండలం దుప్పట్ గట్టు గ్రామ సభను సందర్శించిన కలెక్టర్

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి 21:**నారాయణపేట జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరుతుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.మంగళ వారం జిల్లాలోని కొత్తపల్లి మండలం దుప్పట్ గట్ గ్రామంలో కొనసాగుతున్న గ్రామ సభను సందర్శించారు.గ్రామ సభలో గ్రామస్తుల%శీ%దరూ కిందనే కూర్చోవడంతో కలెక్టర్ సైతం కిందనే కూర్చొని గ్రామ సభలో నాలుగు కొత్త పథకాల లబ్ధిదారుల జాబితాను ఆర్డీవో తో చదివి వినిపించారు.గ్రామంలో ఆయా పథకాల లబ్దిదారుల వివరాలను ఆర్డీవో జాబితా ద్వారా వెల్లడించారు. ఎవరూ కూడా అభ్యంతరాలను వ్యక్తం చేయలేదని ఆర్డీవో కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ. .జాబితాలో పేర్లు రాని లేని వారు నిరాశ చెందవద్దని,అర్హత కలిగిన వారందరూ కూడా మళ్ళీ గ్రామ సభలో లేదా ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అర్హులైన అందరికీ పథకాలు వర్తిస్తాయని, ఈ రోజు, నాలుగు రోజులలో అయిపోలేదని, ఇదొక నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ గ్రామస్తులకు తెలిపారు.ఈ నెల 26 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఈ నాలుగు కొత్త పథకాలను ఎంపిక చేసిన అర్హులకు అమలు చేస్తారని కలెక్టర్ తెలిపారు.కాగా సభలో చాలామంది పింఛన్లు,స ద రం సర్టిఫికెట్ల కోసం కలెక్టర్ కు విన్నవించారు. అయితే చాలా మందితో ఇంకా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పేరిటే ఆధార్ కార్డులు,ఇతర దృవీకరణ పత్రాలు ఉన్నాయని గ్రామ యువకులు కలెక్టర్ కు వివరించగా వాటి స్థానంలో తెలంగాణ ప్రభుత్వ దృవీకరణ పత్రాలను తీసుకోవాలని,ఈ విషయంలో ఆంధ్ర ప్రదేశ్ పేరిట కార్డులు ఉన్న వారి లిస్టు పరిశీలించి, వాటి స్థానంలో తెలంగాణ ప్రభుత్వచే జారీ చేయబడిన పత్రాలను మంజూరు చేయించాలని తహసిల్దార్ కు ఆమె సూచిం చారు.కొంతమంది మహిళలు తమకు జాబ్ కార్డులు లేవని మంజూరు చేయాలని కలెక్టర్ ను కోరగా ఆమె సానుకూలంగా స్పందించారు.ఈ గ్రామ సభలో కొత్తపల్లి తహసిల్దార్ జయ రాములు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ





- బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే
- 22వ డివిజన్ లో వార్డు సభలో పాల్గొన్న కమిషనర్
- దరఖాస్తుదారుల అనుమానాల నివృత్తికి హెల్ప్ డెస్క్ ల ఏర్పాటు

**వరంగల్ సిటీ, జనవరి 21(ప్రజాజ్యోతి):** దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ అని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. మంగళవారం నగర పరిధిలోని 22వ డివిజన్ ఇన్నర్ వీల్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన వార్డు సభలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యంగా వార్డు సభలను నిర్వహించడం జరుగుతుందని, ఇది నిరంతర ప్రక్రియ అని, అర్హులైన లబ్ధిదారులు నిరుత్సాహ పడవలసిన అవసరం లేదని అన్నారు. దరఖాస్తుదారుల అనుమానాల నివృత్తికి ప్రత్యేకంగా వార్డు సభలు జరిగే ప్రాంతాల్లో, సర్కిల్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల్లో భాగంగా స్థలం ఉండి దరఖాస్తు చేసుకున్న వారు, స్థలం లేకుండా ఇళ్ళు కావాలని దరఖాస్తు చేసుకున్న నిరుపేదల జాబితాలను వేరు వేరుగా తయారు చేయడం జరిగిందని, క్షేత్ర స్థాయిలో దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారిని ఆయా పథకాలకు ఎంపిక చేస్తామని అన్నారు. ప్రస్తుతం ప్రదర్శిస్తున్న జాబితాలో పేరు లేనివారు నిరుత్సాహ పడవలసిన పనిలేదని తెలిపారు. ఇందిరమ్మ కమిటి సభ్యులు నిష్పక్షపాతంగా వ్యవహరించి ప్రజల నుండి ఏమైనా అభ్యంతరాలు వ్యక్తం ఐతే పరిశీలించి నిజమైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందేలా సహకరించాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, రెవెన్యూ అధికారి షహజాదీ బేగం, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు విజయ్, సోహైల్, వార్డ్ ఆఫీసర్ స్రవంతి, ఇందిరమ్మ కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాలి..



- మండల విద్యాశాఖ అధికారి లింగారెడ్డి

**పర్వతగిరి, జనవరి 21 (ప్రజాజ్యోతి) :** మండలంలోని చింత నెక్కొండ గ్రామం విజ్ఞాన భారతి విద్యాలయంలో మంగళవారం పేరెంట్ టీచర్ సమావేశం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ అక్కినపెల్లి సతీష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి లింగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించుటకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. సమాజంలో నేర ప్రవృత్తి పెరగడానికి నైతిక విలువలు లోపించడమే కారణమని అన్నారు. విద్యార్థులను సమీపంలోని పాఠశాలల్లోనే చేర్పించడం వల్ల చదువులో వారి పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లోనే ప్రతిభా పాటవాలు అధికంగా ఉంటాయని, అన్ని రంగాల్లో వారు ముందుంటున్నారని అన్నారు. అపార్ పూర్తి చేయుటకు తల్లిదండ్రులు విద్యా సంస్థలకు సహకరించాలని ఆయన కోరారు. అనంతరం పాఠశాల క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు వేణుగోపాల్ అపార్ పై అవగాహన కల్పించారు. తల్లిదండ్రుల సందేహాలు తీర్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుడికాల శ్రీధర్, మాజీ ఉపసర్పంచ్ కాట్రోజు రాజు, ప్రముఖులు కోల నారాయణ, తాశంశెట్టి రాజు, ఇద్దం అశోక్, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కిరాణా షాపులో అగ్ని ప్రమాదం



60 వేల రూపాయల సామాను ధగ్ధం

ఆదుకోవాలని బాధితుల విన్నపం

**ఐనవోలు జనవరి 21 (ప్రజా జ్యోతి ):** ఐనవోలు మల్లిఖార్జున స్వామి జాతర సందర్భంగా ఏర్పాటు చేసుకున్న ఓ కిరాణా షాపులో అగ్నిప్రమాదం సంభవించింది. ఐనవోలు బ్రహ్మోత్సవాల దృష్ట్యా బతుకు దెరువు కోసం మరుపట్ల లత అజయ్ దంపతులు కిరాణా షాపు ఏర్పాటు చేసుకున్నారు. జాతరలో భక్తులకు విక్రయించేందుకు గానూ అప్పు చేసి కిరాణా సామాను, మరియు దేవుని సమర్పించే వస్తువులు కొనుగోలు చేసి అమ్ముకుంటున్న క్రమంలో షాపులో ఉన్న కట్టెల పొయ్యి మీద అన్నం వండుకుంటున్న క్రమంలో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడి పక్కనే ఉన్న స్వామి వారి గజ్జెల లాగులు ఉన్నాయి. కాటన్ సంచి పై పడి సామాను మొత్తం పూరి్తగా కాలిపోయింది. అట్టి సామాను విలువ సుమారు 60 వేలు ఉంటుందిఅనిషాపుయజమానురాలులత తెలియజేశారు...

# గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



**వరంగల్ తూర్పు 21 జనవరి ప్రజాజ్యోతి :** గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిసిపి రవీందర్ తో కలసి అన్ని శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా.. చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలో వేడుకలు నిర్వహించ నున్నందున అందుకనుగుణంగా వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని, అగ్నిమాపక యంత్రాన్ని వేడుక స్థలం వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. వరంగల్ ఆర్డీఓ వేడుకల ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. ఈ నెల 25 లోగా ప్రశంసా పత్రాలు సిద్ధం చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ.. వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, ఆర్డిఓలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ పై విద్యార్థులకు అవగాహన

- డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ లోడ్, అతివేగంగా, రాంగ్ రూట్ రోడ్డు భద్రత నియమాలను పాటించకపోవడం ప్రాణాపాయం



**పర్వతగిరి,జనవరి 21 (ప్రజా జ్యోతి):** వరంగల్ జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ ఆదేశానుసారం అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో చదివే సమస్త విద్యార్థిని,విద్యార్థులకు నిత్యం ప్రతిరోజు రోడ్లపై జరిగే యాక్సిడెంట్స్ కు గల కారణాలను వివరించే కరపత్రికలను విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి జి లింగారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కరపత్రాలను విద్యార్థులు వారి తల్లిదండ్రులకు , సోదర సోదరీమణులు, బంధువులకు చదివి రోడ్డు ప్రమాదాలకు ముఖ్య కారణాలైన డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ లోడ్ తో ప్రయాణించడం, అతివేగంగా వాహనాలు నడపడం, రాంగ్ రూట్లో ప్రయాణించడం, రోడ్డు భద్రత నియమాలను పాటించకపోవడం వంటి విషయాలపై అవగాహన కలిపిస్తారు. ఈ కార్యక్రమం వల్ల విద్యార్థుల్లో రోడ్డు భద్రతా విషయాలకు అవగాహన కలిగి రోడ్డు ప్రమాదాలను నివారించగలుగుతామని మండల విద్యాశాఖ అధికారి లింగారెడ్డి ఉపదేశించారు. ఇదే అంశం మీద విద్యార్థిని విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. పాఠశాల స్థాయిలో ప్రధమ స్థానం పొందిన విద్యార్థులకు రేపు అనగా 22-01-25 నాడు జడ్పీహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలలో మండల స్థాయి పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# ఈటెల రాజేందర్ ను కలిసిన తొర్రూరు బీజేపీ శ్రేణులు

**తొర్రూరు, జనవరి 21 ( ప్రజా జ్యోతి ):** మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు, మాజీమంత్రి,బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ ను మంగళవారం బీజేపీ తొర్రూరు శ్రేణులు శామీర్ పేట లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చూపించాలని, అత్యధిక స్థాయిలో బీజేపీ అభ్యర్థులను బరిలో నిలిపి వారి గెలుపు కోసం కృషి చేయాలని, అన్ని విధాలా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లె కుమార్, నియోజకవర్గ సీనియర్ నాయకుడు గిరికత్తుల వెంకన్న,బీజేపీ తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్, బీజేపీ తొర్రూరు రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి దేవరకొండ విష్ణు వర్ధన్ చారి తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

# ఇల్లందలో ప్రజా పాలన గ్రామ సభ

ఇందిరమ్మ ఇండ్ల స్కీం లబ్ధిదారుల నుండి ఎవరు డబ్బులు వసూలు చేసిన జైలుకు పంపిస్తా

వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు



**వర్ధన్నపేట జనవరి 21(ప్రజా జ్యోతి ):** రైతు భరోసా ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు ప్రజా పాలన గ్రామసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డు ఇందిరమ్మ ఇండ్లు గ్రామసభ ,కార్యక్రమానికి గ్రామ ప్రత్యేక అధికారి వర్ధన్నపేట ఎమ్మార్వో విజేయ్ సాగర్, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా ,ఇందిరమ్మ ఇండ్లు జాబితా గ్రామ సభలో గ్రామ కార్యదర్శి రామారావు చదివి వినిపించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రత్యేక అధికారి ఎమ్మార్వో విజయసాగర్ మాట్లాడుతూ.... కొత్తవి రేషన్ కార్డులు 308. ఇందిరమ్మ స్కీం ఇల్లు కట్టుకోవడానికి అర్హత పొందిన లబ్ధిదారుల 902. ఆత్మీయ భరోసా 76. రైతు భరోసా కు ఈ విధంగా షరతులు ఉంటాయని అన్నారు. మెట్ట ఏడె ఎకరాల లోపు ఉండాలి. తరి మూడున్నర ఎకరాలు ఉండాలి. లగ్జరీ కారు ఉండకూడదు ఇన్కమ్ టాక్స్ కట్టి ఉండకూడదు ప్రభుత్వ ఉద్యోగం ఉన్నవారికి ఈ స్కీం వర్తించబడదని అన్నారు.... ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ... ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నరవేర్చడానికి సిద్ధంగా ఉంది. రెండు లక్షల రుణమాఫీకి ప్రభుత్వం కట్టబడి ఉంది . రైతులు ఆందోళన పడవద్దు ప్రతిపక్ష పార్టీల మాయ మాటలు నమ్మవద్దని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో బ్రోకర్స్ మీ దగ్గరికి వచ్చి ఇల్లు ఇప్పిస్తాము అని ఎవరైనా డబ్బులు అడుగుతే నాకు చెప్పండి. వారిని జైలులో పెట్టిస్తా అని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గానికి మూడు వేల ఐదు వందల ఇండ్లు సరిపోవని నేను మంత్రి ని అడిగాను ఇంకో 1000 ఇండ్లు పెంచి ఇస్తానని వారు హామీ ఇచ్చారు. ఎవరు ఆందోళన పడవద్దు. అందరికీ ఇల్లు ఇచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజి రెడ్డి, మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు తల్లపెల్లి శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్లు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

# గ్రామ పంచాయతీ సిబ్బంది తీరుపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి ఆగ్రహం



- మరణించిన వారి పేర్లు ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఎలా వచ్చాయి అంటూ మండిపాటు
- ప్రభుత్వాన్ని బదునాం చేస్తే సహించేది లేదు
- ఇంటింటా సర్వే నిర్వహించి నిజమైన లబ్దిదారులను ఎంపిక చేయాలి
- కూరెళ్లి సతీష్.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు

**ఇనుగుర్తి జనవరి 21 (ప్రజా జ్యోతి):** మండలంలో ప్రజా పాలనలో భాగంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,నూతన రేషన్ కార్డులు,రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో భాగంగా మంగళవారం చెట్లముప్పారం,లక్ష్మీపూరం,కొమటిపల్లి,అయ్యగారిపల్లి గ్రామాలలో అధికారులు గ్రామ సభలను నిర్వహించారు.కాగా కొమటిపల్లి గ్రామంలో మరణించిన వారి పేర్లు,ధనవంతుల పేర్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఎలా వచ్చాయంటు పంచాయితీ కార్యదర్శి,సిబ్బంది పై మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురెళ్ళి సతీష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇంటింటా సర్వే నిర్వహించి నిజమైన లబ్దిదారులను ఎంపిక చేయాలని అనవసరంగా ప్రభుత్వాన్ని బదనాం చేయడానికి ప్రయత్నిస్తే సహించేది లేదని,గ్రామ పంచాయతీ సిబ్బంది ఇండ్లలో కుర్చోని జాబితాను తయారు చేశారంటూ మండిపడ్డారు.అంతే కాకుండా చెట్లముప్పారం,లక్ష్మీపూరం,అయ్యగారి పల్లి గ్రామలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో అసలు నిరుపేద రైతుల పేర్లు లేకుండా భూమి ఉన్న రైతుల పేర్లు ఎలా వచ్చాయంటూ పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు

# ఉపాధి హామీ జాబ్ కార్డ్ ఉన్న భూమిలేని ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఇవ్వాలి.

తెలంగాణ గిరిజన సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య హరినాయక్.



**గార్ల,జనవరి 21(ప్రజా జ్యోతి ) :** గార్ల మండలంలోని కొట్య నాయక్ తండ గ్రామపంచాయతీలో జరిగిన గ్రామసభలో గార్ల మండల వ్యాప్తంగా ఉపాధి హామీ జాబ్ కార్డు ఉండి భూమిలేని నీరు పేద ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఇవ్వాలని తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా డిపిఓ మరియు గార్ల ఎంపీడీవో కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్ మాట్లాడుతూ ఉపాధి హామీ కార్డు ఉండి భూమిలేని నిరుపేద ప్రతి కుటుంబానికి పని దినంతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేద కు టు ంబా నికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఇస్తా మని హామీ ఇచ్చారు. ఇప్పుడు గ్రామసభలలో 20 రోజుల పని చేసిన వారికే ఇందిరమ్మ ఆత్మీ య భరోసా పథకం వర్తిస్తుందని చెప్పడం నిజ ంగా పేద కుటుంబాలకు ఇచ్చిన హామీని అమ లు చేయకుండా మోసగించడం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథ కం ఎటువంటి కండిషన్ లేకుండా భూమిలేని జాబ్ కార్డు ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఇంది రమ్మ ఆత్మీయ భరోసా పథకం ఇవ్వాలని డిమాం డ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు రూనువాల్ వీరన్న, భూక్యా శ్రీను, గౌనియ,రవి, భాస్కర్ తదితరులు ఉన్నారు.

# గ్రామ, వార్డు సభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక

- అర్హత ఉన్న వారి పేర్లను జిల్లా వ్యాప్తంగా సభల్లో చదివి వినిపిస్తున్నాం
- జాబితాలపై అభ్యంతరాల నమోదు
- పేర్లు రాని వారు ఆందోళన చెందాల్సిన అవ సర ం లేదు
- దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది
- సందేహాలు ఉంటే ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లను సంప్రదించవచ్చు
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు గ్రామ, వార్డు సభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసే కార్యక్రమం మంగళవారం ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఈ పథకాలకు లబ్ధిదారుల ఎంపికకు ఉద్దేశించి ప్రారంభమైన గ్రామసభలలో భాగంగా, మంగళవారం ఆమె నల్గొండ మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డు (పానగల్లు)లో నిర్వహించిన వార్డు సభకు హాజరయ్యారు. వార్డు సభ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించడమే కాకుండా ఆయా పథకాల కింద లబ్ధిదారుల నుండి నూతన దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం మీడియా ప్రతిని ధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గత వారం క్రితం నుండి ఆయా పథకాల కింద లబ్ధిదారుల ఎంపికకు నిర్వహించిన సర్వేలో అర్హత ఉన్న వారి పేర్లను జిల్లా వ్యాప్తంగా గ్రామ, వార్డు సభల్లో చదివి వినిపి స్తున్నట్లు తెలిపారు. గ్రామసభ లలో ఆయా జాబి తాలపై ఏవైనా అభ్యంతరాలు వచ్చినట్లయితే నమోదు చేస్తున్నా మన్నారు. రేష న్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద జాబి తాలో పేర్లు రాని వారు ఆం దోళన చెందా ల్సిన అవసరం లేద ని, ప్రస్తుతం నిర్వహిస్తున్న గ్రామసభలలో తిరిగి ఆయా పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ వెల్లడించారు. అలాగే గ్రామసభలలో దరఖాస్తులు సమర్పించ లేకపోయిన వారు ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాలలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన మీ సేవ కేంద్రాలలో దరఖాస్తులు సమర్పించవచ్చని చెప్పారు. గతంలో దరఖాస్తులు ఇచ్చి, జాబితాలో పేర్లు రాని వారు ఇప్పుడు దరఖాస్తులు ఇవ్వవచ్చని ఆమె స్పష్టం చేశారు. ఆయా పథకాల కింద అర్హులు తప్పిపోకుండా అర్హత ఉన్న ప్రతి లబ్దిదారునికి లబ్ధి కలిగించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ఆయా పథకాలకు నూతనంగా సమర్పించే దరఖాస్తులను పకడ్బందీగా రిజిస్టర్లో నమోదు చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, అందువల్ల ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె పునరుద్ఘాటించారు. ఆయా పథకాలకు సంబంధించి ప్రజలకు ఏవైనా సందేహాలు తలెత్తినట్లయితే సంబంధిత ఎంపీడీవో లేదా మున్సిపల్ కమిషనర్లను సంప్రదించవచ్చని తెలిపారు. గ్రామసభలో ఆమోదం పొందిన జాబితాలను ఎప్పటికప్పుడు డేటా ఎంట్రీ సైతం చేయిస్తున్నామని కలెక్టర్ చెప్పారు. నల్గొండ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ఉన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి

### తహసిల్దార్ పి.దయానంద్, ఎంపీడీవో శేషు కుమార్



**తుంగతుర్తి, జనవరి 21, (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని తుంగతుర్తి తహసిల్దార్ దయానంద్, ఎంపీడీవో శేషు కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని సింగారం తండా, కొత్తగూడెం, రావులపల్లి ఎక్స్ రోడ్ గ్రామాల్లో సంక్షేమ పథకాల అమలుపై ఏర్పాటు చేసిన ప్రజా పాలన గ్రామ సభలో మండల ప్రత్యేక అధికారి నాగుల్ నాయక్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా పకడ్బందీగా చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రభుత్వం చేపట్టిన సర్వేల ఆధారంగా జాబితాలో నమోదైన వారికి సంక్షేమ పథకాలు వంద శాతం అందుతాయని,ఇందులో ప్రజలెవరూ ఎలాంటి సందేహాలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామ సభల ద్వారా అర్హులైన వారిని ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాల్లోనీ ప్రజలు ఎన్నికల హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ లు ఏమైనాయి, రెండు లక్షల రుణమాఫీ కాలేదు, రైతు భరోసా లేదు, తులం బంగారం ఇవ్వలేదు, గ్యాస్ సిలిండర్ సబ్సిడీ వస్తలేదంటూ అధికారులను నిలదీశారు. ప్రజలు వేసిన ప్రశ్నలకు అధికారులు ఓపికతో సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సందీప్, ఆర్ఐ రవీందర్ రెడ్డి, ఏపీవో కృష్ణ, ఏపీఎం రాంబాబు,ఆయా గ్రామాల కార్యదర్శులు నర్సింగ్,నాగరాజు,జగదీష్, ఏ ఈ ఓ లు,వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలో అధికారులపై ప్రజలు ఆగ్రహం - ఏపి లింగోటం



**నార్కట్ పల్లి జనవరి 21( ప్రజా జ్యోతి :** నల్లగొండ జిల్లా నార్కట్పల్లి మండలం ఏపీ లింగోటం గ్రామంలో నిర్వహి ంచిన గ్రామసభలో గ్రామ ప్రజలు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో గతంలో నిర్వహి ంచిన ప్రజా పాలన కార్యక్రమంలో 150 మంది రేషన్ కార్డుకు దరఖా స్తులు ఇవ్వగా ఈరోజు కేవలం 20 మందికి మాత్రమే రేషన్ కార్డులు ఇస్తున్నట్లు అధికారులు ప్రకటించగానే గ్రామ ప్రజలు ఆగ్రహించి గ్రామ సభ పై నిరసన వ్యక్తం చేశారు పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు ప్రతి ఒక్కటి ప్రజల సమక్షంలో ఎంపిక చేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి మండల అధ్యక్షులు కొరివి శంకర్ మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వం పథకాల అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని కనీసం పేదలకు రేషన్ కార్డు ఇచ్చే స్థాయిలో కూడా ఆలోచన చేస్త లేదని ఈరోజు ఒక పేదవానికి రేషన్ కార్డు ఇవ్వకపోవడం వలన గత పది సంవత్సరాల నుండి ప్రభుత్వం అందిస్తున్న ఎలాంటి సంక్షేమ పథకాలకు అర్హులుగా గుర్తించబడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఆహార భద్రత కింద రేషన్ బియ్యం కూడా పొందలేకపోతున్నారు. కావున వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలని మండలంలో దాదాపు 6000 నుండి 8000 వరకు రేషన్ కార్డు ఇవ్వాల్సి ఉండగా కేవలం దాదాపు 1000 మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకునే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తున్నది. అని అదే జరిగితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో ప్రజలు రేషన్ కార్డుల గురించి మరియు ఇతర పథకాల గురించి నిరసన వ్యక్తం చేస్తున్నారని ఏ ఒక్క గ్రామ సభ కూడా సజావుగా సాగడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంతటి రవి పనస ఉపేందర్ బంజారా రాజు బందారపు మహేష్ సాత్విరి గణేష్ గంధముల రాజేష్ దాసరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో ప్రజాపాలన

### గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
### గడిచిన 10 సంవత్సరాల కాలంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదు
### చిత్తరువు నుండి హైవే వరకు రెండు కోట్ల తో రహదారి పనులు
### తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతున్నదని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు లబ్ధిదారుల ఎంపికై నిర్వహిస్తున్న గ్రామసభలలో భాగంగా, మంగళవారం ఆయన శాలిగౌరారం మండలం వంగమర్తి లో నిర్వహించిన గ్రామసభకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుండి అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల కు గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆదేశించిన నేపధ్యంలో గ్రామసభలు నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. ఈ గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కోట్లాడి తెచ్చుకున్న



తెలంగాణ ఏర్పాటైన సమయంలో 17,000 కోట్ల రూపాయల మిగులు బడ్జెట్ ఉండేదని, అయితే గడిచిన 10 సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని, ఒక్కరికి కూడా రేషన్ కార్డులు ఇవ్వలేదని చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలు, యువత, రైతులు, విద్యార్థులు ఇలా సమాజంలోని అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకొని ప్రజాపాలన కొనసాగించాలని నిర్ణయించడం జరిగిందని, అందుకే అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించి ఆయా పథకాలకు దరఖాస్తులు తీసుకోవడం జరిగిందని, అర్హులైన వారి పేర్లను గ్రామసభల ద్వారా చదివి వినిపించి గ్రామసభల ఆమోదం పొందిన తర్వాత వారికి ఆయా పథకాల కింద లబ్ధి చేకూరుస్తున్నట్లు తెలిపారు. జాబితాలో ఎవరి పేర్లైనా రాకుంటే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఆయా పథకాలకు మళ్ళీ దరఖాస్తు చేసుకోవచ్చని, గ్రామసభలోనే దరఖాస్తు సమర్పించవచ్చని, ఒకవేళ ఎవరైనా గ్రామ సభకు రానివారు ఉంటే ఎంపీడీవో కార్యాలయంలోని ప్రజాపాలన మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసాను అర్హులైన అందరికీ ఇవ్వడం జరుగుతుందని, అందువల్ల ఎవరు చింతించాల్సిన అవసరం లేదని చెప్పారు. ఈ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. అభివృద్ధిలో భాగంగా చిత్తరువు నుండి హైవే వరకు రెండు కోట్ల రూపాయలతో రహదారి మంజూరు అయిందని త్వరలోనే పనులు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, శాలిగౌరారం ప్రత్యేక అధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మన్య నాయక్, ఎంపీడీవో ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందజేత-ఎమ్మెల్యే వేముల వీరేశం



**చిట్యాల జనవరి 21 ప్రజా జ్యోతి:** కేతేపల్లి మండలం కేంద్రానికి చెందిన అవ్వారి ఆరోగ్యయ్య అనారోగ్యంతో భాదపడుతు హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుఉండగా, మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరైన 1,50,000 రూపాయల ఎల్ ఒ సి ను ఎమ్మెల్యే వేముల వీరేశం లబ్ధిదారునికి అందజేశారు .

## అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం



**చిట్యాల జనవరి 21 ప్రజా జ్యోతి :** అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు మంగళవారం నకిరేకల్ మండలంలోని నడిగూడెం, ఓగోడ్, నోముల గ్రామలలో మరియు కేతపల్లి మండలంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అర్హత కలిగిన వారి జాబితా ఆమెదించుకొనుట కొరకు నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## దరఖాస్తు చేయని వారు నేటి నుండి చేసుకోవాలి- ఎమ్మెల్యే వేముల




**చిట్యాల జనవరి 21 ప్రజా జ్యోతి :** ప్రజా పాలన కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని 17,18వ వార్డుల్లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పై నిర్వహించిన వార్డు సభ కార్యక్రమంలో మంగళవారం ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఇప్పటికే ఉచిత బస్సు, 500లకే గ్యాస్ సిలిండర్, 200 యునిట్ కరెంట్ ,రైతు రుణమాఫీ లాంటి హామీలు, అమలు చేశామన్నారు. నేటి నుండి రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు లకు శ్రీకారం చూట్టామని,గడిసిన 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఇండ్లు , రేషన్ కార్డులు ఎవరికి ఇవ్వలేదని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం క్రమశిక్షణ ఉన్నటువంటి ప్రభుత్వం. ఇంతకుముందు దరఖాస్తు చేయనివారు నేటి నుండి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ చ్కెర్మన్ చెవుగోని రజిత – శ్రీనివాస్, PACS చ్కెర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు,మున్సిపాలిటీ కమిషనర్, స్థానిక కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బస్సు సర్వీసును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**తుంగతుర్తి, జనవరి 21, (ప్రజా జ్యోతి):** నూతన బస్సు సర్వీస్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట డిపో మేనేజర్ సురేందర్ కోరారు. సూర్యాపేట, తుంగతుర్తి వయా గొట్టిపర్తి మీదుగా హన్మకొండ వరకు నడపనున్న బస్సు సర్వీసులను మంగళవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఆయన ప్రారంభించి మాట్లాడారు. గతంలో హనుమకొండ కు ఈ బస్సు సర్వీసులు ఉండేవని, గత కొన్ని నెలలుగా నిలిచిపోవడంతో ప్రజల అబిష్టం మేరకు మళ్లీ పునరుద్ధరించినట్లు తెలిపారు. అదేవిధంగా సూర్యాపేట నుండి మద్దిరాల, గుమ్మడవెల్లి, వెంపటి,తుంగతుర్తి వయా నకిరేకల్ హైవే మీదుగా దిల్సుఖ్ నగర్ వరకు బస్సు సర్వీసులను నడుపుతున్నట్లు తెలిపారు. ఈ బస్సు సర్వీస్ లను ప్రజలు వినియోగించుకుంటే మారుమూల ప్రాంతం నుండి సూర్యపేట కు వెళ్లకుండానే అర్వపల్లి మీదుగా హైదరాబాద్ మహా నగరానికి చేరుకోవచ్చని తెలిపారు.

## అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు



**చిట్యాల జనవరి 21 ప్రజా జ్యోతి:** ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 03 ,04,09 వ వార్డులల్లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పై వార్డులలో కార్యక్రమాలు నిర్వహించారు. మూడో వార్డుమున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ఉచిత బస్సు, 500లకే గ్యాస్ సిలిండర్, 200 యునిట్ కరెంట్ ,రైతు రుణమాఫీ హామీలు అమలు చేసిందని పేర్కొన్నారు. లిస్టులో పేరు రానివారు,ఇంతకుముందు దరఖాస్తు చేయని వారు ఇపుడు చేసుకోవాలని సూచించారు.

## విద్యార్థుల కోసం పాఠశాలలను సందర్శించిన విద్యాధికారి






**రాజంపేట జనవరి 21 (ప్రజా జ్యోతి):** రాజంపేట మండల విద్యాధికారి పూర్ణచందర్ తలమడ్ల ఎంపీపీఎస్ పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల చదువులో ఎలాంటి అడ్డంకులు ఉండకుండా చూసేందుకు ప్రత్యేక దృష్టి పెట్టారు. తలమడ్ల గ్రామ పరిసర ప్రాంతాల్లోని పౌల్ట్రీ ఫారంలో గల 26 మంది బడి బయట పిల్లలను గుర్తించి, వారిని పాఠశాలలో చేర్పించారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, విద్యార్థులకు రుచికరమైన భోజనం అందాలని సూచించారు. తర్వాత ఆరేపల్లి తండా పాఠశాలను సందర్శించి, విద్యార్థులతో మాట్లాడి వారి సామర్థ్యాలను పరీక్షించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న రిజిస్టర్లను తనిఖీ చేసి పాఠశాల నిర్వహణపై ప్రత్యేక అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమేష్, గంగా మోహన్, ఉపాధ్యాయ బృందం, సీఆర్పీ సాయి రెడ్డి, లింగం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభల్లో ముసాయిదా జాబితాల ఆమోదం: అదనపు కలెక్టర్ విక్టర్






**రాజంపేట (జుక్కల్) జనవరి 21 (ప్రజా జ్యోతి):** గ్రామ సభల్లో ముసాయిదా జాబి తాలను చదివి వినిపించి, చర్చించి ఆమోదం పొందాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, తెలిపారు. మంగళవారం జుక్కల్ మండలంలోని చిన్న గుళ్ల గ్రామంలో, పెద్ద కోడపగల్ మండలం చిన్న దేవిసింగ్ తాండాలో జరిగిన గ్రామ సభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాల కోసం గత ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను గ్రామ సభల్లో వివరించి, ఆమోదం పొందాలని సూచించారు. ఇపుడు కొత్తగా దరఖాస్తు చేసుకున్న వాటిని తరువాత పరిశీలిస్తామని, దరఖాస్తులు స్వీకరించడం నిరంతర ప్రక్రియ అని తెలిపారు. గ్రామస్థులు ప్రజాపాలన ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, రెవిన్యూ సిబ్బంది, గ్రామీణాభివృద్ధి అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ఉపకరణాల పంపిణీ: కలెక్టర్





### .భేటీ బచావో, భేటీ పడావో పోస్టర్ల ఆవిష్కరణ

**రాజంపేట (కామారెడ్డి)జనవరి 21 (ప్రజా జ్యోతి) :** కామారెడ్డిలోని కేవీఎస్ గార్డెన్‌లో వికలాంగులకు ఉపకరణాల పంపిణీ కోసం ఎంపిక శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని అలీమ్ కో హైదరాబాద్ మరియు జిల్లా సంక్షేమ శాఖ సంయుక్తంగా నిర్వహించగా, 572 మంది కామారెడ్డి నియోజకవర్గ దివ్యాంగులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, మాట్లాడుతూ, ఎంపికైన దివ్యాంగులకు అలీమ్ కో వారు ఉపకరణాలు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. కలెక్టర్ శిబిరాన్ని పరిశీలించి, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఉపకరణాలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ భేటీ బచావో, భేటీ పడావో కార్యక్రమం పదేళ్ల వేడుకల సందర్భంగా సంతకాల సేకరణలో పాల్గొని, పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ఏ. ప్రమీల, దోమకొండ మరియు కామారెడ్డి సీడీపీ ఓలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ సభల్లో లబ్ధిదారుల జాబితాలకు ఆమోదం




### కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్







**రాజంపేట (బిక్కనూర్) జనవరి 21 (ప్రజా జ్యోతి) :** రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల ముసాయిదా లబ్ధిదారుల జాబితాలను గ్రామ సభల్లో తెలియజేసి, ఆమోదం తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. మంగళవారం బిక్కనూర్ మండలం భాగీర్తిపల్లి, దోమకొండ మండలం లింగుపల్లి గ్రామ సభల్లో కలెక్టర్ పాల్గొని, దరఖాస్తుల కౌంటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సాగుకు యోగ్యమైన భూములకు రైతు భరోసా అందించబడుతుందని, వ్యవసాయానికి యోగ్యంగా లేని భూముల వివరాలు గ్రామ సభల్లో తెలియజేయాలని సూచించారు. భూమిలేని పేదలకు ఉపాధి హామీ జాబ్ కార్డు ఉండి 2023-24 సంవత్సరంలో కనీసం 20 రోజుల పనిచేసిన వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద లబ్ధి కల్పించబడుతుందని తెలిపారు. కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు నిరంతర ప్రక్రియగా స్వీకరించబడతాయని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు సంబంధించి దరఖాస్తులపై పరిశీలన జరుగుతుందని వివరించారు. ఈ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరూ తమ దరఖాస్తులను గ్రామ సభల్లో సమర్పించాలని ఆయన సూచించారు. బిక్కనూర్ మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిణి రజిత మాట్లాడుతూ, ఈ నాలుగు పథకాలు ఈ నెల 26 నుండి ప్రారంభమవుతాయని, అర్హులు తమ దరఖాస్తులు వెంటనే సమర్పించాలని తెలిపారు. కలెక్టర్ దోమకొండ మండలం లింగుపల్లి గ్రామంలో దరఖాస్తుల స్వీకరణ కౌంటర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్లు శివప్రసాద్, సంజయ్ రావు, దోమకొండ ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యాన వన అధికారి జ్యోతి, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, రెవిన్యూ, పంచాయతీ, గ్రామీణాభివృద్ధి సిబ్బంది, ఆశలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నాన ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163 వ వేడుకలు







**రామారెడ్డి జనవరి 21 (ప్రజా జ్యోతి):** నాన ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం స్వామి వివేకానంద 163 వ జన్మతిథి వేడుకలు నిర్వహించారు. స్వామి వివేకానంద జన్మతిథి వేడుకలు పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న కె.రాఘవి ప్రథమ స్థానంలో నిలిచి 500/- నగదు తో పాటుగా వివేకానంద సాహిత్యం, ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న షాగుఫ్తా ద్వితీయ స్థానంలో నిలిచి 250/- తో పాటుగా వివేకానంద సాహిత్యం గెలుపొందారు.

బండి ప్రవీణ్ మాట్లాడుతూ..! వివేక దీప్తితో వికసిత వ్యక్తిత్వం వైపు యువత నడవాలి మరియు స్వామీజీ సందేశాన్ని ఆచరణలో చూపుతూ దేశ భక్తిని చాటాలి అని విద్యార్థుల్లో ప్రేరణ కలిగించాడు. ఇటువంటి కార్యక్రమాలకు తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానని విద్యార్థులలో మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమానికి తన వంతుగా ప్రథమ,ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకి 750/- ఆర్థిక సాయం అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది. యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల జాబితా గ్రామసభలలో ఆమోదం తీసుకోవాలి






### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**రామారెడ్డి జనవరి 21 (ప్రజా జ్యోతి) :** రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల ముసాయిదా లబ్ధిదారుల జాబితాలను గ్రామ సభల్లో తెలియపరచి ఆమోదం తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.

మంగళవారం బిక్నూరు మండలం భాగీర్తిపల్లి, దోమకొండ మండలం లింగుపల్లి గ్రామాల్లో జరిగిన గ్రామ సభల్లో కలెక్టర్ పాల్గొని కౌంటర్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సాగుకు యోగ్యంగా ఉన్న భూములకు రైతు భరోసా ఇవ్వడం జరుగుతుందని, వ్యవసాయానికి యోగ్యంగా లేని భూముల వివరాలు గ్రామ సభల్లో తెలియజేయాలని అన్నారు. భూమిలేని పేదలు ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగి ఉండి 2023-24 సంవత్సరంలో కనీసం 20 రోజుల పనిచేసిన వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద లబ్ధి పొందవచ్చని తెలిపారు. కొత్త రేషన్ కార్డు ల కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు వచ్చిన దరఖాస్తుల పై విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. నాలుగు పథకాలకు సంబంధించి అర్హత కలిగిన ప్రతీ ఒక్కరూ గ్రామ సభలలో దరఖాస్తులు సమర్పించవచ్చునీ తెలిపారు. బిక్నూర్ మండల ప్రత్యేక అధికారిని, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిణి రజిత మాట్లాడుతూ, నాలుగు పథకాలు ఈ నెల 26 నుండి ప్రారంభం అవుతాయి అని, అర్హత కలవారు దరఖాస్తు చేసుకోవచ్చని, నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ఈ నాలుగు పథకాలకు సంబంధించి ప్రజాపాలన లో దరఖాస్తు చేసుకున్న వారి ముసాయిదా జాబితాలను గ్రామ సభలో ఆమోదించవలసి ఉంటుందని తెలిపారు. దోమకొండ మండలంలో లింగుపల్లి గ్రామ సభలో తీసుకుంటున్న దరఖాస్తుల కౌంటర్ లను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా మండల తహసీల్దార్లు శివ ప్రసాద్, సంజయ్ రావు, దోమకొండ ప్రత్యేక అధికారిని , జిల్లా ఉద్యాన వన అధికారిని జ్యోతి, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, రెవిన్యూ, పంచాయతీ, గ్రామీణాభివృద్ధి సిబ్బంది, ఆశ లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైలు పట్టాలపై హెూంగార్డ్ అత్మహత్య యత్నం

### ... కాపాడిన రైల్వే పోలీసులు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్:** నిజామాబాద్ రైల్వే స్టేషన్ వద్ద రైలు పట్టాల మీద ఓ హెూంగార్డు అత్మహత్యయత్నం చేశారు. మంగళవారం తెల్లవారు జామును రైలు పట్టాల మీద ఒక వ్యక్తి అత్మహత్యకు ప్రయత్నిస్తున్నాడని అతని భార్య డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించింది. కంట్రోల్ రూం ద్వారా వచ్చిన సమాచారంతో రైల్వే ఎస్ఐ సాయిరెడ్డి అక్కడ విధులు నిర్వహిస్తున్న రైల్వే పోలీస్ హెడ్ కానిస్టెబుల్ కుబేరుడు, కానిస్టేబుల్ రాములు లను అప్రమత్తం చేశారు. అక్కడ స్థానికంగా రైలు పట్టాలపై కుర్చున్న తాటికోండ నర్సయ్యను గుర్తించి ఆత్మహత్యాయత్నంను అడ్డుకున్నారు. నిజామాబాద్ నగరంలోని జండాగల్లికి చెందిన తాటకోండ నర్సయ్య హెూంగార్డ్ గా పనిచేస్తున్నారు. అతని భార్య, అత్తమామాల వేదింపులు భరించలేకనే ఆత్మహత్య చేసుకోవాలని అనుకున్నట్టు రైల్వే పోలీసులకు తెలిపారు. అతడిని నాల్గవ టౌన్ పోలీసలకు అప్పగించినట్లు రైల్వే ఎస్ఐ సాయిరెడ్డి తెలిపారు.

## విద్యార్థి ఆత్మహత్మ



**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్:** పాఠశాలకు వెళ్లాలని తల్లిదండ్రులు మందలించడంతో పాఠశాల విద్యార్థి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ సంఘటన మంగళవారం ఉదయం నిజామాబాద్ లోని మహలక్ష్మినగర్ లో జరిగింది. స్థానికంగా మహలక్ష్మి నగర్ లో నివాసం ఉండే ప్రభుత్వ ఉపాధ్యాయురాలు నవిత దంపతులకు దామేర సాక్షిత్ రెడ్డి (14) తో పాటు మరో కొడుకు ఉన్నారు. భర్త, పెద్ద కొడుకు హైదరాబాద్ లో ఉండగా నవిత చిన్నకొడుకుతో కలిసి మహలక్ష్మి నగర్ లో నివాసం ఉంటుంది. సాక్షిత్ రెడ్డి వాసవి స్కూల్ లో 8 వ తరగతి చదువుతున్నారు. మహలక్ష్మి టిజిటి ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నారు. స్కూల్ చదువులో వెనకబడినంధుకు సాక్షిత్ రెడ్డిని తల్లి సోమవారం మందలించింది. మంగళవారం ఉదయం తల్లి నమిత విధులకు వెళ్లకముందుకు స్కూల్ కు వెళ్లి మంచిగా చదువుకో అని చెప్పింది. ఉదయం తోమ్మిది గంటల ప్రాంతంలో స్కూల్ నుంచి సాక్షిత్ రెడ్డి స్కూల్ కు రాలేదని ఫోన్ లో సమాచారం అందింది. ఈ విషయంలో ఇంటికి ఫోన్ చేయగా స్పంధన లేకపోవడంతో త ల్లి నమిత తిరిగి ఇంటికి రాగా సాక్షిత్ రెడ్డి చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న విష యం తెలిసింది. ఈ మేరకు నాల్గవ టౌన్ పోలిసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## సెల్ ఫోన్ల వాడకంలో అప్రమత్తంగా ఉండాలి

### . . . అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) బస్వారెడ్డి

**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్:** సెల్ ఫోన్ల వాడకంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) బస్వారెడ్డి సూచించారు. ఈ మధ్య కాలంలో నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో పోగొట్టుకున్న71 సెల్ ఫోన్లను బాధితులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 71 సెల్ ఫోన్లను రికవరీ చేసినట్లు తెలిపారు. సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవ్వరైనా వారి సెల్ ఫోన్ పోయినట్లయితే సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్ నంబర్ ను వెబ్ సైటు లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందవర్చాలని సూచించారు. అలా చేసినట్లయితే త్వరగా వారి సెల్ ఫోన్ ను పట్టుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఈ పద్దతిని సద్వినియోగపర్చుకోవాలని తెలిపారు.

# ప్రభుత్వం పథకాల కింద ఎంపిక చేసిన జాబితాలు



## అర్హులైన వారికి పథకాలు మంజూరు చెయ్యాలి

### బిఆర్ఎస్వి మాజీ మండల అధ్యక్షుడు జట్గొండ మారుతి

**జహీరాబాద్, జనవరి 21( ప్రజా జ్యోతి న్యూస్ ) :** ప్రభుత్వం అందజేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆర్థిక సాయం కింద అర్హులైన లబ్ధిదారులకు ఎంపిక చేయాలని మాజీ సర్పంచ్, బిఆర్ఎస్వి మాజీ మండల అధ్యక్షుడు జట్గొండ మారుతి కురుమ అధికారులను కోరారు. మంగళవారం స్థానిక గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారుల ఎంపిక చేసేందుకు నిర్వ హించిన గ్రామసభలో మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆయా పథకాల కింద ఎంపిక చేసిన జాబితాలో అర్హులైన వారికి పథకాలు మంజూరు అయ్యేలా చూడాలన్నారు. అయ్యా జాబితాలో అర్హులైన వారి పేర్లు లేవని, దరఖాస్తు స్వీకరించి వారికి కూడా మంజూరు చేసే చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# టిఎస్ సిపిఎస్ ఇయూ కేలండర్ ఆవిష్కరణ



## ఝరాసంగం ఎస్సై నరేష్

**జహీరాబాద్, జనవరి 21( ప్రజా జ్యోతి న్యూస్ )**ఝరాసంఘం మండలంలో తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ క్యాలెండర్ ని ఝరాసంగం ఎస్సై నరేష్ చేత ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ కాంట్రి బ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై అమృత్ మాట్లాడుతూ 2004 నుండి రాష్ట్రంలోని అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయు లకు అమలు అవుతున్న ఈ కాంట్రి బ్యూటరీ పెన్షన్ సిస్టంను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దుచేసి దాని స్థానంలో పాత పెన్షన్ పునరుద్ధరించాలని అన్నారు. ఈ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంలో ఉద్యోగ ఉపాధ్యాయులు రిటైర్మెంట్ తర్వాత ఎలాంటి పెన్షన్ బెనిఫిట్స్ ఉండవు,, వృద్ధాప్యంలో భద్రత కరువై ఈపాటికే రిటైర్మెంట్ అయిన ఎంతోమంది ఉద్యోగ ఉపాధ్యాయులను చూస్తే అది స్పష్టం అవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు ఈ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని తక్షణమే రద్దుచేసి 2 లక్షల 50 వేల మంది ఉద్యోగ ఉపాధ్యాయుల కుటుంబా లు వెలుగులు నింపాలని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు, సురేష్, శ్రీరామ్,నారాయణ, పాండు,నిర్మల, నాగభూషణం, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు



## నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్:** నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి అన్నారు.మండల పరిధిలోని మద్వర్ గ్రామ పంచాయతీ లో మంగళవారం ప్రజా పాలనలో భాగంగా గ్రామసభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకమందే విధంగా మా ప్రభుత్వం మరియు నేను కృషి చేస్తానని అన్నారు. మరియు గత పది సంవత్సరాల నుండి ఏ ఒక్కరికి కూడా కొత్త రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదు అని అన్నారు.గత ప్రభుత్వం కానీ మా ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే కొత్త రేషన్ కార్డులను జారీ చేయడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు వంటి పథకాలను ప్రజలకు అందివ్వడం జరుగుతుంది అని అన్నారు. ఈ పథకాలను త్వరలోనే అమలు చేయబోతున్నామని ఎమ్మెల్యే అన్నారు. ప్రతిపక్ష నాయకుల వలలో పడకూడదని వాళ్లు అనవసరంగా ప్రజలకు రెచ్చగొడతారని, వారికి చేయడం చేతకాదు చేసే వారిని కూడా చేయనివ్వరని మండిపడ్డారు. మా ప్రభుత్వం నిబద్ధతతో కూడిన ప్రభుత్వం కాబట్టి ఇచ్చిన మాట తప్పకుండా అన్ని వాగ్దానాలు నెరవేరుస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో పాటు ఆర్డిఓ అశోక్ చక్రవర్తి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, తదితర ఉన్నతాధికారులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తహెర్ అలీ, మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి ,రామ గౌడ్, శివరాజ్ నారాయణఖేడ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, సంగమేశ్వర్ నారాయణ, సాయిలు, మరియు మాధవార్ గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో సీపీఐ పోటీ చేస్తుంది

## సీపీఐ డివిజన్ కార్యదర్శి కె.నర్సిములు

**జహీరాబాద్, జనవరి 21( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టంములోని సీపీఐ డివిజన్ కార్యాలయంలో మంగళవారం సీపీఐ నియోజక వరగా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో సీపీఐ డివిజన్ కార్యదర్శి కె.నర్సిములు మాట్లాడుతూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ పోటీ చేస్తుందని ఆయన అన్నారు ప్రజల సమస్యలను పరిష్కరించే విషయంలో కమ్యూనిస్టు పార్టీ ముందు ఉంటుందని గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో రాష్టంలో పేదలకు చేసింది ఏమి లేదని రేషన్ కార్డులకు దరఖాస్తు ఆన్ లైన్లో చేసుకోమని చెప్పడంతో ప్రజలు దరఖాస్తులు చేసుకున్నారు కానీ ఒక్కరికి కూడా రేషన్ కార్డులు ఇవ్వలేదని ఆయన అన్నారు డబుల్ బెడ్రూమ్ లు ఇస్తాం అని చెప్పి అన్హర్హులకు ఇచ్చారని దానితో పేద ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పుడు ఏమో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినా ఇంటింటి రేషన్ కార్డులు మరయూ ఇందిరమ్మ ఇళ్ల సర్వలు చేపట్టడం జరిగింది ఇప్పుడు రేషన్ కార్డుల సర్వేలు చేస్తున్నారు. కానీ గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆన్ లైన్ లో రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకున్న వారి పరిస్థితి ఏమిటి కొన్ని ఇండ్లకు సర్వీసరిగ్గా చేయలేదని ఆయన అన్నారు. హత్మీయ భరోసా మండలం లోనే కాకుండా పట్టణంలో కూడా అమలు చెయ్యాలని దరఖాస్తుల గడువు 25 వ తేదీ కాకుండా 31వ తేదీ వరకు పొడిగించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమములో కోహిర్ మండల కార్యదర్శ అశోక్ జరసంగం మండల కార్యదర్శి మొయినోద్దీన్.మొగుడాంపల్లి మండల కార్యదర్శి వెంకట్.న్యాలకల్ మండల కార్యదర్శి యేసయ్య, జహీరాబాద్ మండల కార్యదర్శి అజారోద్దీన్ టౌన్ ప్రెసిడెంట్ తజోద్దీన్ సుధాకర్ చిన్న విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజాపాలన గ్రామసభలో రస భసలు .

- పోలీస్ బందోబస్తు తో ప్రజా పాలన గ్రామసభలు
- ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు నిరాకరణ
- స్థానిక ఎన్నికలే దృష్టిలో పెట్టుకొని కమిటీ సభ్యులు ఇచ్చిన పేర్లే నమోదు
- పలు గ్రామాల్లో గ్రామసభలను అడ్డుకున్న గ్రామాల ప్రజలు

**మనోహరాబాద్, జనవరి 21 ( ప్రజా జ్యోతి )** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో రసబసగా మారాయి. మంగళవారం, ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించగా ఇందులో భాగంగా పలు అంశాలు ప్రజలకు తెలియజేయడానికి గ్రామసభలలో స్పెషల్ ఆఫీసర్లు పంచాయతీ కార్యదర్శులు పలు వినతులు చదివి వినిపించారు. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు అంశాలను ప్రజల ముందుకు తీసుకొస్తే అందులో నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మ భరోసా, చదివి ప్రజలకు వినిపించారు. ఇందిరమ్మ ఆత్మ భరోసా పథకంలో గుంట భూమి లేని వారికి జాతీయ ఉపాధి హామీ 20 రోజులు పని చేసిన వారికి సంవత్సరానికి 12 వేల రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని ప్రకటించినప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో డాబా బంగ్లాలు ఉన్న వారికే ఇందిరమ్మ ఆత్మ భరోసా పథకంలో పేర్లు పొందు పరచడంతో గ్రామాల్లో ప్రజా పాలన గ్రామసభలు రసభసగా మారాయి. ఇదిలా ఉండగా గుంట భూమిలేని ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మ భరోసా రేషన్ కార్డులు రాయాల్సిన అధికారులే ప్రభుత్వం ఇటీవల ఐదు మందితో కమిటీ ఏర్పాటు చేసిన వారితో కుమ్మకై స్థానిక ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని కమిటీ సభ్యులు చెప్పిందే వేదంగా రాసి గ్రామసభలు రసభసగా మారాయని పలు గ్రా మాల ప్రజలు అధికారులను అడ్డుకునే ప్రయత్నం చేశా రు. నిజమైన నిరుపేదలకు పథకాలు అందేలా చూడకపోతే ప్రజలే ప్రభుత్వాన్ని కూల్ చేస్తారని అధికారులపై గ్రామాల మహిళలు టిఆర్ఎస్ నాయకులు అధికారులపై మం డి పడ్డారు. ప్రజా పాలన గ్రామసభకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐదుగురు కమిటీ సభ్యులు రాకపోవడం పలువురు మధ్య చర్చనీయాంశంగా మారింది దీనికంత కారణం వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల దృష్టిలో పెట్టుకొని అధికారులతో కుమ్మకయ్యారని పలువురు విమర్శిస్తున్నారు. నిజమైన నిరుపేదలకు మళ్లీ సర్వే చేసి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని పలు గ్రామాల ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.



# మున్సిపల్ కార్మికుల పెండింగ్ పీఎఫ్ జమచేయని అధికారులు




## తక్షణమే చెల్లించాలి పెండింగ్లో ఉన్న జీతాలు వెంటనే ఇవ్వాలి, కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

### మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్, ఆర్డీవో కార్యాలయం ముట్టడి సీఐటీయూ

**జహీరాబాద్, జనవరి 21( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణంలో గల మున్సిపాలిటీ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ పీఎఫ్ చెల్లించ కుండా అధికారు లు నిర్లక్ష్యం వ్యవహరించడాన్ని నివ సిస్తూ, వెంటనే పిఎఫ్ ను జమ చేయాలనీ పెండింగ్లో ఉన్న జీతాలు ఇవ్వాలని ఇందిరమ్మ పథకంలో భాగంగా కార్మికు లకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్, ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ మాట్లాడుతూ నెలల తరబడి పిఎఫ్ డబ్బులను చెల్లించ కుండా గతంలో ఇచ్చిన హామీని సైతం కమిషనర్ అమలు చేయకుండా నిర్లక్ష్యం గా వ్యవహరించడం సరైనది కాదని తక్షణమే పిఎఫ్ డబ్బులు జమ చేయా లని పెండింగ్లో ఉన్న జీతాలను ప్రభుత్వం విడుదల చేయాలని లేని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని,ఇందిరమ్మ పథకంలో భాగంగా అర్హులైన పేద కార్మికు లకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డిఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ( సిఐటియు ) నాయకులు యశోదమ్మ సంజీవ్ పాండు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీలో చేరిన అంగన్వాడీ టీచర్లు

## వారి సమస్యల పైన నిరంతరం పోరాటం చేస్తాం

### ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి



**నారాయణఖేడ్:** అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలో ఈరోజు ఏఐటీయూసీ లో అంగన్వాడీ టీచర్లు చేరడం జరిగింది అంగన్వాడీ టీచర్ల సమస్యల ఏఐటియుసి పోరాటం సిద్ధంగా ఉందన్నారు ఏఐటీయూసీలో చేరడాన్ని ఏఐటీయూసీ నాయకత్వం సాగ తీస్తుందన్నారు చేరికలో అంగన్వాడి టీచర్లు నిర్మల విద్యావతి రేఖ సంగీత పుణ్యవతి బసమ్మ సమాధానం గంగుబాయి దత్తమ్మ లలితా బాయ్ మూడు సెక్టార్లకు సంబంధించిన అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆపార్...కేజీ నుంచి పిజీ వరకు వన్ నేషన్ వన్ స్టూడెంట్ కార్డు




## మండల విద్యాధికారి సత్యనారాయణ

**కొల్చారం ( ప్రజాజ్యోతి)** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రంగంపేటలో మంగళవారం జరిగిన కాంప్లెక్స్ సమావేశంలో ఉపాధ్యాయులకు మండల కోఆర్డినేటర్ సంపత్ కుమార్ చే ఆపార్ జనరేషన్ పై అవగాహన కల్పించడం జరిగిందని మండల విద్యాధికారి సత్యనారాయణ తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు మండలంలో 5110 విద్యార్థులకు గాను 1337 మంది విద్యార్థులకు చేయడం జరిగిందని మిగతా విద్యార్థులకు కూడా ఆపార్ జనరేట్ చేయడం జరుగుతుందని మండల విద్యాధికారి తెలియజేశారు. ఇందుకోసం తల్లిదండ్రులు కూడా సహకరించాలని ఆధార్ కార్డులు విద్యార్థుల వివరాలు తప్పుగా ఉన్నట్లయితే ఆధార్ సెంటర్ కి వెళ్లి తప్పులు సవరించుకోవాలని సూచించారు, ప్రస్తుతం విద్య శాఖ తరపున ఆధార్ సెంటర్ ని ప్రాథమిక పాఠశాల చిన్న ఘనపూర్ లో ఉందని ఈ ఆధార్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఆపార్ అనేది ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీని సూచిస్తుంది , ఇది భారతదేశంలోని విద్యార్థులందరి కోసం రూపొందించబడిన ప్రత్యేక గుర్తింపు వ్యవస్థ. 2020 కొత్త జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా ప్రభుత్వం ప్రారంభించిన 'వన్ నేషన్, వన్ స్టూడెంట్ ఐడి' కార్యక్రమం.ఇది విద్యార్థులకు జీవితకాల గుర్తింపు వ్యవస్థ. ఇది ప్రీ-ప్రైమరీ విద్య నుండి ఉన్నత చదువుల వరకు అకడమిక్ పురోగతిని ట్రాకింగ్ చేయడానికి ఉపయోగపడుతుంది. ప్రతి విద్యార్థి విద్యా క్రెడిట్‌లు మరియు సర్టిఫికెట్‌లను సురక్షితంగా నిల్వ చేసే డిజిటల్ రిపోజిటరీ అయిన అకడమిక్ బ్యాంక్ క్రెడిట్( ఎబిసి) కి అనుసంధానించబడిన ప్రత్యేకమైన ఆపార్ ఐడిని అందుకుంటారు.ఆపార్ ఐడినిస్కోర్ కార్డ్, మార్క్‌షీట్‌లు, గ్రేడ్‌షీట్, డిగ్రీలు, డిప్లొమాలు, సర్టిఫికెట్‌లు సహ-పాఠ్యాంశ సాఫల్యాలతో సహా విద్యార్థులు వారి అన్ని విద్యాపరమైన క్రెడిట్‌లను డిజిటల్‌గా నిల్వ చేయడానికి, నిర్వహించడానికి మరియు యాక్సెస్ చేయడానికి ప్రత్యేకమైన 12-అంకెల కోడ్ సహాయం చేస్తుంది. ఈ ఐడి విద్య పర్యావరణ వ్యవస్థలో విద్యార్థికి శాశ్వత డిజిటల్ గుర్తింపుగా పనిచేస్తుంది.భౌతిక రికార్డులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది.ముఖ్య లక్షణాలు మరియు కార్యాచరణ ప్రతి విద్యార్థికి ప్రత్యేక ఐడి ప్రతి విద్యార్థి ఎడ్యుకేషనల్ క్రెడిట్‌లు మరియు సర్టిఫికేట్‌లను నిల్వ చేయడానికి మరియు నిర్వహించడానికి ప్రత్యేకమైన ఆపార్ ఐడిని అందుకుంటారు.అకడమిక్ క్రెడిట్ బదిలీ విద్యార్థులు పాఠశాలలను బదిలీ చేసినప్పుడు, భౌతిక బదిలీ సర్టిఫికేట్లు లేదా డాక్యుమెంటేషన్ అవసరాన్ని తొలగిస్తూ ఆపార్ లో నిల్వ చేయబడిన డేటా సంస్థల మధ్య సజావుగా మారవచ్చు.స్వచ్ఛంద ఆధార్ అనుసంధానం: విద్యార్థులు తమ సమాచారాన్ని ఆధార్‌ని ఉపయోగించి ధృవీకరించడానికి ఎంచుకోవచ్చు, ఇది కేవలం ప్రమాణీకరణ కోసం మాత్రమే ఉపయోగించబడుతుంది. మైనర్‌ల కోసం, ఆధార్ ఆధారిత ధృవీకరణ కోసం తల్లిదండ్రుల సమ్మతి అవసరం అని అన్నారు.

# ప్రభుత్వ బడుల్లో పంతుళ్ళ కొరత

### విద్యార్థుల భవిష్యత్తును గాలికొదిలేసిన విద్యాశాఖ అధికారులు

### మసకబారుతున్న ప్రభుత్వ బడుల ప్రతిష్ట

### కుంట్లూరు ప్రభుత్వ బడులకు రక్షణ కరువు





**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 21(ప్రజాజ్యోతి)** ప్రభుత్వ బడులను కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దుతామని తెలంగాణ ప్రభుత్వం పదే పదే ఘంటాపదంగా చెబుతున్న అది ఆచరణలో అమలుకు నోచుకోవడం లేదు.ప్రభుత్వ ప్రకటనలతో ఉత్సాహంతో ప్రభుత్వ బడుల్లో చేరుతున్న విద్యార్థినీ విద్యార్థులకు కనీస వసతులు లేకపోవడంతో నిరాశే మిగులుతుంది.ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు అవసరమైన కనీస మౌలిక వసతులను కల్పించడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందంటూ సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి.రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు మండలం కుంట్లూరు లో గల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా ఉపాధ్యాయులు లేకపోవడంతో భావి భారత పౌరుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. హైస్కూల్లో మొత్తం 374 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా అందులో 134 మంది విద్యార్థులు తెలుగు మీడియంలో, 240 మంది ఇంగ్లీష్ మీడియంలో చదువుకుంటున్నారు. విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా ఒక ప్రధానోపాధ్యాయుడు,సుమారు 14 మంది ఉపాధ్యాయులు,ఒక పిడి అవసరం ఉండగా కేవలం ఏడు మంది ఉపాధ్యాయులతో విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ నెట్టుకొస్తున్నారు .దీంతో ఉపాధ్యాయులపై భారం పెరగడంతో తాము విద్యార్థులకు సరైన న్యాయం చేయలేకపోతున్నామని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కుంట్లూరు ప్రభుత్వ హై స్కూల్ లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉపాధ్యాయుల సంఖ్య తక్కువగా ఉన్నదని, విద్యార్థులు తక్కువగా ఉండి ఉపాధ్యాయులు ఎక్కువగా ఉన్న ఇతర పాఠశాలల నుండి సిబ్బందిని ఇక్కడకు రప్పిస్తే విద్యార్థులకు సరైన న్యాయం జరుగుతుందని అందుకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు. విద్యార్థుల భోజనాల కోసం నిర్మిస్తున్న వంటశాల గది నిధులు లేకపోవడంతో అసంపూర్తిగా నిలిచిపోయింది.విద్యార్థులకు త్రాగునీటి సౌకర్యం లేదు, సరైన వసతులు లేకపోవడంతో హై స్కూల్ విద్యార్థులు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడల వద్ద మూత్ర విసర్జన చేస్తుండడంతో పక్కనే ఉన్న తరగతి గదుల విద్యార్థులు ఆ కంపుతో చదువుపై దృష్టి సారించలేకపోతున్నారు. స్కూల్ పని వేళలు ముగిసిన తర్వాత కొందరు గోడదూకి లోపలికి వచ్చి సిగరెట్లు త్రాగడం,గుట్కాలు నమలడం, మద్యం సేవించడం చేస్తూ దేవాలయం వంటి విద్యాలయం పరిసర ప్రాంతాలను కలుషితం చేస్తున్నారు, ఇందులో హైస్కూల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు కూడా కొందరు ఉన్నట్లు సమాచారం.ఇక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సమస్యలు వర్ణిస్తే చేంతాడు అంత పొడవు అవుతాయి.కొందరు ఆకతాయిలు స్కూల్ ప్రహరీ గోడ దూకి వచ్చి వంట పాత్రలను భద్రపరిచే గది తలుపులను పాక్షికంగా ధ్వంసం చేసి,కిటికీ ఊచలను వంచి వంట పాత్రలను దొంగలించేందుకు ఇటీవల కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ప్రయత్నించారని స్కూల్ సిబ్బంది తెలియజేశారు.వాటర్ ట్యాంకు బాత్రూములకు అమర్చిన నల్లాలను సైతం ధ్వంసం చేయడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థులు ఇంటి నుండి వాటర్ బాటిల్ లలో తెచ్చుకునే మంచినీరు తప్పఇక్కడ మంచినీటి సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు.మరుగుదొడ్ల కు తలుపులు లేకపోవడంతో మలమూత్ర విసర్జనకు వెళ్లేందుకు విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.జిల్లా కలెక్టర్ వస్తున్నారంటేనే సమస్యను పరిష్కరిస్తారా? స్కూల్ ప్రాంగణంలో పిచ్చి మొక్కలు పెరిగి పాములకు ఆవాసంగా మారాయి,విద్యార్థుల తరగతి గదుల మెట్ల దగ్గర రంధ్రంలో పాము కు సంబంధించిన కుబుసం ప్రత్యక్షం కావడంతో విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. స్కూలుకు వెళ్లడానికి సైతం జంకారు, అయినా విద్యాశాఖ అధికా రులకు ఇవేమీ పట్టవు, ఇటీవల రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గత నవంబర్ నెల చివరలో కుంట్లూరు ప్రభుత్వ బడుల ఆకస్మిక పర్యటనకు వస్తున్నారనే సమాచారంతో అప్పటివరకు సమస్యపై దృష్టి సారించని అధికారులు ఆగమేఘాలపై స్కూల్ ప్రాంగణంలో గల పిచ్చి మొక్కలను చెత్తను తొలగించారు. హై స్కూల్ లో కూలిపోయిన మెట్లకు సైతం మరమ్మత్తులు చేపట్టారు. ప్రభుత్వ బడులపై పర్యవేక్షణ లేని మండల విద్యాశాఖ అధికారుల తీరు విద్యార్థులు చదువుకుంటున్న స్కూల్ ప్రాంగణంలో విష జంతువులు సంచరిస్తున్న విద్యాశాఖ అధికారులకు పట్టింపు లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. నెలకు ఒకసారి అయినా ప్రభుత్వ బడులను సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకొని పరిష్కరించవలసిన బాధ్యత మండల విద్యాశాఖ అధికారిపై లేదా అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే గాని విద్యాశాఖ అధికారులు స్పందించరా? ఇటీవల హయత్ నగర్ లోని ప్రభుత్వ హైస్కూల్లో విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా స్కూల్ ఇనుప గేటు మీద పడి ఓ బాలుడు మరణించి తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చాడు. స్కూల్ ప్రాంగణంలో విష జంతువులు సంచరిస్తూ ఏ విద్యార్థినైనా పాము కాటు వేస్తే పరిస్థితి ఏంటని,ఆకతాయిలు గోడ దూకి వచ్చి తరగతి గదులను అపరిశుభ్రం చేస్తున్న విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుట్కాలు సిగరెట్లు సేవించడం వల్ల వచ్చే అనర్థాల పై అవగాహన కల్పించి, స్కూల్ ప్రాంగణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# దారుణం.. బాలికను చంపింది కన్న తండ్రే



**సంగారెడ్డి జనవరి 21 (ప్రజా జ్యోతి) :** రాయికోడ్ మండల సంగాపూర్ గ్రామంలో ఈనెల 16వ తేదీన వైష్ణవి అనే బాలిక బావిలో అనుమానాస్పదంగా స్థితిలో చనిపోయిన ఘటనను పోలీసులు విచారించగా ఆమె కన్న తండ్రే సతీష్ హంతకుడని తేల్చారు. ఈ సందర్భంగా.. జహీరాబాద్ రూరల్ సిఐ హనుమంతు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. వైష్ణవి తండ్రి మాదుగడ్డ సతీష్ దాదాపు 12 సంవత్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన ఎరుకలి అనితను ప్రేమ వివాహం చేసుకున్నాడు. వారికి ఇద్దరు కూతుర్లు సంతానం కలిగినారు. గత ఒక సంవత్సరం నుంచి తన భార్యని అనుమానిస్తూ వేధించగా అట్టి బాధలు భరించలేక తేదీ 8 -11-2024 నాడు ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయింది. గత కొద్ది రోజుల నుంచి సతీష్ కూతుర్లు వైష్ణవి, వైషు తన తల్లి అనిత దగ్గరకు వెళ్ళిపోతామని చాలాసార్లు ఆధార్ కార్డులు, బట్టలు బస్తాలో పెట్టుకొని సంగాపూర్ చౌరస్తా కు పోతుంటే సతీష్ కు తెలవగా వారిని ఇంటికి తీసుకుని వచ్చాడు. గ్రామంలో అందరూ అతని భార్య వెళ్లిపోవడం మళ్లీ మళ్లీ వారి కూతుర్లు ఇంటి నుంచి వెళ్లడం అందరికీ తెలిసింది. అందువల్ల అందరూ అతని చూసి అతని భార్య ఎవరితోనో లేచిపోయిందని బిడ్డ వైష్ణవి కూడా పోతుందని నవ్వుకోవడం అతనికి తెలిసింది. అతని భార్యకు సంబంధించిన ఏ గుర్తులు కూడా ఊరిలో కానీ, అతని వద్ద కానీ, ఇంట్లో కాని ఉండకూడదని బిడ్డను చంపుదామని నిర్ణయించుకున్నాడు. తేదీ 9- 1- 2025 గురువారం రాత్రి వైష్ణవి, సతీష్ ఇద్దరు మాత్రమే ఇంట్లో పండుకున్నారని తెల్లవారి జామున 5 గంటలకు సతీష్ నిద్రలేచి వైష్ణవి మీ అమ్మ దగ్గరకు వదిలి పెడతానని ఆమెను తీసుకొని కేశిరెడ్డి వ్యవసాయం బావి దగ్గరికి తీసుకువస్తుండగా ఆమె ఇక్కడెక్కడికి అని అడగగా బలవంతంగా తీసుకెళ్లి నీళ్లతో ముఖం కడుక్కోమని చెప్పి నీళ్లు చల్లగా ఉన్నాయని కడుక్కోనని అనగా చెంప మీద కొట్టి గొంతు పిసికి బావిలో తోసినాడు. ఆమె బట్టల బస్తా తెచ్చి అక్కడే బావి ఒడ్డు మీద పెట్టి తిరిగి వచ్చినాడు. సతీష్ తల్లి సమ్మమ్మ వైష్ణవి కనిపించడం లేదని అడగగా ఏమి తెలువనట్లు చెప్పాడు. నువ్వు ఎప్పుడు చూసినావని సమ్మమ్మను అడగగా నిన్న మధ్యాహ్నం నుంచి కనిపించడం లేదని చెప్పి ఏమీ తెలియనట్లు తల్లితోపాటు ఊరు అంతట వెతికాడు. తేదీ 16-01-2025 నాడు ఉదయం ఎనిమిదిన్నర గంటల సమయంలో గ్రామస్తుడైన శ్రీకాంత్ ద్వారా తెలిసినది కేశిరెడ్డి వ్యవసాయ బావిలో ఆడపిల్ల శవం ఉంది అని. అప్పుడు సతీష్ ఏమి తెలవనట్లు తల్లితోపాటు వెళ్లి చూసినాడు. అప్పుడు అక్కడ అతని తల్లి, అత్తగారి బంధువులు వైష్ణవి మృతి పై సతీష్ మీద అనుమానం పడి అతనే చంపినాడు అని తిట్టినారు. ఈరోజు సతీష్ ను పట్టుకొని తమదైన శైలిలో విచారణ చేయగా అతను నేరాన్ని ఒప్పుకున్నాడు. అతని వద్ద నుంచి వైష్ణవి బస్తా, బట్టలు,ఫ్యామిలీ ఫోటో, ఆమె ఆధార్ కార్డు స్వాధీనం చేసుకున్నామని అతన్ని రిమాండ్కు తరలిస్తున్నామని తెలియపరిచారు. ఈ సమావేశంలో ఎస్సైలు నారాయణ, నికీత్, వెస్లీ, సిబ్బంది సంగారెడ్డి తదితరులు ఉన్నారు.

# మానవత్వం చాటిన బిఆర్ఎస్ నేత విగ్నేష్ గౌడ్



**చేవెళ్ల జనవరి 21(ప్రజా జ్యోతి):** ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్న కుటుంబం పట్ల బిఆర్ఎస్ నాయకుడు విగ్నేష్ గౌడ్ మానవత్వం చాటుకున్నారు. చేవెళ్ల మండలం, కమ్మేట గ్రామానికి చెందిన గొల్లగూడెం యాదయ్య యాక్సిడెంట్ లో తీవ్రంగా గాయపడి బ్రెయిన్లో బ్లడ్ ఫ్లాట్ అయ్యి పక్షవాతంతో బాధపడుతున్నారు. యాదయ్య వైద్య ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులు తమ యావదాస్తిని అమ్ముకొని చికిత్స చేయించారు. సామాజిక మధ్యమంలో ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్న కుటుంబ సభ్యుల గురించి తెలుసుకొని గొల్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు విగ్నేష్ గౌడ్ తన వంతు సహాయంగా 10 వేలు నగదును యాదయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా విగ్నేష్ గౌడ్ మాట్లాడుతూ... యాదయ్య కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని తెలిపారు. దాతలు వారి కుటుంబ సభ్యులకు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ గౌడ్, రాఘవేందర్ గౌడ్ రాఘవేందర్ పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుంటుంది వి.జగదీశ్వర్ గౌడ్




### అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు అందిస్తుందీ

**శేరిలింగంపల్లి,జనవరి 21 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరూ ఇందిరమ్మ సభలను వినియోగించుకోవాలని, వార్డు సభల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగస్వామ్యమై అర్హులకు సం క్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు.మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇందిరమ్మ సభ కార్యక్రమంలో భాగంగా మాదాపూర్ వార్డ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులతో కలిసి పాల్గొన్నా శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.మంగళవారం నుంచి నాలుగు రోజుల పాటు జరిగే వార్డు సభల్లో అర్హులైన ప్రతీ ఒక్క రికి రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఇళ్లు,రైతుభరోసా తదితర పథకాలు అందేలా ప్రతిఒక్కరు కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ పట్టణ గ్రామ సభలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని,ప్రతి వార్డ్ కార్యాలయంలో నేటి నుంచి 26వ తేదీ వరకు నిర్వహించే సభలను వినియోగించుకొని రేషన్ కార్డుల మరియు ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి పూర్తి సమాచారం తెలుసుకోవాలని సూచించారు.అర్హు లైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు అందిస్తుందని ,ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులు చేయని వారు గ్రామాల్లో 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రా మసభలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. 75 గజాల స్థలం ఉన్న ప్రతీ ఒక్కరికి ఇంటి నిర్మాణానికి ప్రభు త్వం నాలుగు విడతలుగా రూ.ఐదు లక్షలు ఇస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి రేషన్ కార్డుల జరిపై కీలక ప్రకటన చేసారని,జాబితాలో పేరు రనివారు ఆందోళన చెందవద్దని నేటి నుంచి నివహించే ఇందిరమ్మ సభల్లో అర్హులైన వారు దరఖాస్తు చేసుకోగలరు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నగేష్ నాయక్,నాయకులు నాగేశ్వరరావు,కోటేశ్వరరావు,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముస్తాఫ్,రెహ్మాన్ ,రాజు,కిట్టు,నరేష్,ప్రభు,మెయిన్,శ్రీనివాస్ గౌడ్,అంజద్,ఖాజా ,ముక్తార్,మణికప్ప, రాజేష్,శంకర్ మహిళలు శిరిరేఖ,అనిత,లక్ష్మీ,శ్రీజ రెడ్డి,ప్రేమ,సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ

### కంది మండలం , చెరియాల గ్రామసభకు హాజరైన కలెక్టర్

### సాగకు యోగ్యమైన ప్రతి ఎకరం భూమికి రైతు భరోసా

### అర్హులందరికీ సంక్షేమ పథకాలు

### గ్రామసభ లకు రాని వారు ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు

### ... జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి




**సంగారెడ్డి , జనవరి 21 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 26 నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లో అక్రమాలు జరగకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం పథకాలు అందేలా గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. మంగళవారం కంది మండలం, చెరియాల గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. గ్రామాలలో రెవిన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు , పంచాయతీ రాజ్ అధికారులతో సంయుక్త సర్వే బృందాలను ఏర్పాటు చేసి సర్వే చేసాము .సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరం భూమికి రైతు భరోసా క్రింద 12 వేలు ప్రతి ఏటా పెట్టుబడి సాయం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో సాగుకు యోగ్యం కానీ వ్యవసాయ భూముల వివరాలు జాబితా గ్రామసభలు తెలియజేయడం జరుగుతుందనితెలిపారు . ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం ఉపాధి హామీ పథకంలో 23 -2024 సంవత్సరంలో 20 రోజులు పనిచేసిన కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం ఎం పిక చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. నూతన రేషన్ కార్డుల కోసం గ్రామంలో వచ్చిన దరఖాస్తులు నమోదుచేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు . ఇందిరమ్మ ఇండ్లు ఆహారభద్రతా కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరం సాగుతుందన్నారు. గ్రామసభలో లో దరఖాస్తు చేసుకొని వారు మున్సిపల్ కేంద్రాలు ,మండల కేంద్రాలలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రజాపాలన ప్రారంభమైనప్పటినుండి ఈ కేంద్రాలు నడుస్తూనే వున్నాయనితెలిపారు . ప్రజాపాలన కేంద్రాలు నిరంతరం పనిచేస్తాయని అన్నారు . ఎటువంటి అపోహలు పడకుండా ప్రజలు గ్రామసభలు,వార్డు సభలు ,ప్రజాపాలన కేంద్రాలను వినియోగించుకోవాలని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయడం కోసం గత 15 రోజులుగా అధికారులు బృందం క్షేత్రస్థాయి పరిశీలన జరిపినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో జరిగిన పరిశీలన ప్రకారం జాబితాలు రూపొందించి గ్రామసభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారితో పాటు, అర్హత కలిగి లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుండి కూడా అర్జీలు స్వీకరించారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. వాటిని సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. పజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామ సభలలో దరఖాస్తులు జేయవచ్చని, వీలుపడని వారు ఈ నెల 26 తరువాత ఎప్పుడైనా మండల కార్యాలయాలలోని ప్రజా పాలన సేవా కేంద్రాలకు వెళ్లి సంబంధిత పత్రాలను జాతచేస్తూ దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని కలెక్టర్ క్రాంతి వల్లూరు భరోసా కల్పించారు. తహసిల్దార్ విజయలక్ష్మి , స్థానిక అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ జనవరి 21(ప్రజా జ్యోతి ):** కుత్బు ల్లాపూర్ నియో జకవర్గం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద ఇటీవల అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చేరిన మహంకాళి కృష్ణ కు 57,500/-, తడకల మంజుల కు 60,000/-, కళ్లెం రవీందర్ గౌడ్ కు 30,000/- , సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వారు పంపిణీ చేశారు.. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... నియోజకవర్గ ప్రజలకు సీఎంర్ఫ్ ద్వారా చాలా మేలు జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో కృష్ణ యాదవ్, నగేష్, మధుసూదన్ , వెంకటేశ్వర్ రెడ్డి పాటు తదితరులు పాల్గొన్నారు..

# అంతర్జాతీయ బ్లాక్ బెల్ట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన: కరాటే మాస్టర్ నవీన్




**మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 21, ప్రజా జ్యోతి:** ఈ నెల 18, 19, 20, 21, 22 తేదీలలో 5 రోజుల పాటు గచ్చిబౌలి స్టేడియం హైదరాబాదులో జరిగిన 1వ జపాన్ కరాటే అసోసియేషన్ అఫ్ ఇండియా ఇన్విటేషనల్ అంతర్జాతీయ కరాటే క్యాంప్ మరియు టోర్నమెంట్ 2025 కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన శిక్షకులు, రాపోలు సుదర్శన్ మాస్టర్, రాష్ట్రా టెక్నికల్ డైరెక్టర్ దయానంద్ అధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జపాన్ దేశం నుండి విచ్చేసిన నలుగురు కరాటే మాస్టర్లు ఇమురా, తనియామ, హిరయామ, హిరోసి మాస్టర్ల సమక్షంలో నిర్వహించిన అంతర్జాతీయ బ్లాక్ బెల్ట్ పరీక్షలో మండలంలోని బండా లింగాపుర్ గ్రామానికి చెందిన నవీన్ మాస్టర్ ఉత్తీర్ణత సాధించాడు. రాష్ట్ర ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్ చేతులమీదుగా జపాన్ పాస్పోర్ట్ బుక్ నవీన్ మాస్టర్ కు అందజేసి అభినందించారు. జిల్లా ఆర్గనైజేషన్ నుండి 2 ఇద్దరు విధ్యార్థులు, 3 ముగ్గురు మాస్టర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వివిధ దేశాలు మరియు రాష్ట్రాల నుండి 1500 మంది కరాటే క్రీడాకారులు, మాస్టర్లు ఈ బ్లాక్ బెల్ట్ పరీక్షా, శిక్షణ శిబిరం, టోర్నమెంట్ పోటీలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్, రాష్ట్ర టెక్నికల్ డైరెక్టర్ దయానంద్ మాస్టర్, జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్, కరాటే మాస్టర్లు పవణ్ కళ్యాణ్, నవీన్ , విశ్వంత్, విధ్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి ఆర్జీవన్ లో ప్రాక్టికల్ ఎగ్జామ్స్



**గోదావరిఖని , జనవరి 21(ప్రజాజ్యోతి) :** సింగరేణి ఆర్జీవన్ లో వివిధ ప్రాక్టికల్ ఎగ్జామ్స్ జరిగాయి.మంగళవారం ఆర్జీవన్ జిఎం కార్యలయంలో అసిస్టెంట్ చైన్ మెన్,హెడ్ చైన్ మెన్,మున్షి,ఆఫీస్ అటెండెంట్ ప్రమోషన్స్ కు సంబంచిన ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించారు.పరీక్షల కమిటీ మెంబర్స్ యస్.ఓ.టు జియం గోపాల్ సింగ్,పర్సనల్ డిజియం కిరణ్ బాబు,ఏరియా సర్వే అధికారి లక్ష్మి రాజు సమక్షంలో ఈ పరీక్షలను నిర్వహించారు.అసిస్టెంట్ చైన్ మెన్2 పోస్టులు,హెడ్ చైన్ మెన్1 పోస్టు,మున్షి 1పోస్టు,ఆఫీస్ అటెండెంట్ 1పోస్టుకు ప్రాక్టికల్,రాత పరీక్షలు నిర్వహించారు.ప్రమోషన్స్ కు సంబంచిన ఈ ప్రాక్టికల్ పరీక్షలు పూర్తి పారదర్శంకంగా నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

# యువ ఉద్యోగుల చేతుల్లో సింగరేణి భవిష్యత్



## సింగరేణి అర్జీవన్ జిఎం లలిత్ కుమార్

**గోదావరిఖని , జనవరి 21(ప్రజాజ్యోతి) :** సింగరేణి భవిష్యత్తు యువ ఉద్యోగుల చేతుల్లో ఉందని సింగరేణి ఆర్జీవన్ జయం లలిత్ కుమార్ అన్నారు. మంగళవారం ఆర్జీవన్ ఏరియాలో 16 మందికి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందజేశారు.ఆర్జీ1 జియం కార్యలయంలో జరిగిన కార్యక్రమానికి జియం లలిత్ కుమార్ హాజరై మెడికల్ ఇన్ వాలిడేషన్,చనిపోయిన ఎన్ సి డబ్ల్యూ ఏ ఉద్యోగుల డిపెండెంట్స్ 16 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ వీరిలో 11 మంది పురుషులు,6గురు మహిళలకు కారుణ్య నియామక ఉద్యోగ ఉత్తర్వులు అందజేసినట్లు తెలిపారు.సిఅండ్ఏం.డి ఎన్. బలరాం చొరవతో త్వరితగతిన కారుణ్య నియామక ఉత్తర్వులు అందిస్తున్నట్లు చెప్పారు.మెడికల్ బోర్డ్ కు దరఖాస్తు చేసున్న వారు వెంటనే ఆన్ ఫిట్ అవటం ఆ వెంటనే వారి కుటుంబ సభ్యులలో డిపెండెంట్ కింద పోస్టింగ్ వెంటనే ఇస్తున్నట్లు పేర్కొన్నారు.వీరికి ఆర్ జి 1 ఏరియాలో పోస్టింగ్ ఇచ్చామని,జాయిన్ అవుతున్న ఉద్యోగులు ఇప్పటి పరిస్థితులకు అనుకూలంగా పని నైపుణ్యాన్ని మెరుగుపరచుకావాలని,కంపెనీ పురోభివృద్ధికి పాటుపడాలని సూచించారు.ప్రతి ఒక్కరు కూడా పనియే ప్రత్యేక్ష దైవంగా భావించి తమ విధులకు హాజరు కావాలని,ఉద్యోగ అవకాశం కల్పించిన తల్లి,తండ్రులను గౌరవించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జియం గోపాల్ సింగ్,డిజియం పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు,సిఏంఒఏఐ ప్రతినిధి క్రాంతి,ఎఐటియుసి నాయకులు రంగు శ్రీను,ఏరియా ఇంజనీర్ డివి రావు,ఎజి యం ఐఇడి అంజనేయులు,ఎన్విరాన్ మెంట్ అధికారి అంజనేయ ప్రసాద్,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,సీనియర్ పిఒలు శ్రావణ్ కుమార్,హనుమంతరావు,జి.యం ఆఫీస్ ప్రతినిధి రాజు,సంతోష్ పాల్గొన్నారు.

# అర్హులందరికి సాచురేషన్ పద్ధతిలో ప్రభుత్వ పథకాల అమలు.





## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష..

**పెద్దపల్లి / సుల్తానాబాద్ జనవరి 21(ప్రజా జ్యోతి):** ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన కార్యక్రమాలను అర్హులందరికీ సాచురేషన్ పద్ధతిలో అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జూలపల్లి మండలం చీమల పేట గ్రామంలో 4 నూతన కార్యాక్రమాల అమలు పై నిర్వహించిన గ్రామ సభలో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న 4 కార్యక్రమాలను అర్హులైన లబ్దిదారులకు సాచురేషన్ పద్దతిలో పారదర్శకంగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. రైతు భరోసా పథకం కింద వ్యవసాయ యోగ్యమైన పూర్తి భూమి ఎకరానికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అన్నారు.గ్రామంలో రైతు రుణమాఫీ జరిగిన రైతులు, సన్న రకం పంటకు బోనస్ వచ్చిన రైతుల వివరాలను సైతం అంటించామని అన్నారు. చీమల పేట గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మార్గదర్శకాల ప్రకారం వ్యవసాయ భూమి లేని 24 రైతు కుటుంబాలను గుర్తించామని, వీరికి 12 వేల రూపాయలు రెండు విడతల్లో జమ చేయడం జరుగుతుందని, దీనికి సంబంధించి జాబితా గ్రామంలో ప్రదర్శించామని, ఏదైనా అభ్యంతరాలు ఉన్నా, ఇంకా అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని పరిశీలించి అమలు చేయడం జరుగుతుందని అన్నారు. 2023 లో వచ్చిన ప్రజా పాలన దరఖాస్తులు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు, మీ సేవా దరఖాస్తులను క్రోడీకరించి గ్రామంలో 66 మంది రేషన్ కార్డుల కొత్తగా అందించేందుకు జాబితా సిద్ధం చేశామని, ఈ జాబితాను ప్రజలు పరిశీలించే అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని, రేషన్ కార్డులకు అర్హులు ఇంకా ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలన లో వచ్చిన ఇందిరమ్మ ఇండ్లు దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే వివరాలను పరిశీలించి గ్రామంలో ఇండ్ల స్థలం ఉన్న 151, ఇండ్ల స్థలం లేని 13 మాది అర్హులను ఎంపిక చేశామని అన్నారు. వితంతువులు, దివ్యాంగులు, అత్యంత నిరుపేదలు ప్రాధాన్యతగా జాబితా సిద్ధం చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోకపోతే దరఖాస్తు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ 10 లక్షల కు పెంపు , గృహ జ్యోతి, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి 4 కొత్త కార్యక్రమా లను విజయవంతంగా అమలు చేశామని, అదేవిధంగా రెండవ సంవత్సరం ప్రారంభంలోనే మరో నాలుగు నూతన కార్యక్రమాలు అమలుకు కార్యాచరణ చేపట్టామని అన్నారు. పేదల పై ఎటువంటి భారం వేయకుండా సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. గతంలో వడ్ల అమ్ముకునే సమయంలో రైస్ మిల్లర్ల వద్ద కటింగ్ సమస్యలు ఉండేవని, మన ప్రభుత్వంలో ఎక్కడ కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు చేసి 48 గంటలలో రైతుల ఖాతాలో నిధులు జమ చేసామని అన్నారు. వానాకాలం పంటలో సన్న రకం ధాన్యం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందజేశామని అన్నారు. గతంలో పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందిస్తామని మోసం చేసినప్పటికీ, మన ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కార్యాచరణ ప్రారంభించిందని అన్నారు. రైతు కూలీల గురించి ఆలోచించి ప్రభుత్వం రెండు విడత లలో 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. చీమల పేట గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రజాప్రతినిధులకు తప్ప మిగిలిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందేలా చర్యలు చేపట్టామని అన్నారు. చీమల పేట గ్రామంలో 200 పై చిలుకు రైతులకు 2 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్, మండల ప్రత్యేక అధికారి శంకర్, మండల పంచాయతీ అధికారి అనిల్ రెడ్డి, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు..

## ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు




**సుల్తానాబాద్ జనవరి 21(ప్రజా జ్యోతి) :** అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామంలో మంగళవారం జరిగిన ప్రజా పాలన గ్రామసభకు ఎమ్మెల్యే విజయరమణ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..ప్రజాపాలన గ్రామసభల్లో చదివిన జాబితాల్లో వివిధ పథకాల కింద పేర్లు రాని అర్హులు మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అధికారులు దరఖాస్తులపై తక్షణమే విచారణ జరిపి వారిని ఎంపిక చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే విజయరమణ రావు స్పష్టం చేశారు.దరఖాస్తుదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. గత బీఆర్ఎస్ సర్కార్ పదేళ్ల తమ పాలనలో ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందించిన పాపాన పోలేదని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు దశల వారిగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, రూ. 500 లకే వంట గ్యాస్, రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ. 10 లక్షలకు పెంపు, ఇండ్లకు ఉచిత కరెంటు వంటి పథకాలను ఇప్పటికే అమలు చేయడం జరిగిందని, ప్రస్తుతం కొత్తగా ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద నెలకు రూ1 వెయ్యి చొప్పున వారి ఖాతాల్లో జమ, పంటలకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా పెంపు వంటి సంక్షేమ పథకాలను ఈనెల 26 నుండి అందించడం జరుగుతుందని చెప్పారు. పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ఉంటుందన్నారు. ఈ విషయంలో ఎలాంటి అవినీతికి, అనుమానాలకు తావు లేకుండా ప్రక్రియ పూర్తి చేయాలని ఎమ్మెల్యే గారు అధికారులను ఆదేశించారు. తమ ప్రభుత్వం ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ, సన్నవడ్ల కు రూ.500ల చొప్పున బోనస్ ఇచ్చి రైతులకు అండగా నిలిచిందని అన్నారు. ఇలాంటి ఏ సంక్షేమ పథకాన్ని కూడా అమలు చేయని బీఆర్ఎస్ రైతు దీక్షల పేరిట మొసలి కన్నీరు కారుస్తోందని ఎమ్మెల్యే విజయరమణ రావు గారు ధ్వజమెత్తారు. 10 ఏళ్ల పాటు ప్రజలను మభ్యపెట్టి, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి అధోగతి పాలు చేసిన ఆ పార్టీ అగ్రనాయకత్వం ఆత్మ పరిశీలన చేసుకోకుండా ఆందోళనలు చేయడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గొల్లపల్లి గ్రామంలో తాను ఇచ్చిన హామీ మేరకు సిసి రోడ్లను నిర్మిస్తున్నామని, గ్రామానికి త్వరలోనే బస్సు సౌకర్యం కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, దాన్నాయక దామోదర్ రావు , చిలుక సతీష్, జాని, శ్రీగిరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బండారి రమేష్, పన్నాల రాములు, సంపత్ రావు, సందీప్, రాజు, రాజీ రెడ్డి, ఎంపీడీవో దివ్యదర్శనరావు తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రుక్మాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ లో క్రాఫ్ట్ మేలా



**చొప్పదండి ,జనవరి 21 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం రుక్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం క్రాఫ్ట్ మేలా నిర్వహించారు. లో కాస్ట్ నో కాస్ట్ వ్యర్థ పదార్థాలతో ఉపయోగపడే వస్తువులను విద్యార్థులతో తయారు చేయించారు. విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఈ మేళ నిర్వహించారు. మేళాను సందర్శించేందుకు గ్రామస్తులు, మహిళా గ్రూపు సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. మనుషులు నిత్యజీవితంలో ఉపయోగించే వస్తువులన్నింటినీ విద్యార్థులు తమ ఆలోచనలతో లో కాస్ట్ నో కాస్ట్ మెటీరియల్ తయారు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పసుపు నూరి శ్రీధర్, ఉపాధ్యాయులు గట్టు శ్రీవారి మాధవరపు శారద, సముద్రాల అంజయ్య, సంఘం పట్ల సురేందర్, బండ పల్లి మల్లికార్జున్, ఋష్యేంద్రమని ఇందిర, ప్రదం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ కమ్యూనిటీ ఇన్స్పెక్టర్ మొబలైజర్ ముద్దసాని రేఖ, మహిళా గ్రూప్ సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారంటీలు






## మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు

**సుల్తానాబాద్ జనవరి 21(ప్రజా జ్యోతి)** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు వర్తిస్తాయని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలో ప్రారంభమైన వార్డు సభలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతున్నారని గతంలో మహిళకు రాష్ట్రమంతటా ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను అందించారని ప్రస్తుతం ఇందిరమ్మ గృహాలు రేషన్ కార్డు తో పాటు రైతు భరోసా సంక్షేమ పథకాలకు వార్డు సభలు నిర్వహిస్తూ సభలలో దరఖాస్తులు స్వీకరించి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. వార్డు సభలను ప్రజలు సద్వినియోగం చేసుకొని తాము అర్హత ఉన్న ప్రతి పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.వార్డు సభకు వివిధ కారణాల చేత అందుబాటులో లేనివారు తిరిగి తాసిల్దార్, ఎంపీడీవో కార్యాలయంలో సైతం తమ దరఖాస్తులను అందించవచ్చునని ఇది నిరంతర ప్రక్రియ అని ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు సంక్షేమ పథకాన్ని అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని పేర్కొన్నారు. అనంతరం పలువు లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమాలలోతహసీల్దార్ మధుసూదన్ రెడ్డి,జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, ఆయ వార్డు కౌన్సిలర్లు మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్, సిబ్బందితోపాటు లబ్ధిదారులు పలువురు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలో విద్యార్థుల ప్రతిభ




## అభినందించిన ప్రిన్సిపాల్ వేణు

**కొడిమ్యాల,జనవరి 21,(ప్రజాజ్యోతి):** రాష్ట్రస్థాయి మహిళ క్రికెట్ పోటీలో కొడిమ్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారు.హైదరాబాద్ లో జరిగిన U-19 మహిళ క్రికెట్ విభాగంలో సెకండ్ ఇయర్ విద్యార్థులు చొక్కాల వైష్ణవి,సామల పూజ,మచ్చ నవిత ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి క్రికెట్ ఆడి ఉత్తమ ఆట ప్రతిభను కనపర్చడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ వేణు అభినందించి 'స్టేట్ పార్టిసిపేట్ సర్టిఫికెట్' అందించడం జరిగింది .కార్యక్రమంలో ఇంచార్జ్ పిడి బండ్ల భాస్కర్,కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా అర్హులకు సంక్షేమ పథకాలు మట్టా.





**సత్తుపల్లి జనవరి21 ప్రజా జ్యోతి.:** పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని,రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గంగారం, తుంబూరు, కిష్టారం, సదా శివునిపాలెం,పట్టణంలో జరిగిన గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసమే ఏర్పడిందని, పేదలు ఎన్నుకున్న పార్టీ అని, కచ్చితంగా అర్హులైన ప్రతినిరుపేదకు సంక్షేమ పథకం అందించటమే మా ధ్యేయం అని అన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని,ఈ పథకాలు కొనసాగుతాయని ఎవరికైనా సంక్షేమాలు అందని వారికి మళ్ళీ అప్లై చేసుకొని పొందాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే నిరుపేదల పార్టీ అని, నిరుపేదల అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, గతంలో కూడా కాంగ్రెస్ పార్టీ టైమ్ లోనే ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేసామని, రేషన్ కార్డులు ఇప్పటి వరకు పేర్లు కూడా యాడ్ చేశామని, ఇంకా కొత్త కార్డులు కావలసిన వారికి గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రాజేందర్ గౌడ్, తాసిల్దార్ యోగేశ్వరరావు, ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు, ఎంపీ ఓ కృష్ణ, మున్సిపల్ కమిషనర్ మందా రవిబాబు,గ్రామ కార్యదర్శులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్, కమల్ భాష, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి, రఫీ, వంగారి రాకేష్, యూనిస్, కాంగ్రెస్ నాయకులుకోలగట్ల చెన్నకేశవరావు,కావేరి అప్పారావు,బండారు మారేష్,బత్తుల నారాయణ, సుభాని,జవహర్లాల్, కొండపల్లి మహేష్,వనపర్తి మోహన్రావు,నడ్డి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# డిప్లొమా ఫలితాల్లో యస్.బి.ఐ.టి విద్యార్థుల విజయ దుందుభి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** నిన్న స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారు ప్రకటించిన డిప్లొమా ఫస్ట్ సెమిస్టర్ ఫలితాలలో యస్.బి.ఐ.టి. కళాశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమమైన ఫలితాలను సాధించారు. సి.యస్.సి. విభాగము నుండి 4 గురు, ఈ.సి.ఈ., విభాగము నుండి 3 గురు, ఈ.ఈ.ఈ. నుండి 2 విద్యార్థులు 9.8 మార్కులు సాధించారు. సి.యస్.సి. నుండి 11 మంది, ఈ.సి.ఈ., నుండి 7 గురు, ఈ.ఈ. ఈ. నుండి 4 గురు విద్యార్థులు 9.5 మార్కులు సాధించారు.ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాఎం జి. ధాత్రి, ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాఎం ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, డా? యస్. శ్రీనివాసరావు, ఏ.ఒ. జహారుద్దీన్ మరియు అధ్యాపకులు అభినందనలు తెలియజేసారు.

# మంగళవారం నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ .. సూరంశెట్టి కిషోర్

**మధిర ఆర్సి ప్రజా జ్యోతి :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ప్రజా సంక్షేమ పథకాలలో భాగంగా ఈరోజు నుంచి మధిర మండలంలో పట్టణంలో గ్రామ సభల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుంది ఈ గ్రామ సభలో అందరూ కలిసి చర్చించి గ్రామంలో అర్హులకు అందించే సంక్షేమ పథకాలు అందరికీ అందేలా ఈ అవకాశం ప్రతి ఒక్కరూ వినియోగించుకోనెల కాంగ్రెస్ నాయకులు దగ్గర ఉండి పర్యవేక్షించాలి అని మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ అన్నారు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ మొదలవుతుంది వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎలాంటి షరతులు లేకుండా ఎకరానికి 12 వేల రూపాయలు రాష్ట్రంలోని భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి 12 వేలు రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డు ఇస్తుంది మంగళవారం నుండి మొదలుకానున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గ్రామసభల్లో నిష్పక్షపాతంగా పారదర్శకంగా ఎంపిక చేస్తారు

# విద్య అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## ఐఐటి, జేఈఈ ప్రవేశాల ఆన్లైన్ కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థినులకు నిపుణులతో గైడెన్స్ అందించాలి

## కళాశాల ప్రాంగణంలో ప్రతి బ్యాచ్ కు గుర్తుగా మొక్కలు నాటాలి

## డా. బి.ఆర్. అంబేద్కర్ సెంటినరీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రజెంట్ ప్రజా జ్యోతి :** విద్యార్థినులు విద్యావకాశాలను పూర్తి స్థాయిలో సద్వి నియోగం చేసుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, స్థానిక డా. బి. ఆర్. అంబేద్కర్ సెంటినరీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. కళాశాలలో డిజిటల్ ల్యాబ్ లో ఆన్ లైన్ ద్వారా ఐఐటి, జేఈఈ వంటి వివిధ పోటీ పరీక్షలకు అందిస్తున్న శిక్షణను పరిశీలించి, కళాశాలలో మౌళిక సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఐఐటి, జేఈఈ ప్రవేశాలపై ఆన్లైన్ కోచింగ్ తో పాటు వివిధ కెరియర్ గైడెన్స్ పై విద్యార్థులకు నిపుణులచే అవగాహన కల్పించాలని, అదే విధంగా పోటీ పరీక్షలకు అందిస్తున్న శిక్షణలో కూడా నిపుణులను ఏర్పాటు చేసి పిల్లలకు మెరుగైన అవగాహన అందేలా చూడాలని తెలిపారు. కళాశాలలో మౌళిక సదుపాయాల కల్పన విషయంలో కావాల్సిన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. టాయిలెట్లు సరిపోను ఉన్నట్లు, త్రాగునీటికీ ఇబ్బంది లేదని, కిచెన్ రూమ్ వర్షానికి కురుస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. కళాశాలలో జిమ్ సామాగ్రి నీడలో ఏర్పాటు చేయాలని, పిల్లలు వినియోగించుకునేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. కళాశాల కాంపౌండ్ చుట్టూ గ్రీనరీ ఉండే విధంగా మొక్కలు నాటాలని, ప్రతి విద్యార్థుల బ్యాచ్ కు గుర్తుగా కిచెన్ గార్డెన్ లో మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కళాశాలలో ఎక్కడైనా విద్యుత్ లూజ్ వైర్లు ఉంటే గుర్తించి పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. కళాశాలలో చేపట్టాల్సిన మరమ్మత్తులు, సౌకర్యాల విషయమై ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఆడపిల్లలకు గతంలో చదువుకునే అవకాశం ఉండేది కాదని, ప్రస్తుతం ఉన్న విద్య అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని కలెక్టర్ సూచించారు.మనం నిర్దేశించుకున్న లక్ష్యాన్ని ప్రతి రోజు గుర్తుకు తెచ్చుకోవాలని, జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగిన తర్వాత మనం మరో 10 మందికి మార్గదర్శనం చేస్తూ, వారు ఎదిగేలా సహాయ సహకారాలు చేయాలని అన్నారు . మంచి ఆహారం తీసుకుంటు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం కలెక్టర్, శిక్షణా సహాయ కలెక్టర్ లు విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.జిల్లా కలెక్టర్ తనిఖీ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి, అధ్యాపకులు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలుకు పారదర్శకంగా అర్హుల ఎంపిక.




## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## పథకాల అమలు నిరంతర ప్రక్రియ

## నూతన కార్యక్రమాల లబ్ధిదారుల జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి

## ఖమ్మం రూరల్ మండలం గోళ్ళపాడు గ్రామం, ఖమ్మం నగరం 6వ డివిజన్ లో నిర్వహించిన గ్రామ వార్డు సభలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ప్రభుత్వ పథకాల అమలుకు పారదర్శకంగా అర్హులను ఎంపిక చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం గోళ్ళపాడు గ్రామం, ఖమ్మం నగరం 6వ డివిజన్ లో నాలుగు నూతన పథకాల అమలుపై నిర్వహించిన గ్రామ/ వార్డు సభలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వం నూతనంగా అమలు చేయనున్న నాలుగు పథకాల అర్హుల ప్రాథమిక జాబితాను పరిశీలించి చేర్పులు, మార్పులు ఏవైనా ఉంటే చర్చ పెట్టుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, నూతన రేషన్ కార్డుల మార్గదర్శకాలను గ్రామ వాట్సప్ గ్రూపులు, న్యూస్, అధికారుల ద్వారా తెలియజేశామని అన్నారు.4 నూతన కార్యక్రమాలకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలన చేసి లబ్ధిదారుల యొక్క ప్రాథమిక జాబితా గ్రామసభలలో పెడుతున్నామని, ఎక్కడ ఎటువంటి దాపరికాలు లేకుండా, పూర్తి పారదర్శకంగా ప్రజలకు తెలిసేలా పథకాల అమలు ఉంటుందని, జాబితాలో అనర్హులు ఎవరైనా ఉంటే వివరాలు అందించాలని మళ్లీ విచారణ చేయిస్తామని అన్నారు. ప్రాథమిక జాబితాలో అర్హులు ఎవరైనా లేని పక్షంలో గ్రామ సభలలో లేదా ఎంపీడీవో కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయాలలో ఉన్న ప్రజా పాలన కేంద్రాలలో మళ్లీ దరఖాస్తులను తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఆ దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి పథకాల లబ్ది చేకూరుస్తామని అన్నారు. గ్రామ సభ/వార్డు సభల వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేసినట్లు, జాబితా లో పేర్లు సరిచూసుకోనుటకు, జాబితాలో పేర్లు లేని వారికి దరఖాస్తు పెట్టుకొనుటకు అధికారులు సహకరిస్తారని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం గ్రామ సభలలో పెట్టిన జాబితా, ప్రాథమిక జాబితా మాత్రమేనని తుది జాబితా కాదని, ప్రజలు ఎవరు ఆందోళన చెందకుండా ఉండాలని, పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని, అర్హులందరికీ పథకాలు అందుతాయని కలెక్టర్ అన్నారు.

ఈ సమావేశంలో ఖమ్మం రూరల్ మండల ప్రత్యేక అధికారిణి/జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ కుమార్, ఏపీఎం శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన అందరికీ లబ్ధి చేకూర్చాలి

## నగర మాజీ అధ్యక్షులు వడ్డెం విజయ్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** అర్హులైన వాళ్ళు అందరికీ ఇల్లు రేషన్ కార్డులు ఇవ్వాలి మంగళవారం నుండి జరిగే గ్రామ సభల్లో ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లో రేషన్ కార్డులు,ఇళ్ల స్థలాలు ఉన్నా వాళ్ళకి ఇల్లు, స్థలాలు లేని వాళ్ళకి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. దానిలో భాగంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అర్హత ఉన్నవారికి అందరికీ ఈ లబ్ధి చేకూరే విధంగా చూడాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఆ శాఖకు సంబంధించిన అధికారులను ఖమ్మం తెలు గుదేశం పార్టీ పార్లమెంటు అడక్ కమిటీ సభ్యులు నగర మాజీ అధ్యక్షులు వడ్డె. విజయ్ కోరారు. ఈ అవకాశాన్ని 60 డివిజన్లోని ప్రజలు గ్రామ సభలో పాల్గొని దానికి సంబంధించిన అధికారులను కలవమని విజ్ఞప్తి చేశారు.

# పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** పభుత్వ పథకాలకు లబ్దిదారుల ఎంపిక కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు కొనసాగుతున్న నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని గ్రామ సభల వద్ద శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా స్దానిక పోలీసులు ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మంగళవారం పలు గ్రామ సభలు సందర్శించి స్దానిక బందోబస్తు నిర్వహిస్తున్న ఎస్ హెచ్ ఓ లు , సెక్టార్ పోలీస్ ఆఫీసర్లతో మాట్లాడారు. ఖమ్మం నియోజకవర్గం పరిధిలోని మంచుకొండ, మధిర నియోజకవర్గం పరిధిలోని నాగులవంచ, పాలేరు నియోజకవర్గం పరిధిలోని మధులపల్లి గ్రామ సభలను సందర్శించి ఏలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా వుండాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఏదైన సమస్యలకు వెంటనే హాజరు కావాలని ఆదేశించారు.

# సీతారామప్రాజెక్ట్ కెనాల్ నిర్వాసితరైతు లకు పరిహారం.

## ప్రజా ప్రభుత్వంలో రైతులే రాజులు.

## ఎమ్మెల్యే మలోత్ రామదాసు నాయక్.



**కారేపల్లి, జనరల్ 21, ప్రజా జ్యోతి:** సీతారామఎత్తిపోతల పథకంలో భాగంగా లింకు కెనాల్ నిర్మాణంలో సింగరేణి మండల పరిధిలో భూములు కోల్పోతున్న రైతులకు రైతు సోదరులకు ఎకరాకు 21 లక్షలు చొప్పున పరిహారం మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సీతారామప్రాజెక్ట్ లింక్ కెనాల్ నిర్మాణంలో సింగరేణి మండల పరిధిలోని రైతు సోదరులకు చెందిన భూములు కోల్పోవడంతో భూ నిర్వాసితులకు చరిత్రలోఎన్నడూ లేనివిధంగా పరిహారాన్ని ప్రభుత్వం ప్రకటించిందనీ తెలిపారు. ఎల్లప్పుడు నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉంటానని, అభివృద్ధి, సంక్షేమం, పారిశ్రామిక అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్ని నిధులైన మంత్రులసహకారంతో తీసుకువచ్చేందుకు తానుఎల్లప్పుడు ముందువరుసలోఉంటానని తెలిపారు,

# కళాశాల విద్యార్థులకు రాగిజావ పంపిణి.




**సత్తుపల్లి జనవరి21 ప్రజా జ్యోతి. :**తెలంగాణ ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు రాగిజావను పంపిణీ చేశారు. మార్చి నెలలో పబ్లిక్ పరీక్షలు రాసేందుకు విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలని, దృఢత్వం కోసం ఈ రాగిజావను అప్పుడే చేశారు. ఈరోజు నుంచి మార్చి 5వ తేదీ వరకు ఈ పంపిణీ కార్యక్రమం నిరంతరంగా ఉంటుందని ప్రిన్సిపాల్ డాక్టర్ బి భాగ్యలక్ష్మి తెలిపారు. దీని వలన విద్యార్థులకు ఆరోగ్యంగా, బలంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు లలితమ్మ,ప్రమీల, వనజారాణి,కల్పన,సత్యనారాయణ ,కృష్ణవేణి, వెంకటేశ్వర్రావు,జాబిన, సంధ్యారాణి, ప్రియాంక,వెంకటేశ్వర్లు,సీత, సౌజన్య,విద్యార్థులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాద బాధితునికి ఆర్థిక సహాయం చేసిన గౌసుద్దీన్.



**కారేపల్లి, జనవరి 21, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రానికి చెందిన షేక్ జాఫర్ జామై మసీదులో మోజన్ గా పనిచేస్తున్నడు గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. క్షతగాత్రుడు మంగళవారం ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న బి ఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ 5000 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఖలీలుల్లా ఖాన్, సద్దాం హుస్సే న్, అబ్దుల్, వాహెబ్, ఫిరోజ్, యాకూబ్, పాష తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే కేంద్ర బడ్జెట్ 2025తో యువతకు ఉద్యోగాలు

**న్యూఢిల్లీ :** మరికొన్ని వారాల్లో కేంద్ర బడ్జెట్ 2025-26 రానుంది. ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈసారి కేంద్ర బడ్జెట్ ప్రకటనలో కీలక విషయాలు ప్రస్తావించనుంది. ముఖ్యంగా సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ మానుఫ్యాక్చరింగ్ ఎకోసిస్టమ్‌పై ప్రత్యేక ఫోకస్ పెట్టింది. ఈ మేరకు తాజాగా సోషల్ మీడియాలో ఆర్థిక మంత్రిత్వ శాఖ ఓ పోస్ట్ పెట్టింది. అందులో సెమీకండక్టర్స్, డిస్‌ప్లే మాన్యుఫ్యాక్చరింగ్ ఎకోసిస్టమ్ అభివృద్ధి కోసం.. ప్రోగ్రామ్ సెమీకండక్టర్ ప్యాకేజింగ్, సెమీకండక్టర్ డిజైనింగ్ కంపెనీలకు మద్దతు అందించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొంది. 2021, డిసెంబర్ 15వ తేదీన ఆమోదించబడిన సెమికాన్ ఇండియా ప్రోగ్రామ్ ప్రపంచ సెమీకండక్టర్ పరిశ్రమలో భారత్ స్థానాన్ని బలోపేతం చేయడంలో గణనీయమైన పురోగతి సాధించింది. ఇందులో కేంద్ర ప్రభుత్వం 16 సెమీకండక్టర్ డిజైన్ కంపెనీలకు, ఐదు సెమీకండక్టర్ ప్రాజెక్టులను ఆమోదించింది. ఈ ప్రాజెక్టులు మొత్తం రూ. 1.52 లక్షల కోట్ల పెట్టుబడిని ఆకర్షిస్తాయని అంచనా. అంతేకాకుండా, దేశ యువతకు ఈ ప్రాజెక్టుల ద్వారా దాదాపు 25 వేల ప్రత్యక్ష ఉద్యోగాలను, మరో 60 వేల పరోక్ష ఉద్యోగాలను సృష్టిస్తాయని అంచనా వేస్తున్నారు. ఇది దేశ సాంకేతిక శ్రామికశక్తిని పెంచడంలో కీలక మైలురాయిగా మారనుంది. సెమీకండక్టర్ల ప్యాకేజింగ్, డిజైనింగ్‌లో పాల్గొన్న కంపెనీలకు ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలను అందించడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. సెమీకండక్టర్స్, డిస్‌ప్లే తయారీకి భారత్‌ని గ్లోబల్ హబ్‌గా మార్చడం ఈ కార్యక్రమం




ప్రధాన లక్ష్యం. ఇది విస్తృత ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం పురోగతికి కూడా దోహదపడనుంది. ఎలక్ట్రానిక్స్ రంగంలో ప్రొడక్షన్-లింక్డ్ ఇన్సెంటివ్ పథకం కింద రూ. 6.14 లక్షల కోట్ల విలువైన ఉత్పత్తిని, రూ. 3.12 లక్షల కోట్ల ఎగుమతులు చేసింది. ఇది ఈ రంగంలో 1.28 లక్షలకు పైగా ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టించింది. అంతేకాకుండా ఈ పథకం ప్రపంచ ఎలక్ట్రానిక్స్ తయారీ పవర్‌హౌస్‌గా భారత్‌ని బలోపేతం చేసింది. మునుముందు విక్షిత్ భారత్ సాధించడంలో కన్వర్జెన్స్, కమ్యూనికేషన్స్, బ్రాడ్‌బ్యాండ్ టెక్నాలజీస్ సాంకేతికతలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆశా భావం వ్యక్తంచేసింది. బలమైన పాలసీ ఫ్రేమ్‌వర్క్, పెట్టుబడులతో.. ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ తయారీలో అగ్రగామిగా భారత్ ఎదగనుందని, ప్రపంచ సరఫరా చైన్‌కు, ఆర్థిక వృద్ధిని పెంపొందించడంలోనూ గణనీయంగా దోహదం చేయస్తుందని పేర్కొంది.

# మెగా ర్యాలీలతో హోరెత్తనున్న బీజేపీ ప్రచారం

**న్యూఢిల్లీ:** గెలుపే లక్ష్యంగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పావులు కదుపుతున్న భారతీయ జనాతా పార్టీ భారీ ర్యాలీలకు సిద్ధమవుతోంది. ప్రచారానికి మరో రెండు వారాలు మాత్రమే మిగిలి ఉండటంతో హేమాహేమీలు ప్రచారరంగంలోకి దిగుతున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, మనోహర్ లాల్ ఖట్టర్, నితిన్ గడ్కరి తదితత ప్రముఖులు సుడిగాలి ప్రచారం సాగించను న్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం ఢిల్లీలో ప్రచారాన్ని తారాస్థాయికి తీసుకెళ్లనున్నారు. యోగి అదిత్యనాథ్, పుష్కర్ సింగ్ ధామి, హిమంత బిస్వా శర్మ తదితరులు ప్రచారంలోకి దిగుతున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జనవరి చివరి వారంలో మూడు నుంచి నాలుగు ర్యాలీల్లో పాల్గొంటారు. పూర్వాంచల్ ఓటర్లను ఆకట్టుకునేందుకు జనవరి 23 నుంచి వరుస ర్యాలీల్లో యోగి ఆదిత్యనాథ్ దిగుతున్నారు. కిరారి, ఔటర్ ఢిల్లీ, కేశవ్ పూరమ్,



వాయవ్య ఢిల్లీ, షహదర, కరోల్ బాగ్, నజఫ్‌గఢ్, మెహ్రౌలి, సౌత్ ఢిలలీ, మయూర్ విహార్ సహా పలు ప్రాంతాల్లో 14 ర్యాలీల్లో ఆయన పాల్గొంటారు. పూర్వాంచల్ ప్రముఖ నేతలైన రవి కిషన్, మనోజ్ తివారి, సమ్రాట్ చౌదరి, గిరిరాజ్ సింగ్ సైతం 23న పలు ర్యాలీల్లో పాల్గొంటారు. పూర్వాంచల్ ఓటర్లు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో బీజేపీ బైక్ ర్యాలీలు కూడా నిర్వహించనుంది. బీజేపీ ఇప్పటికే 2,500 చిన్న చిన్న సమావేశాలు, డ్రాయింగ్ రూమ్ సమావేశాలు నిర్వహించింది. మకర సంక్రాతి రోజున 50 బైఠక్‌లు (మీటింగ్స్) నిర్వహించింది. బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే కలిగే ప్రయోజనాలు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి ఆ పార్టీ తీసుకువెళ్తోంది. పూర్వాంచల్ ఓటర్లు దాదాపు 50 శాతం మంది ఢిల్లీలో ఉన్నట్టు అంచనా వేస్తున్న కమలనాథులు ప్రధానంగా ఆ ఓట్లపై దృష్టిసారిస్తున్నారు. పూర్వాంచల్ నుంచి వచ్చి మురికివాడల్లో ఉంటున్న ప్రజలను ఆకర్షించే ప్రయత్నాలు ముమ్మరంగా సాగిస్తున్నారు. కాగా, ప్రధానమంత్రి మోదీ మంగళవారంనాడు 'మేరా బూత్ సబ్సే మజబూత్' ప్రోగ్రాంతో ఆన్‌లైన్‌లో బీజేపీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

# గరియాబంద్‌లో భారీ ఎన్‌కౌంటర్

ఛత్తీస్‌గఢ్ గరియాబంద్‌లో జరిగిన ఎన్‌కౌంటర్ ఇప్పటి వరకు 20 మంది మావోయిస్టులు మృతి చెందారు. ప్రస్తుతం సంఘటనా స్థలంలో ఇంకా ఎన్‌కౌంటర్ కొసాగుతున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఎన్‌కౌంటర్‌లో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. జిల్లాలోని కుల్హాది ఘాట్‌లోని అటవీ ప్రాంతాన్ని వెయ్యి మందికిపైగా భద్రతా బలగాలు అన్ని వైపులా చుట్టుముట్టాయి. అటవీ ప్రాంతంలో 60 మందికిపైగా మావోయిస్టులు అక్కడ దాక్కుట్లు సమాచారం మేరకు బలగాలు ఆపరేషన్ నిర్వహించాయి. ఎన్‌కౌంటర్‌లో ఓ జవాన్‌ను గాయపడ్డాడు. గాయపడ్డ జవాన్‌ను విమానంలో రాయ్‌పూర్‌కు తరలిస్తున్నారు. ఇప్పటి వరకు 16 మంది నక్సల్స్ మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు రాయ్‌పూర్ జోన్ ఐడీ అమ్రేష్ మిశ్రా తెలిపారు. సంఘటనా స్థలంలో ఏకే 47, ఎస్ఎల్ఆర్, ఇన్సాస్ తదితర ఆటోమేటిక్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ప్రస్తుతం సెర్చ్ ఆపరేషన్ జరుగుతుందన్నారు. మెయిన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుల్హాది ఘాట్ ప్రాంతంలో ఆదివారం రాత్రి నుంచి భద్రతా దళాలు, నక్సలైట్ల



మధ్య ఎన్‌కౌంటర్ జరుగుతోందని.. ఇందులో పలువురు ప్రాణాలు కోల్పోయినట్లుగా సమాచారం అందిందని ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్ సోషల్ మీడియా వేదికగా తెలిపారు. మార్చి 2026 నాటికి దేశం, రాష్ట్రంలో నక్సలైట్స్‌ను అంతం చేయాలనే ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సంకల్పం మేరకు భద్రతా బలగాలు ఈ విషయంలో నిరంతరం విజయం సాధిస్తూ లక్ష్యం వైపు వేగంగా కదులుతున్నాయన్నారు. ఈ సందర్భంగా బలగాలకు ప్రశంసించిన ఆయన.. ధైర్య సాహసాలకు వందనం చేస్తున్నానన్నారు. డబుల్ ఇంజిన్ సర్కారులో 2026 నాటికి ఛత్తీస్‌గఢ్ నక్సలిజం నుంచి విముక్తి పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఎన్‌కౌంటర్‌లో తలపై కోటి రివార్డు ఉన్న జైరామ్ అలియాస్ చలపతి ప్రాణాలు కోల్పోయారు. ఆయన కేంద్ర కమిటీ సభ్యుడిగా పని చేస్తున్నట్లు సమాచారం. అలాగే, సీనియర్ మావోయిస్టు సైతం మృతి చెందినట్లు తెలుస్తున్నది. ఇక గరియాబంద్ ఆపరేషన్‌లో గ్రూప్ ఈ30, కోబ్రా 207, సీఆర్పీఎఫ్ 65, 211 బెటాలియన్, ఎస్ఓసీ నువాపాడా సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించాయి. ఛత్తీస్‌గఢ్, ఒడిశా దళాలు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించాయి. ఛత్తీస్‌గఢ్ నుంచి మూడు, ఛత్తీస్‌గఢ్ పోలీసు విభాగానికి చెందిన రెండు, సీఆర్పీఎఫ్‌కు చెందిన ఐదు బృందాలు పాల్గొన్నాయి.

# ఆస్పత్రి నుంచి సైఫ్ అలీ ఖాన్ డిశ్చార్జ్

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీ ఖాన్ కోలుకున్నారు. కొద్ది రోజుల క్రితం తన ఇంట్లోకి చొరబడి దుండగుడు కత్తితో దాడి చేయగా, ఆయన తీవ్రంగా గాయపడ్డారు. ఇప్పుడు ఐదు రోజుల చికిత్స అనంతరం మంగళవారం సాయంత్రం ముంబయి లీలావతి ఆస్పత్రి నుంచి సైఫ్ అలీ ఖాన్? డిశ్చార్జ్ అయ్యారు.

**వారంపాటు సైఫ్ రెస్ట్**

వైద్యులు సైఫ్‌కు వారంపాటు బెడ్ రెస్ట్ సూచించారు. ఇన్ఫెక్షన్ చేరకుండా ఉండేందుకు కొంతకాలం బయట వ్యక్తులకు దూరంగా ఉండాలని చెప్పినట్టు సమాచారం. ప్రస్తుతం ఆయన వెంట తల్లి, నటి షర్మిలా ఠాగూర్ ఉన్నారు. సైఫ్ సతీమణి, నటి కరీనా కపూర్, కుమార్తె సారా అలీఖాన్ తదితరులు అంతకుముందు ఆస్పత్రి నుంచి ఇంటికి వెళ్లారు. సంబంధిత దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. కాగా, జనవరి 16న సైఫ్‌పై దాడి జరిగింది. నటుడి వెన్నెముకకు తీవ్రగాయమైంది. సర్జరీ చేసిన వైద్యులు వెన్నెముక నుంచి కత్తిని తొలగించారు. మరోవైపు, ఈ కేసు విషయమై ముమ్మరంగా దర్యాప్తు చేసిన పోలీసులు నిందితుడు మహ్మద్ షరీఫుల్ ఇస్లాం షెహజాద్‌ను అరెస్టు చేశారు. ప్రస్తుతం అతడు కస్టడీలో ఉన్నాడు. ప్రాథమిక విచారణలో నిందితుడికి సంబంధించి కొన్ని కీలక విషయాలను పోలీసులు వెల్లడించారు. "మహ్మద్ షరీఫుల్ ఏడు నెలల క్రితమే మేఘాలయలోని డౌకీ నదిగుండా భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించాడు. ఇక్కడకు వచ్చాక విజయ్‌దాసుగా పేరు మార్చుకున్నాడు. పశ్చిమ బెంగాల్‌లో కొన్ని వారాల పాటు ఉండి.. ఉద్యోగం వెతుక్కుంటూ ముంబయికి చేరుకున్నాడు. ముంబయి రావడానికి కొన్ని రోజుల ముందు స్థానిక వ్యక్తి ఆధార్ కార్డును ఉపయోగించి సిమ్ కార్డును తీసుకున్నాడు" అని పోలీసులు తెలిపారు.

# మహాకుంభమేళాలో రష్యన్ బాబా

తీరొక్క రకం బాబాలతో ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్?రాజ్‌లో మహాకుంభ మేళా కళకళలాడుతోంది. దేశవిదేశాల నుంచి తరలివచ్చిన బాబాలు భక్తజనాన్ని ఆకట్టుకుంటున్నారు. రష్యాకు చెందిన బాహుబలి బాబా సైతం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. 7 అడుగుల ఎత్తు, కండలు తిరిగిన దేహం, అందమైన ముఖ వర్చస్సును కలిగి ఉండటంతో ఆయన్ను అందరూ బాహుబలి బాబా అని పిలుస్తున్నారు. ఆయన వివరాలతో కథనమిది.

**బాహుబలి బాబా సనాతన ధర్మంలోకి ఎలా వచ్చారు?**

బాహుబలి బాబా అసలు పేరు ఆత్మప్రేమ్ గిరి మహరాజ్. ఈయన రష్యా దేశానికి చెందినవారు. ప్రపంచంలోని చాలా దేశాల్లో టూరిస్టుగా ఈ బాబా తిరిగారు. ఈ క్రమంలోనే 30 ఏళ్ల క్రితం భారత పర్యటనకు రావడం ఆయనకు టర్నింగ్ పాయింట్‌గా మారింది. భారత పర్యటనలో ఉండగా సనాతన ధర్మంతో బాహుబలి బాబాకు పరిచయం ఏర్పడింది. హిందూ ధర్మం గొప్పతనాన్ని గ్రహించిన ఆయన, వెంటనే దాన్ని స్వీకరించారు. తన పేరును ఆత్మప్రేమ్ గిరి మహరాజ్‌గా మార్చుకున్నారు. ఈక్రమంలో పైలట్ బాబాకు శిష్యుడిగా మారిపోయారు. భారత్‌లోనే కొంతకాలం ఉండి హిందూ పురాణాలు, ఇతిహాసాలను చదివారు. దీని తర్వాత బాహుబలి బాబా నేపాల్‌కు వెళ్లి అక్కడే సనాతన ధర్మాన్ని ప్రచారం చేస్తున్నారు. హిందూ ధర్మంలోకి ప్రవేశించకముందు ఆయన రష్యాలో ఉపాధ్యాయుడిగా పనిచేసేవారు. కుంభమేళా, మహాకుంభ మేళా జరిగినప్పుడల్లా బాహుబలి బాబా నేపాల్ నుంచి భారత్‌కు వచ్చి వెళు _ంటారు.


## కంగనాకు కలిసి రాని కాలం

**ముంబై :** బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కంగనా రనౌత్ నటించిన.. ఎమర్జెన్సీ సినిమాను వివాదాలు వీడటం లేదు. సినిమా షూటింగ్ మొదలు విడుదలయ్యే వరకు అనేక ఆటంకాలను ఎదుర్కొన్న కంగనా.. మూవీ రిలీజ్ అయ్యాక కూడా నిరసనలను ఎదుర్కొంటున్నారు. పంజాబ్‌లో పలు సిక్కు సంఘాలు ఎమర్జెన్సీ సినిమాను బ్యాన్ చేయాలని ఆందోళనకు దిగాయి.మాజీ ప్రధానమంత్రి ఇందిరా జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ఎమర్జెన్సీ సినిమా వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. బయోపిక్ మూవీని ప్రకటించినప్పటి నుంచి కాంగ్రెస్ అభ్యంతరం తెలుపుతూ వచ్చింది. సినిమా షూటింగ్ ముగిశాక సెన్సార్ సర్టిఫికెట్ కోసం కంగనా కోర్టు మెట్లు ఎక్కాల్సి వచ్చింది. అన్ని అడ్డంకులను ఎదుర్కొన్న కంగనా సినిమాను రిలీజ్ చేశారు.ఎమర్జెన్సీ సినిమా రిలీజ్ అయ్యాక కూడా కంగనా నిరసనలు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఎమర్జెన్సీ సినిమా ప్రదర్శనను నిలిపివేయాలంటూ పంజాజ్‌లో ఆందోళనలు మిన్నంటాయి. పలు సిక్కు సంఘాలు థియేటర్ల ముందు ఆందోళనకు దిగాయి. అమృత్‌సర్‌లోని థియేటర్ల ముందు ఎస్జీపీసీ సభ్యులు నిరసనకు దిగారు. ఎమర్జెన్సీ చిత్రంపై బ్యాన్ విధించాలని డిమాండ్ చేశారు సిక్కు సంఘాల నేతలు. పరిస్థితి చేయి దాటితే పంజాబ్ ప్రభుత్వానిదే బాధ్యత అంటూ అల్టిమేటం జారీ చేశారు. దీంతో థియేటర్ల దగ్గర భద్రతను కట్టుదిట్టం చేసింది రాష్ట్రప్రభుత్వం.కంగనా రనౌత్ ఎంపీగా ఎన్నికయ్యాక కూడా ఇలాంటి సినిమాలు చేయడం సరికాదన్నారు సిక్కు సంఘాల నేతలు.

## సంజయ్ రాయ్‌కు జీవిత ఖైదు

**కోల్ కత్తా :** దేశవ్యాప్తంగా పెను సంచలనం రేపిన ఆర్జీకర్ ఆస్పత్రి ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం కేసులో కోల్‌కతాలోని సీల్దా కోర్టు జనవరి 18, శనివారం తీర్పు వెలువరించింది. నిందితుడు సంజయ్ రాయ్‌ను దోషిగా నిర్ధారించింది. తాజాగా జనవరి 20, సోమవారం అతడికి శిక్ష ఖరారు చేసింది. నిందితుడికి జీవితఖైదు(మరణించే వరకు జైల్లోనే) విధించింది. 50,000 జరిమానా కూడా వేస్తూ సీల్దా కోర్టు తీర్పునిచ్చింది. ఇక బాధితురాలి కుటుంబానికి రూ.17 లక్షల పరిహారం ఇవ్వాలని.. పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని సీల్దా కోర్టు ఆదేశించింది.గత ఏడాది ఆగస్ట్9వ తేదీన కోల్‌కతా ఆర్‌జీకర్ ఆస్పత్రిలో దారుణం జరిగింది. జూనియర్ డాక్టర్‌పై దారుణంగా అత్యాచారం చేసి చంపేశాడు ఉన్మాది సంజయ్‌రాయ్.. ఆగస్ట్ 10వ తేదీన సంజయ్‌రాయ్‌ను అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం చెలరేగింది. నవంబర్ 12న కోర్టు విచారణ ప్రారంభమైంది. పలుమార్లు ఇరు పక్షాల వాదనలు విన్న తర్వాత సీల్దా కోర్టు అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి అనిర్బన్ దాస్.. జనవరి 18న సంజయ్ రాయ్‌ను దోషిగా తేల్చుతూ తీర్పును వెల్లడించారు. ఃఔ 64 సెక్షన్‌తో అత్యాచారం కేసు , ఃఔ సెక్షన్ 66 కింద అత్యాచారంతో చనిపోవడానికి కారకుడయ్యాడని కేసు, ఃఔ 103(1) సెక్షన్‌తో హత్య కేసు కింద సంజయ్‌రాయ్‌ను దోషిగా నిర్ధారించింది కోర్టు.. నేరం జరిగిన 162 రోజుల తర్వాత ఈ కేసులో తీర్పు వచ్చింది.కోర్టులో వాదనలు సందర్భంగా నిందితుడికి ఉరి శిక్ష విధించాలని అఃఎ వాదించింది. భారత్ న్యాయ సంహిత సెక్షన్ 64, 66, 103(1) ప్రకారం దోషిగా తేలిన సంజయ్‌రాయ్‌కి ఉరే సరని వెర్షన్ వినిపించింది. అటు.. ఈ కేసులో తీర్పునకు ముందు సంజయ్‌రాయ్ తన వాదన చెప్పుకున్నాడు. విచారణ సమయంలో తనకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని కోర్టుకు చెప్పాడు. ఎలాంటి కారణం లేకుండా తనపై అభియోగాలు మోపారని, బలవంతంగా పేపర్లపై సంతకాలు చేయించుకున్నారని అన్నాడు. తాను రుద్రాక్షమాల ధరిస్తానని చెప్పాడు.. తాను తప్పు చేసి ఉంటే, రుద్రాక్ష పూసలు తెగిపోయి ఉండాలని కానీ అలా జరగలేదని అన్నాడు. తాను ఎలాంటి తప్పు చేయలేదని సంజయ్ రాయ్ బుకాయించాడు. ఇరు వర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి.. దోషికి జీవిత ఖైదు విధిస్తూ తీర్పునిచ్చారు.

## మహాకుంభ్‌కు మోదీ..



**న్యూఢిల్లీ:** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక ఉత్సవంగా ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహిస్తున్న 'మహాకుంభ్'కు కోట్లాదిగా భక్తులు తరలి వస్తున్నారు. జనవరి 13న ప్రారంభమై 45 రోజుల పాటు సాగే మహాకుంభ్ మేళాకు ప్రముఖుల సందడి కొనసాగనుంది. ప్రధాన నరేంద్ర మోదీ ఫిబ్రవరి 5న తేదీన మహాకుంభమేళాలో పాల్గొంటారని విశ్వసనీయ వర్గాల సమాచారం. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా జనవరి 27న, ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఫిబ్రవరి 1న హాజరుకానున్నారు. షెడ్యూల్ ప్రకారం అమిత్‌షా మహాకుంభ్ మేళాలో పవిత్ర స్నానం, గంగా హారతిలో పాల్గొనడంతో పాటు అధికారులతో కూడా సమావేశమవుతారు. ఆయన పర్యటన సందర్భంగా సెక్యూరిటీ ఏజెన్సీలు కూడా నిఘా ఏర్పాట్లను మరింత విస్తృతం చేశారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఫిబ్రవరి 10న ప్రయాగ్‌రాజ్ వస్తారు. ఈ సందర్భంగా ఆమె సిటీలో జరిగే పలు కార్యక్రమాల్లో కూడా పాల్గొంటారు. ఇందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి.

**కీలకమైన నాలుగు పవిత్ర స్నానాలు**

మహాకుంభమేళా ప్రాంతంలో మంగళవారంనాడు దట్టమైన పొగమంచు, చలిగాలులు ఉన్నప్పటికీ భక్తులు లెక్కచేయకుండా పవిత్ర స్నానాలు ఆచరించారు. రాబోయే రోజుల్లో కీలకమైన 4 'షాహి స్నాన్'లు (పవిత్ర స్నానాలు) ఉండటంతో యాత్రికుల తాకిడి మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి. జనవరి 29న మౌన అమావాశ్య (రెండవ షాహి స్నాన్), ఫిబ్రవరి 3న వసంత పంచమి (మూడో సాహి స్నాన్), ఫిబ్రవరి 12న మాఘ పౌర్ణమి (మూడో షాహి స్నాన్), ఫిబ్రవరి 26 మహా శివరాత్రి (నాలుగో షాహి స్నాన్) ఉన్నాయి.

## టర్కీ అగ్నిప్రమాదం




టర్కీ లోని స్కీ రిసార్టు హొటల్ అగ్నిప్రమాదంలో మృతుల సంఖ్య 66కు పెరిగింది. క్షతగాత్రుల సంఖ్య 51కి చేరింది. బోలో ప్రావిన్స్‌లోని గ్రాండ్ కర్తాల్ హొటల్‌లో ఈ ప్రమాదం జరిగింది. 12 అంతస్తులు ఉన్న ఆ హొటల్‌లో తెల్లవారుజామున 3.30 గంటలకు అగ్నికీలలు ఎగిసిపడ్డాయి. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాద సమయంలో హొటల్లో కస్టమర్లు కొందరు బెడ్ షీట్లు, బ్లాంకెట్ల సాయంతో రూమ్‌ల నుంచి కిందకు వచ్చే ప్రయత్నంచేశారు. ప్రమాదం జరిగినప్పుడు 234 మంది గెస్టులు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. అందరూ నిద్రలో ఉన్నప్పుడు నిప్పు అంటుకున్నదని, వెంటనే బయటకు పరుగులు తీశామని ఓ స్కీయింగ్ ఇన్‌స్ట్రక్టర్ తెలిపారు. హొటల్ గదుల్లో పొగ కమ్ముకుపోవడంతో గెస్టులు ఫైర్ ఎస్కేప్‌ను గుర్తించడం కష్టంగా మారిందన్నారు. హొటల్‌కు చెందిన రూఫ్‌తోపాటు టాప్ ఫ్లోర్లు కూడా అగ్నిప్రమాదంలో కాలిపోయాయి. గ్రాండ్ కర్తాల్ హొటల్‌లో మొత్తం 161 రూమ్‌లు ఉన్నాయి. దేశ రాజధాని ఇస్తాంబుల్‌కు 300 కిలోమీటర్ల దూరంలో ఉన్న కొరొగ్లు పర్వతాల్లో స్కీ రిసార్టు ఉన్నది. కాగా స్కూళ్లకు సెమిస్టర్ సెలువులు ఇవ్వడంతో రిసార్టులన్నీ పూర్తిగా గెస్టులతో నిండిపోయాయి. ప్రమాదం జరిగిన హొటల్ వద్దకు 30 ఫైర్ ట్రక్కులు, 28 అంబులెన్సులను పంపారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967